

## విలేకరులు కావలెను!

ప్రజా సమస్యలను వెలుగులోకి తెస్తూ నిజాలను నిర్భయంగా చెబుతున్న 'నీలగిరివార్త' దినపత్రికకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లో విలేకరులు కావలెను. ఆసక్తి ఉన్న వారు 770940 09973 నంబర్‌లో సంప్రదించగలరు.

- నీలగిరివార్త న్యూస్ నెట్‌వర్క్



APTEL 2009/31957

# నీలగిరి వార్త

మన కోసం మన వార్త తెలుగు దినపత్రిక

neelagirivartha@gmail.com




## బాహుబలి బడ్జెట్ అంటూ గొప్పలు

2లో


ఏపీ & తెలంగాణ | ఎడిటర్ : గుంటోజు విష్ణుమూర్తి | గురువారం | 06-03-2025 | సంపుటి : 15 | సంచిక : 224 | పేజీలు : 12 | వెల : 5/- | అసోసియేట్ ఎడిటర్ : చెన్నూరి అన్వేషి


# కాంగ్రెస్‌లో కీచురాళ్లు

- సమన్వయలోపంతో రణగొణ ధ్వని
- అంతర్గత ప్రజాస్వామ్యంతో ఎవరికి వారు తామే గొప్పఅన్న భావన
- పదవుల కోసం పార్టీనే భ్రష్టు పట్టించేస్థాయిలో నేతల తీరు
- వీరందరిని దారిలో పెట్టేందుకే మీనాక్షికి అధిష్టానం అధికారాలు
- మీనాక్షి రాకతో పార్టీ నేతల్లో ఆందోళన, అలజడి ఆరంభం
- పార్టీపెద్దల్ని బ్లాక్‌మెయిల్ చేసేందుకు వెనుకాడటం లేదన్న వాదన
- క్రమశిక్షణా కమిటీ చైర్మన్ చిన్నారెడ్డి కూడా క్రమశిక్షణ తప్పి మాట్లాడటం
- హైడ్రా గిడ్రా జానా నహీ! అంటూ ఎమ్మెల్యే దానం నాగేందర్
- కోమటిరెడ్డి రాజగోపాల్ కూడా హోంమంత్రి పదవి కోసమే పట్టుదల
- అంజన్‌కుమార్ యాదవ్ బాటలోనే మరో సీనియర్ నాయకుడు వీహెచ్
- ఎస్సీ వర్గీకరణపై పార్టీ వైఖరిని ప్రశ్నించే విధంగా వివేక్ ప్రవర్తన
- ఎమ్మెల్యే మల్‌రెడ్డి తనకు కేబినేట్ బెర్త్ కోసం పరోక్షంగా హెచ్చరికలు



**బ్యూరోచీఫ్, నీలగిరివార్త :**
తెలంగాణ కాంగ్రెస్‌లో సమన్వయం లోపించిందా? అంటే ఔననే జవాబు గట్టిగానే విన్పిస్తోంది. విమర్శ గట్టిగా తిప్పికొట్టడంలో విఫలమౌతున్న పరిస్థితి స్పష్టంగా కన్పిస్తోంది. అలాగే మీనాక్షి నటరాజన్ వచ్చాక వేగంగా పరిణామాలు మారుతున్నాయి. వీటిని ఆధారం చేసుకుని సీఎం రేవంత్ రెడ్డిని మార్చడం ఖాయమని బీజేపీనేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు సంచలనం కలిగించాయి. ఇవన్నీ ఎలా ఉన్నా కాంగ్రెస్‌లో మాత్రం ఎవరికి వారే యమునా తీరే అన్నచందంగా ఉన్నారు. అయితే మీనాక్షీ నటరాజన్ కొంత కటువు గానేఉంటానని సంకేతాలు ఇచ్చారు. తీన్మార్ మల్లన్నను పార్టీ నుంచి సస్పెండ్ చేయడం,కాంగ్రెస్ సీనియర్ నేత వీహెచ్ నివాసంలో మున్నూరు కాపు నేతల సమావేశంపైనా ఆమె గట్టిగానే మందలించారు. ఈ క్రమంలో ఆమె కటువువగా ఉంటే కనీసం పార్టీలో కట్టుబాట్లు అయినా కఠినంగాహొంటాయని పలువురు భావిస్తున్నారు. నిజానికి కాంగ్రెస్‌లో అంతర్గత ప్రజాస్వామ్యం ఎక్కువ. ఎవరికివారుతామే గొప్ప అనుకునే . ఆలోచనతో వాడి పీకుడెంత? అన్న ధోరణిలో ఉంటారు. ఇలాంటి సందర్భంలో విరీనాక్షి రావడంతో కొంత పార్టీనేతల్లో ఆందోళన, అలజడి ఆరంభమై దనే చెప్పాలి. గత కొంతకాలంగా అధికార కాంగ్రెస్ పార్టీ కట్టుబాట్లకు ఆ పార్టీ సీనియర్ నాయకులే తూట్లు పొడిచేలా వ్యవహరిస్తున్నారు. అధికారం దక్కడంతో

మిగతా 2వ పేజీలో...

## వాడో వెధవ!

- కాంగ్రెస్‌పై తిరగబడ్డ మధుయాష్కీ
- పార్టీతీరుపై కామెంట్స్ తీవ్రచర్చనీయాంశం
- కాంగ్రెస్ ఇన్ఛార్జి చెప్పినా మారని నేతలు.



**బ్యూరో చీఫ్ నీలగిరివార్త :**
కాంగ్రెస్ సీనియర్ నేత మధుయాష్కి గౌడ్ చేసిన వ్యాఖ్యలు సంచలనంగా మారాయి. పలు ఛానళ్లకు ఇచ్చిన ఇంటర్వ్యూలో పార్టీ తీరుపై ఆయన చేసినకామెంట్స్ తీవ్ర చర్చనీయాంశం అయ్యాయి. కాంగ్రెస్ లో రెడ్లపై ఎలాంటి చర్యలు ఉండవ న్నారు. వాళ్లపై చర్యలు తీసుకోవాలంటే చాలా ధైర్యంగా ఉండాలన్నారు. క్రమశిక్షణ సంఘం

మిగతా 2వ పేజీలో...



## కాంగ్రెస్‌ను ఖతం చేసే పనిలో రేవంత్

- సస్పెండ్ చేస్తే బీసీ ఉద్యమం ఆగుతుందా?
- సీఎం రేవంత్ ఒత్తిడితోనే తనపై వేటు
- తప్పులను ప్రశ్నిస్తే సహించలేని కాంగ్రెస్
- బీసీల రాజ్యాధికారం కోసం పోరాడుతా
- బెదిరింపులకు అసలే భయపడేది లేదు
- మీడియాతో ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న వెల్లడి

**బ్యూరోఛీఫ్ - నీలగిరివార్త :**
ప్రభుత్వం చేస్తున్న తప్పులను ప్రశ్నించినందుకే పార్టీ నుంచి నన్ను సస్పెండ్ చేశారని తీన్మార్ మల్లన్న తెలిపారు. బుధవారం మీడియాతో మాట్లాడుతూ... తనను కాంగ్రెస్ నుంచి సస్పెండ్ చేయించి రేవంత్ రెడ్డి చాలా పెద్ద పొరపాటు చేశారని అన్నారు. బీసీలకు రాజ్యాధికారం ఎందుకు రాదో.. చూస్తామన్నారు. "నన్ను సస్పెండ్ చేస్తే.. బీసీ ఉద్యమం ఆగిపోతుందన్న భ్రమలోంచి రేవంత్ బయటకు రావాలి. నాలాంటి వాళ్ళు పక్కన

మిగతా 2వ పేజీలో...

## ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు షాక్

- రెండు స్థానాలను కైవసం చేసుకున్న బిజెపి
- గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీగా అంజిరెడ్డి గెలుపు
- సత్తాచాటి కాంగ్రెస్‌కు సవాల్ విసిరిన బిజెపి



**కరీంనగర్- నీలగిరివార్త :**
తెలంగాణ ఎమ్మెల్సీ ఎన్నికల్లో అధికార కాంగ్రెస్ పార్టీకి గట్టి షాక్ తగిలింది. అనూహ్యంగా బిజెపి రెండు ఎమ్మెల్సీలు గెలచుకుని సవాల్ విసిరింది. ఇప్పటికే టీచర్ ఎమ్మెల్సీ గెల్చుకున్న బిజెపి, కరీంనగర్ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీని కూడా తన ఖాతాలో వేసుకుంది. గ్రాడ్యుయేట్ ఎన్నికల ఫలితాలపై ఎట్టకేలకు ఉత్కంఠ వీడింది. బీజేపీ అభ్యర్థి అంజిరెడ్డి ఎమ్మెల్సీ ఎన్నికల్లో విజయం సాధించారు. రెండో ప్రాధాన్యత ఓట్ల లెక్కింపుతో అంజిరెడ్డి విజయం ఖరారైంది. అంజిరెడ్డికి 78,635 ఓట్లు రాగా.. కాంగ్రెస్ అభ్యర్థి నరేందర్‌రెడ్డికి 73,644 ఓట్లు వచ్చాయి. బీఎస్పీ అభ్యర్థి ప్రసన్న హరికృష్ణకు 63,404 ఓట్లు పడ్డాయి. అంజిరెడ్డి విజయం ఖరారు కావడంతో కౌంటింగ్ హాలు నుంచి నరేందర్ రెడ్డి వెళ్లిపోయారు. కాగా, కరీంనగర్ టీచర్స్, గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ స్థానాలు బీజేపీ వశం అయ్యాయి. మరోవైపు అంజిరెడ్డి విజయంపై

మిగతా 2వ పేజీలో...

## జేబులు నింపుకునేందుకే కాంగ్రెస్ ప్రభుత్వం అప్పులు

- 15 నెలల్లోనే రూ. 1.65 లక్షల కోట్ల అప్పు చేసి సర్కారు
- నాడు అప్పులు చేసి ప్రజల కష్టాలు తీర్చాం..
- కాంగ్రెస్ పాలన తీరుపై మాజీ మంత్రి కేటీఆర్ విమర్శలు



**హైదరాబాద్- నీలగిరివార్త :**
నాడు బీఆర్ఎస్ చేసిన అప్పులపై ప్రశ్నించిన కాంగ్రెస్ పార్టీ.. నేడు 15 నెలలకాలంలోనే రూ. 1.65 లక్షల కోట్లు అప్పులు చేశారని మాజీ మంత్రి కేటీఆర్ విమర్శించారు. నాడు అప్పు చేసి 70 లక్షల అన్నదాతలకు అండగా నిలిచి వారికి రైతుబంధు కింద రూ.73 వేల కోట్లు ఖాతాల్లోకి వేసి.. రూ.28 వేల కోట్లు రుణమాఫీ చేసి.. రూ.6 వేల కోట్లతో రైతుబీమా చేసి.. లక్ష 11 వేల కుటుంబాలకు రూ.5 లక్షల పరిహారం అందేలా చేసి.. వ్యవసాయానికి 24 గంటల ఉచిత కరెంటు.. పారిశ్రామిక, గృహావసరాలకు 24 కరెంటు అందించి.. కాళేశ్వరం, పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల,

మిగతా 2వ పేజీలో...



## రెచ్చిపోతున్న సైబర్‌నేరగాళ్లు

- ఎమ్మెల్యే వేముల వీరేశంకు న్యూడ్ వీడియో కాల్
- డబ్బులు ఇవ్వాలని డిమాండ్..
- పోలీసులకు ఫిర్యాదు

2లో

## బీజేపీ, బీఆర్ఎస్ గొంతుక.. మల్లన్న

- ఎఐసీసీ అధినేతతో పోల్చుకునే స్థాయి మల్లన్నకు లేదు
- సమయం ఇచ్చినా స్పందించలేదు
- మంత్రి సీతక్క ఆగ్రహం



**హైదరాబాద్- నీలగిరివార్త :**
ఎఐసీసీ అధినేత రాహుల్‌గాంధీతో తీన్మార్ మల్లన్న పోల్చుకునే స్థాయి అతనికి లేదని మంత్రి సీతక్క అన్నారు. మల్లన్న వ్యాఖ్యలపై ఆమె బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కార్యకర్తల శ్రవ-ంతో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని తెలిపారు. కొందరు నేతలు బీజేపీ, బీఆర్ఎస్ గొంతుకలై మాట్లాడుతున్నారని ఆరోపించారు. బీఆర్ఎస్ చేయలేనిది తాము చేశామని.. అభినందించాల్సింది పోయి విమర్శలు చేస్తారా అని ప్రశ్నించారు. ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీతో పోల్చుకునే సా-ధయి మల్లన్నది కాదని చెప్పారు. కులగణనపై అభ్యంతరాలు ఉంటే శాసనసమండలిలో మాట్లాడాలని అన్నారు. కులగణనకు 50 రోజుల సమయం ఇచ్చామని.. అది సరిపోదా అని మంత్రి సీతక్క నిలదీశారు. కాగా.. తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ మీనాక్షి నటరాజన్‌తో మంత్రి సీతక్క, షబ్బీర్ అలీ, జానారెడ్డి, జీవన్ రెడ్డి,

మిగతా 2వ పేజీలో...

## నాడు అడ్డుకొని.. నేడు ఫొటోలకు ఫోజులు

- కాంగ్రెస్‌కు చేతకానితనంతో రైతులకు నీటి కష్టాలు
- కృష్ణా జలాలను కాపాడుకోలేని స్థితిలో రాష్ట్ర ప్రభుత్వం
- మాజీ మంత్రి హరీశ్‌రావు



**హైదరాబాద్- నీలగిరివార్త :**
కేసీఆర్ కృషి ఫలితం.. సీతారామా ప్రాజెక్టు, నెర్రెలు బాసిన సాగర్ ఆయకట్టుకు గోదావరి జలాలు అని మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు తెలిపారు. నాడు సీతారామ ప్రాజెక్టును వ్యతిరేకించిన కాంగ్రెస్.. అప్పట్లో అనుమతులు రాకుండా కోర్టుల్లో కేసులు వేశారని అన్నారు. కానీ నేడు కాంగ్రెస్ మంత్రులు, నాయకులు మాత్రం గోదావరి జలాల వద్ద ఫొటోలకు ఫోజులిస్తున్నారని విమర్శించారు. తిట్టడం తప్ప.. కట్టడం రాని కాంగ్రెస్‌కు, కేసీఆర్ గొప్పతనం ఇప్పటికైనా అర్థం కావాలని అన్నారు. ఈ ప్రాజెక్టుతో ఒక్క ఎకరాకు నీరు రాదు అన్నోళ్ళు, ఏం సమాధానం చెబుతారని ప్రశ్నించారు. కృష్ణా జలాల్లో తెలంగాణ నీటి హక్కులను కాపాడలేని కాంగ్రెస్ చేతగానితనం వల్ల సాగర్ ఆయకట్టుకు కరువు వచ్చిందని హరీశ్‌రావు అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ అసమర్థత వల్ల రోజుకు పదివేల క్యూసెక్కుల కృష్ణ జలాలను ఆంధ్ర తరలించుకుపోతున్న పరిస్థితి అని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ తరుణంలో రైతులను ఆదుకునేందుకు ఏకైక మార్గం గోదావరి జలాలను ఒడిసి పట్టి, ఎత్తిపోయడమే అని తెలిపారు. దీన్ని ముందే అంచనా వేసిన నాటి ముఖ్యమంత్రి కేసీఆర్ సీతారామ ఎత్తిపోతల ప్రాజెక్టుకు రూపకల్పన చేశారని పేర్కొన్నారు. కేంద్రం కొర్రీలను, కాంగ్రెస్ పార్టీ కుట్రలను ఛేదించి వడివడిగా 90 శాతం పనులు

మిగతా 2వ పేజీలో...



## కేంద్రం ఆదుకుంటున్నా.. నిందలు వేస్తారా

- నవోదయ పాఠశాలలు తెస్తే పట్టించుకోరా
- సిఎం రేవంత్ వ్యాఖ్యలపై మండిపడ్డ ధర్మపురి

కేంద్రం అన్ని విధాలుగా సహకరిస్తున్నా.. సిఎం రేవంత్ రెడ్డి అవన్నీ మరచి ..కేంద్రం ఇస్తోంది.. కానీ కిషన్ రెడ్డి అడ్డుపడుతున్నారని చేసిన వ్యాఖ్యలు సత్యదూరమని నిజాబాద్ బీజేపీ ఎంపీ ధర్మపురి అరవింద్ అన్నారు..

2లో

## కూటమి వెంటే ప్రజలు

- ల్యాండ్ గ్రాబింగ్ చట్టం వస్తే పిడి కేసులు పెడతాం
- గతంలో అటవీ భూములు కూడా ఆక్రమించుకున్నారు
- గుజరాత్‌లో చట్టం వచ్చాకే ఆక్రమణలు ఆగాయి
- ఢిల్లీలో మీడియాతో సిఎం చంద్రబాబు నాయుడు

**న్యూఢిల్లీ- నీలగిరివార్త :**
ల్యాండ్ గ్రాబింగ్ బిల్లు అమల్లోకి వస్తే భూఆక్రమణలు తగ్గి, నేరస్థులకు అరదండాలు పడతాయని, సీఎం నారా చంద్రబాబు నాయుడు అన్నారు. గుజరాత్‌లో ల్యాండ్ గ్రాబింగ్ బిల్లును విజయవంతంగా అమలు చేశారు. ఏపీ శాసనసభ, మండలి ముందుకు ఈ బిల్లు వచ్చింది. ల్యాండ్ గ్రాబింగ్ బిల్లును త్వరగా ఆమోదించాలని కోరాం. ఈ బిల్లులో పట్టణ, గ్రామీణ భూములు ఉన్నాయి. ల్యాండ్ గ్రాబింగ్ బిల్లు వచ్చాక నేరాలపై పీడీ కేసులు పెడతామని అన్నారు. కూటమి ప్రభుత్వంపై ప్రజలు ఎంతో నమ్మకం పెట్టుకున్నారని సీఎం నారా చంద్రబాబు నాయుడు అన్నారు. ఏపీ

మిగతా 2వ పేజీలో...



## ఎపిని ఆర్థికంగా గట్టెక్కించండి

- ఆర్థికమంత్రి నిర్మలా సీతారమన్‌కు చంద్రబాబు వినతి
- హోంమంత్రి అమిత్ షా, గడ్కరీలతో భేటీ

2లో

## రాహుల్‌కు రూ.200 ఫైన్!



2లో

## టన్నెల్ ప్రమాదం దురదృష్టకరం

- చురుకుగా సహాయక చర్యలు
- కార్పోరేట్ కాలేజీలకు ధీటుగా జూనియర్ కాలేజీలు
- మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి వెల్లడి

**నల్లగొండ- నీలగిరివార్త :**
నల్లగొండ వరప్రదాయిని ఎస్ఎల్‌బీసీ టన్నెల్ కూలడం చాలా దురదృష్ట కరమని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. ఎస్ఎల్‌బీసీ ప్రాజెక్ట్ పూర్తి అయితే నల్గొండ నియోజకవర్గం పూర్తిగా సస్యశ్యామలమవుతుందన్నారు. టన్నెల్ వద్ద సహాయక పనులు చురుకుగా సాగుతున్నాయని, బిఆర్ఎస్ అర్థం లేని విమర్శలను పట్టించుకోబోమని అన్నారు. కార్పొరేట్ కాలేజీలకు ధీటుగా రాష్ట్రంలో

మిగతా 2వ పేజీలో...



## రాహుల్‌కు రూ.200 ఫైన్!

**జరిమానా విధించిన యూపి కోర్టు**



**లక్నో- నీలగిరివార్త :**
ఓ కేసు విషయంలో కాంగ్రెస్ నేత రాహు ల్ గాంధీకి ఉత్తర్‌ప్రదేశ్‌లోని న్యాయస్థానం రూ.200 జరిమానా విధించింది. పదే పదే విచారణకు గైర్హాజరు అవుతున్న నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకుంది. ఏప్రిల్ 14న తదుపరి విచారణకు హాజరు కాకుంటే మాత్రం తీవ్ర చర్యలుంటాయని రాహుల్ గాంధీని హెచ్చరించింది. మహారాష్ట్రలో 2022లో మీడియా సమావేశంలో మాట్లాడిన రాహుల్ గాంధీ.. వీర్ సావర్కర్ బ్రిటిష్ సేవకుడని, వారి నుంచి పెన్షన్ కూడా తీసుకున్నారని పేర్కొన్నారు. ఈ వ్యాఖ్యలు స్వాతంత్ర్య సమరయోధుడైన వీర్ సావర్కర్‌ను కించపరిచే విధంగా ఉన్నాయని ఆరోపిస్తూ నృపేంద్ర పాండే అనే వ్యక్తి యూపీ కోర్టులో పిటిషన్ దాఖలు చేశా రు. సమాజంలో విద్వేషాలు రెచ్చగొట్టేవిధంగా రాహుల్ వ్యాఖ్యలు ఉన్నాయని అందులో పేర్కొన్నారు. ఈ పిటిషన్‌కు సంబంధించి తాజాగా మరోసారి విచారణ జరిగింది. రాహుల్ గాంధీ తరఫున న్యాయవాది ప్రన్షు అగర్వాల్ హాజరై.. ప్రస్తుతం లోక్‌సభలో ప్రతిపక్ష నేతగా ఉన్న రాహుల్‌గాంధీ బిజీగా ఉన్నారని, వ్యక్తిగత హాజరుకు మినహాయింపు ఇవ్వాలని కోరారు. అయితే, పదే పదే విచారణకు గైర్హాజరవుతున్న నేపథ్యంలో ఆయనకు రూ.200 జరిమానా విధి అప్పర్ చీఫ్ జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ న్యాయస్థానం.. తదుపరి విచారణకు రాహుల్ తప్పకుండా హాజరు కావాలని ఆదేశించింది.

## ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు షాక్

మొదటిపేజీ తరువాయి..

ఎన్నికల అధికారులు అధికారిక ప్రకటన చేయనున్నారు. కాంగ్రెస్, బీజేపీ అభ్యర్థుల మధ్య పోరు నువ్వా, నేనా? అన్నట్లు సాగింది. రెండ్రోజులుగా సాగుతున్న కౌంటింగ్ ఉత్కంఠకు బుధవారం తెరపడడంతో విజేత ఎవరనేది తేలిపోయింది. కరీంనగర్-మెదక్-నిజామాబాద్-ఆదిలాబాద్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్థానాన్ని కైవసం చేసుకున్న బీజేపీ.. ఇదే జిల్లాలకు చెందిన పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానాన్నీ సొంతం చేసుకుంది. అయితే ఓట్ల లెక్కింపు రెండ్రోజులుగా ఎంతో ఉత్కంఠను రేకెత్తించింది. మొదటి ప్రాధాన్యత ఓట్ల లెక్కింపుతో ఫలితం తేలకపోవడంతో రెండో రౌండ్ ప్రాధాన్యత ఓట్లు లెక్కించారు. మంగళవారం రాత్రి 12 గంటల వరకూ ఆరు రౌండ్లు లెక్కించగా.. బీజేపీ అభ్యర్థి సి.అంజిరెడ్డి ప్రత్యర్థి కాంగ్రెస్ అభ్యర్థి వి.నరేందర్‌రెడ్డి కన్నా 6,931 ఓట్ల ఆధిక్యంలో ఉన్నారు. వరసగా ఐదు రౌండ్లు ఆధిక్యం కనబరిచిన బీజేపీ.. 6, 7వ రౌండ్లలో మాత్రం వెనకబడింది. ఆరో రౌండ్‌లో నరేందర్‌రెడ్డి 211 ఓట్ల స్వల్ప ఆధిక్యం సాధించారు. ఏడో రౌండ్‌లో నరేందర్‌రెడ్డికి 600 పైచిలుకు ఓట్ల ఆధిక్యం లభించింది.దఅయితే చివరగా బుధవారం సాగిన ఓట్ల లెక్కింపులో అదృష్టం బీజేపీ అభ్యర్థిని వరించింది. దీంతో మొదట్నుంచీ గెలుపుపై ధీమాగా ఉన్న కాంగ్రెస్ నేతలపై ఒక్కసారిగా పిడుగుపడినట్లు అయ్యింది. ఈ విజయంతో కరీంనగర్ జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ స్టేడియం వద్ద బీజేపీ శ్రేణులు సంబరాలు జరుపుకున్నారు. విజేతలకు కేంద్రమంత్రి బండి సంజయ్, నిజామాబాద్ ఎంపి ధర్మపురి అర్వింద్, కేంద్రమంత్రి కిషన్ రెడ్డిలు అభినందనలు తెలిపారు.

### జేబులు నింపుకునేందుకే కాంగ్రెస్ ప్రభుత్వం అప్పులు

మొదటిపేజీ తరువాయి..

సీతారామసాగర్ కట్టి 45 వేల చెరువులు కుంటలు బాగుచేసి.. 45 లక్షల మందికి పైగా ఆసరా ఫించన్లతో అండగా నిలిచి.. కేసీఆర్ కిట్, న్యూట్రిషన్ కిట్, కళ్యాణలక్ష్మి, వెయ్యికి పైగా గురుకుల పా- ఠశాలలు, 30 మెడికల్, నర్సింగ్ కాలేజీలను ఏర్పాటుచేస్తే అప్పులు తప్పని రాద్ధాంతం చేశారని విమర్శించారు. 15 నెలల పాలనలో రూ.1.65 లక్షల కోట్లు అప్పు చేసి.. రుణమాఫీ ఎగ్గొట్టి.. రైతుబంధు ఎగ్గొట్టి.. రైతుబీమా లేకుండా చేసి.. కరెంటుకు కోతలు వేసి.. గురుకులాలను గాలికి వదిలేసి.. కాళేశ్వరాన్ని ఎండబెట్టి.. పాలమూరు రంగారెడ్డిని పడావుపెట్టి.. శ్రీశైలం సొరంగం కుప్పకూల్చి 8 మంది ప్రాణాలు బలితీసుకున్న బాధ్యతలేని ప్రభుత్వం ఇది అని కాంగ్రెస్‌పై కేటీఆర్ మండిపడ్డారు. తట్టెడు మట్టి తీసింది లేదు.. ఒక్క పథకం అమలు చేసింది లేదు.. గల్లీలో గాలిమాటలు, ఢిల్లీకి ధనం మూటలు మోసుడు తప్ప.. 15 నెలల పాలనలో కాంగ్రెస్ ప్రభుత్వం చేసింది ఏంటి అని నిలదీశారు. నాడు అప్పులు తప్పని అడ్డగోలు అభాండాలు.. నేడు అందినకాడికి అప్పులు అని విమర్శించారు.

### నాడు అడ్డుకొని.. నేడు ఫొటోలకు ఫోజులు

మొదటిపేజీ తరువాయి..

పూర్తి చేశారని హరీశ్‌రావు తెలిపారు. ఇదే కాంగ్రెస్ నేతలు నాడు సీతారామ ప్రాజెక్టే వృథా అన్నారని.. అనుమతులు రాకుండా కోర్టుల్లో కేసులు వేయించారని చెప్పారు. కానీ కేసీఆర్ పట్టుబట్టి న్యాయపరమైన చిక్కులు తొలగించి, అత్యంత క్లిష్టమైన అటవీ పర్యావరణ అనుమతులు సాధించి సీతారామ ప్రాజెక్టును పూర్తి చేయించారని పేర్కొన్నారు. ఆ ఫలితమే నేడు కరువు కోరల్లో చిక్కుకున్న ఖమ్మం జిల్లా రైతులకు వరంగా మారిందన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం నిర్మించి సిద్ధంగా ఉంచిన సీతారామ నుంచి గోదావరి జలాలను ఎత్తిపోస్తూ అక్కడ ఫోటోలకు మంత్రులు, నాయకులు ఫోజులు ఇస్తున్నారంటే అందుకు కేసీఆర్ ఏ కారణమని తెలి పారు. ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం, సూర్యాపేట, మహబూబాబాద్ జిల్లాల సాగు, తాగునీటి కష్టాలకు సీతారామ ఒక శాశ్వత పరిష్కార మార్గం అని హరీశ్‌రావు అన్నారు. ప్రత్యక్షంగా ఆరు లక్షల ఎనభై వేల ఎకరాలకు, పరోక్షంగా పది లక్షల ఎకరాలకు సీతారామ ద్వారా గోదావరి జలాలు అందించామని తెలిపారు. సీతారామ ద్వారా ఒక్క ఎకరాకు నీళ్లు ఇవ్వలేదని నాడు ప్రతిపక్షంలో ఉండి ఇదే కాంగ్రెస్ నాయకులు విమర్శించారని గుర్తుచేశారు. 2023 డిసెంబర్ 7న రేవంత్ రెడ్డి ప్రభుత్వం కొలువుదీరిందని.. అధికారంలోకి వచ్చిన తర్వాత కూడా సీతారామ ఎత్తిపోతల ప్రాజెక్టు మీద విషం చిమ్మారని పేర్కొన్నారు. వృథా ప్రాజెక్టు అన్నారని.. ఒక్క ఎకరాకు నీళ్లు ఇవ్వలేదన్నారని.. డీపీఆర్ లేదని చెప్పారు. ఒకే ఒక్కసారి మంత్రులు బృందం పర్యటించి, 2024 ఆగస్టు15వ తేదీన మూడు పంపు హౌసులను ఏకకాలం స్విచ్ ఆన్ చేసి ప్రాజెక్టును ప్రారంభించారని తెలిపారు. కేసీఆర్ మొక్కవోని దీక్షముందు కాంగ్రెస్ నేతల ఆరోపణలు పటాపంచలు అయిపోయారని హరీశ్‌రావు అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ కష్టం, నేడు సగౌరవంగా రైతుల ముంగిట నిలబడిందని.. 60 ఏండ్ల కాంగ్రెస్, టీడీపీ పాలనకు, పదేళ్ల బీఆర్ఎస్ పాలనకు తేడాను సుస్పష్టం చేసిందని చెప్పారు. అధికారం చేపట్టిన ఆరు నెలల్లోనే పది లక్షల ఎకరాలకు నీళ్లించే ప్రాజెక్టును ప్రారంభించారంటే దాని వెనుక బీఆర్ఎస్ ప్రభుత్వ కృషి ఎంత ఉందో అర్థం చేసుకోవచ్చని తెలిపారు. ఓట్లు, సీట్లు, అధికారం శాశ్వతం కాదని, మనం చేసిన అభివృద్ధే శాశ్వతమని నమ్మే నాయకుడు కేసీఆర్ అని తెలిపారు. అలా నమ్మి నిర్మించినవే కాళేశ్వరం, సీతరామ ఎత్తిపోతల ప్రాజెక్టులు అని స్పష్టం చేశారు.

### కూటమి వెంటే ప్రజలు

మొదటిపేజీ తరువాయి..

రాజకీయ పరిణామాలపై కేంద్ర హోంమంత్రి అమిత్ షాతో భేటీ అయిన సీఎం.. అనంతరం మీడియాతో మాట్లాడారు. రెండు గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీలను కైవసం చేసుకున్నాం. ప్రజలు మావైపే ఉన్నారనేందుకు ఈ ఫలితాలే నిదర్శనం. అభివృద్ధి సంక్షేమమే మా ప్రధాన ధ్యేయం. ఇవాళ ఢిల్లీ రెండు కీలక సమావేశాలు జరిగాయి. ఏపీ రాజకీయ పరిణామాలపై అమిత్ షాతో చర్చించాం. ఎన్డీఏ ఎలా ముందుకెళ్లాలనే అంశంపై చర్చించాం. ఏపీ ల్యాండ్ గ్రాబింగ్ బిల్లు అంశంపై చర్చ జరిగింది. భూములకు సంబంధించి కంప్యూటరీకరణలో కొన్ని సమస్యలు.. గతంలో ప్రైవేట్ భూములను 22ఇలో చేర్చారు. గతంలో అటవీ భూములు కూడా ఆక్రమించారని చంద్రబాబు అన్నారు.

# బాహుబలి బడ్జెట్ అంటూ గొప్పలు

- లెక్కలు తప్ప...అన్నింటా సున్నాలే
- బడ్జెట్ గారడీ అని తేలిపోయింది.
- సూపర్ సిక్స్ పేరుతో ప్రజలకు టోపీ
- నిరుద్యోగ భృతి పేరుతో మోసం
- 4లక్షల ఉద్యోగాల కల్పన ఓ దగా
- మా హయాంలో 40 లక్షల ఉద్యోగాలు ఇచ్చాం
- పరిశ్రమలు వెనక్కి పోతున్నాయి
- గతానికి..నేటికీ తేడాను ప్రజలు గుర్తించారు
- అసెంబ్లీలో మాట్లాడే అవకాశం లేదు కనుకే మీడియా ముందుకు వచ్చా
- బడ్జెట్‌పై నిలదీసిన వైకాపా అధినేత జగన్



**అమరావతి- నీలగిరివార్త :**
కూటమి ప్రభుత్వ పాలనలో సంక్షేమం పేరుతో ప్రతీ వర్గాన్ని చంద్రబాబు మోసం చేశారని, బడ్జెట్ గారడీతో అది బయటపడిందని వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి అన్నారు. తాడేపల్లిలోని కేంద్ర కార్యాలయంలో ఆయన బడ్జెట్ వ్యవహారాలపై మీడియాకు వివరించారు. అసెంబ్లీలో ప్రతిపక్షం చెబుతున్న మాటలు వినడం లేదు. అందుకే మీడియా ముందుకు వచ్చాం. చంద్రబాబు నాయుడు ప్రభుత్వం రెండు బడ్జెట్‌లు ప్రవేశపెట్టింది. సూపర్ సిక్స్, 143 హామీల కోసం అరకోర కేటాయింపులు చేశారు. అన్నిరకాలుగా మోసం చేసిన తీరు తేటతెల్లంగా కనిపిస్తోందని అన్నారు. బాబు ష్యూరిటీ.. భవిష్యత్తు గ్యారెంటీ కాస్త బాబు ష్యూరిటీ.. మోసం గ్యారెంటీ అయ్యింది. ఎన్నికలకు ముందు సూపర్ సిక్స్, సెవెన్ అంటూ ఊదరగొట్టారు. చంద్రబాబు దత్తపుత్రుడు కలిసి మేనిఫెస్టో రిలీజ్ చేశారు. ప్రతీ ఇంటికి బాండ్లు పంచారు. 20 లక్షల ఉద్యోగాలు,. రూ.3 వేల నిరుద్యోగ భృతి సాయం అన్నారు. ఇప్పుడు హామీలపై అడిగితే సమాధానం లేదు. రెండు బడ్జెట్‌లలోనూ నిధులు కేటాయించలేదు. ప్రజలను మోసం చేసిన తీరు స్పష్టంగా కనిపిస్తోంది. తొమ్మిది నెలల్లోనే 4 లక్షల ఉద్యోగాలు ఇచ్చేశామని చెప్పారు . గవర్నర్‌తో అబద్దాలు చెప్పించారని అన్నారు. ఆత్మస్తుతి పరనింద అన్నట్లుగా బడ్జెట్ ప్రసంగం ఉంది. తొలి బడ్జెట్ లో కేటాయిచింది బోడి సున్నా. ఈ ఏడాది కూడా నిరుద్యోగ భృతి ఇవ్వలేదు. ప్రతి నిరుద్యోగికి భృతి రూ.72 వేలు ఎగనామం పెట్టారు. 2024-25 సోషియో ఎకనమిక్ సర్వేలో ఎంఎస్ఎంఈ సెక్టార్‌లో 27 లక్షల ఉద్యోగాలిచ్చామని చెప్పారు. బడ్జెట్ లో ప్రతిపాదించకుండా లక్షల ఉద్యోగాలు ఎలా ఇచ్చారని అన్నారు. జగన్ చెప్పినదానికంటే ఎక్కువ ఇస్తున్నామని ఫోజులు కొడుతున్నారు. ఉద్యోగాలు ఇవ్వకపోగా.. ఉన్న ఉ ద్యోగాలను పీకేస్తున్నారు. పారిశ్రామిక వేత్తలను బెదిరిస్తున్నారు. ఏపీ రావాలంటే కంపెనీలు భయపడుతున్నాయన్నారు. వైఎస్సార్‌సీపీ హయాంలో వివిధ సెక్టార్‌లో ప్రభుత్వ ఉద్యోగాల సంఖ్య 6 లక్షలు. మొత్తం మా పాలనలో అన్నీ రంగాలకు కలిపి 40 లక్షల పైచిలుకు ఉద్యోగాలిచ్చాం. ఆధార్ కార్డులతో సహా ఆ వివరాలు చెప్పగలం. ఇది ఎవరూ కాదనలేని సత్యాలని అన్నారు. 18 నుంచి 60 ఏళ్ల మహిళకు సంవత్సరానికి రూ.18 వేలు ఆడబిడ్డ నిధి అన్నారు. దానికి ఎగనామం పెట్టారు. ఉచిత బస్సు కోసం మహిళలంతా ఎదురు చూస్తున్నారు. ఉచిత ప్రయాణాలు ఎప్పుడెప్పుడు చేస్తామా అని ఆశగా చూస్తున్నారు. మహిళల సంక్షేమం పేరిట ఈ హామీతో రూ.7 వేల కోట్లు ఎగ్గొట్టారు. స్కూల్‌కి వెళ్లే ప్రతి విద్యార్థికి రూ.15 వేల సాయం అన్నారు. ఎంత మంది ఉంటే అంత మందికి ఇస్తామని అన్నారు. తల్లికి వందనం కోసం మొదటి బడ్జెట్ లో రూ. 5, 386 కోట్లు కేటాయింపులు చేశారు. ఈసారి నెంబర్ మోసంతో ప్రజలను మభ్య పెడుతున్నారు. ఎలాగూ మోసం చేసేది కదా అని ఇలా చేస్తున్నారు. చివరికి చిన్న పిల్లాడికి కూడా బకాయిలు పెడుతూ.. ఎగనామం పెడుతున్నారు. చంద్రబాబుకి రైతులను మోసం చేయడం కొత్తేం కాదు రైతు భరోసా పేరిట రైతన్నలను గతంలోనే కాదు.. ఇప్పుడూ మోసం చేస్తున్నారు. అన్నదాత సుఖీభవ పథకం కింద రూ.20 వేల సాయం అందిస్తామన్నారు. కిందటి ఏడాది ఎగ్గొట్టారు. ఈసారి కూడా ఆ పని చేస్తే.. రెండు బ్జడెట్‌లకు కలిపి రూ.40 వేలు ఎగనామం పెట్టినట్లు అవుతుంది. దీపం పథకం కింద మరో మోసానికి దిగారు. ఎలాగూ ఎగనామం పెట్టేదే కదా.. మోసమే కదా అని కేటాయింపులు చేసుకుంటూ పోయారు. చంద్రబాబు ఇచ్చిన హామీ ప్రకారం.. 50 ఏళ్లు నిండిన వాళ్లకు పెన్షన్‌ల విషయంలో మరో 20 లక్షల మంది జత కావాల్సి ఉ ంది. రెండేళ్లలో రూ.96 వేల చొప్పున మోసం చేశారు. సూపర్ సిక్స్.. సెవెన్ కింద అన్ని పథకాలకు కలిపి మొత్తం.. దాదాపు రూ.80 వేల కోట్లు కావాలి. కిందటి ఏడాది రూ.7 వేల కోట్లు పెడితే.. రూ.800 కోట్లు మాత్రమే ఖర్చు పెట్టారు. ఈసారి బడ్జెట్ కేటాయింపులే రూ.17, 179 కోట్లు మాత్రమే. బాబు షూరిటీ.. మోగ్యారెంటీకి ఇదే నిదర్శనం. వైఎస్సార్‌సీపీ వాళ్లకు పథకాలు ఇవ్వకూడదని, ఎలాంటి సాయం చేయకూడదని చంద్రబాబు అన్నారు. ఇవ్వకపోవడానికి అదేమైనా మీ బాబుగారి సొమ్మా.అది ప్రజల సొమ్ము.ప్రజల సొమ్ముతో ప్రభుత్వం నడుస్తోంది.పక్షపాతానికి, రాగద్వేషాలకు అతీతంగా పాలన చేస్తానని రాజ్యాంగబద్ధంగా ప్రమాణం చేసి ఇలా.. బహిరంగంగా మాట్లాడతారా?. ఇలాంటి వ్యక్తి సీఎంగా అర్హుడేనా?.. . ఇలాంటికిత్తిని సీఎం స్థానంలో కొనసాగించడం ధర్మమేనా?. అని జగన్ ప్రశ్నించారు. మా హయాంలో సంక్షేమానికి కేరాఫ్‌గా నిలిచాం. మా హయాంలో 4 పోర్టులకు శ్రీకారం చుట్టాం. 17 మెడికల్ కాలేజీలు తీసుకొచ్చాం. 10 ఫిషింగ్ హార్బర్ల నిర్మాణం చేపట్టాం. విద్యారంగంలో కీలక సంస్కరణలు తెచ్చాం. నాడు-నేడు కింద స్కూళ్ల రూపురేఖలు మార్చేశాం. చంద్రబాబు హయాంలో విద్యా వ్యవస్థ పూర్తిగా నాశనం అయ్యింది. మా హయాంలో 66 లక్షల మందికి పెన్షన్‌లు అందించాం. బాబు పాలనలో 62 లక్షల మందికి పెన్షన్ ఇస్తున్నారు. కొత్తగా ఎవరిని చేర్చకపోగా.. ఉన్నవాళ్లలో 4 లక్షల మంది లబ్దిదారులను తొలగించారు.బడ్జెట్ కేటాయింపుల్లోనూ పెన్షన్ నిధులు తగ్గించేశారు. రూ.15 వేలు ఇస్తామని వాహనమిత్రకు ఎగనామం పెట్టారు. ముస్లింలకు మైనారిటీ కార్పొరేషన్ ద్వారా రూ.5 లక్షలు ఇస్తామని మోసం చేశారని జగన్ విమర్శలు గుప్పించారు.

## కేంద్రం ఆదుకుంటున్నా..నిందలు వేస్తారా

**సిఎం రేవంత్ వ్యాఖ్యలపై మండిపడ్డ ధర్మపురి**

**నిజామాబాద్- నీలగిరివార్త :**
కేంద్రం అన్ని విధాలుగా సహకరిస్తున్నా.. సిఎం రేవంత్ రెడ్డి అవన్నీ మరచి ..కేంద్రం ఇస్తోంది.. కానీ కిషన్ రెడ్డి అడ్డుపడుతున్నారని చేసిన వ్యాఖ్యలు సత్యదూరమని నిజాబాద్ బీజేపీ ఎంపీ ధర్మపురి అరవింద్ అన్నారు.. ఇటీవల ఓ సభలో సీఎం రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలను ఆయన ఖడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ.. 'తెలంగాణకు మోదీ 7 జవహర్ నవో దయ విద్యాలయాలు ఇచ్చారు. నా పార్లమెంట్ పరిధిలో జగిత్యాల, నిజామాబాద్ లో ఒకటి చొప్పున రెండు వచ్చాయి. పార్టీలకతీతంగా కాంగ్రెస్ ఎమ్మెల్యేలతో కూడా మాట్లాడాను. గ్రామీణ ప్రాంతాల విద్యార్థులు ఎక్కువగా చేరు తారు.కాబట్టి జిల్లా కేంద్రంలో పెట్టాలని నిర్ణయిం చాం. నిజామాబాద్ లో స్టార్ట్ అయింది.. ఆర్మూర్‌లో కొనసాగుతోంది. బీజేపీ ఎమ్మెల్యే రాకేష్ రెడ్డి ఆర్మూర్‌లో పెట్టాలని ప్రెజర్ పెడితే నేను ఆయ న్ను ఒప్పించుకున్నా. అన్నీ ఒకే అనుకున్నాక బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి నిజాం షుగర్ ఫ్యాక్టరీ ల్యాండ్ ఇచ్చారు. ఆ ల్యాండ్ ఇవ్వడాన్ని బట్టి చూస్తే నిజాం షుగర్ ఫ్యాక్టరీ తెరవనట్టేనా. వీళ్లకు పని చేయడం చేతకాదు. చేస్తున్న వారిని చేయనివ్వకుండా అడ్డుపడుతున్నారు. సుదర్శన్ లెటర్ హెడ్ కూడా కొట్టించుకోవడం లేదు. మంత్రి



పదవి ఇచ్చాకే లెటర్ హెడ్ సిద్ధం చేసుకుంటాడట. ఆయనకు మతిస్థిమితం లేకుం డా పోయిందని అనినారు. పనికిమాలిన రాజకీ యాలతో మంచి ఇనిస్టిట్యూట్ లు రాకుండా పోతున్నాయి. గల్లీ లీడర్ లాగా మాజీమంత్రి సుదర్శన్ రెడ్డి వ్యవహరిస్తున్నారు. ఇంకా బుద్దిలేకుండా మంత్రి పదవి కావాలని కోర- ుతున్నారు. నయా పైసా పని చేయడని కేవలం మైనార్టీ ఓట్లతో గెలుస్తున్నాడని ఎంపీ ధర్మపురి అరవింద్ వ్యాఖ్యానించారు.మంత్రి శ్రీధర్ బాబు మేము పరిశీలిస్తున్నామన్నాడు.. ఇదేనా పరిశీలిం చడం అని బీజేపీ ఎంపీ ప్రశ్నించారు. 'మీకు నేను స్కూల్ తెస్తుంటే ఇలా బురదజల్లుతారా?. సుదర్శన్ రెడ్డి మెదడు మోకాలుకు జారింది.. ఇప్పుడు అరి కాళ్లకు జార- ుతుంది. చటాకు మెదడు ఉన్న ఎవడైనా మోదీతో మంచిగా ఉంటాడు. ట్రంప్ లాంటి వ్యక్తే మోదీతో మంచిగు న్నాడు. కుర్చీలో దగ్గరుండి కూర్చోపెడుతున్నాడు. రేవంత్ ఒక లెక్కనా. రేవంత్ వస్తానంటే బీజేపీలోకి ఆహ్వానిస్తాం. దానికి ఎమ్మెల్సీ ఎన్నికలే నిదర్శనం.రాహుల్ గ్రహాంతరవాసి. సీఎం పదవి తొలగిస్తే రేవంత్ చూస్తూ ఊరుకుంటాడా? నిజంగా అదే జరిగితే వ్యక్తిగతంగా బీజేపీలోకి ఆహ్వానిస్తా. ఆయన్ను తీసుకుంటారా? లేదా అనేది మాత్రం నా చేతిలో లేదు. కిషన్ రెడ్డిని తిట్టాడు కాబట్టి ఆయన తీసుకుంటారా లేదా అనేది చూడాలి. బీజేపీ నేతలు సీఎం చెవిలో ప్రాజెక్టును అడ్డుకుంటున్నారని ఎలా అంటారు. కాంగ్రెస్ నేతలు, రేవంత్ కూడా నాకు మిత్రుడే. ఫ్యూచర్ సిటీకి లోటస్ అని పేరు పెడతాడేమో.. అందుకే మోదీని మంచోడని పొగుడుతున్నట్టున్నాడు. అలా పెట్టుకుంటామంటే కచ్చితంగా అనుమతిస్తాం. పసుపు బోర్డు గురించి విమర్శలు చేస్తున్న కవితపై స్పందించమని మా జిల్లా నేతలకు చెబుతా. అలాంటి ఔట్ డేటెడ్ లీడర్ల గురించి మనం మాట్లాడుకోవడం ఎందుకని ఎంపీ ధర్మపురి అరవింద్ స్పష్టం చేశారు.

## ఎపిని ఆర్థికంగా గట్టెక్కించండి

- **ఆర్థికమంత్రి నిర్మలా సీతారమన్‌కు చంద్రబాబు వినతి**
- **హోంమంత్రి అమిత్ షా, గడ్కరీలతో భేటీ**

**న్యూఢిల్లీ- నీలగిరివార్త :**
ఎపిని ఆర్థికంగా ఆదుకునేందుకు ఇతోధికంగా నిధులు అందించాలని కేంద్రానికి ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు విన్నవించారు. ఈ మేరకు ఆర్థికమంత్రి నిర్మలాసీతారామన్‌తో చర్చించారు. దిల్లీ పర్యటనలో భాగంగా కేంద్ర మంత్రులతో వరుసగా భేటీ అయ్యారు.మధ్యా హ్నాం కేంద్ర హోం మంత్రి అమిత్ షాను కలిసి.. అరకు కాఫీతో పాటు ఓ జ్ఞాపికను అందజేశారు. చంద్రబాబుతో పాటు కేంద్ర మంత్రులు రామ్మోహన్ నాయుడు, పెమ్మసాని చంద్రశేఖర్.. అమిత్ షాతో సమావేశమై వివిధ అంశాలపై దాదాపు గంట పాటు చర్చించారు. అనంతరం కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మాలా సీతారామన్‌ను కలిశారు. చంద్రబాబుతో పాటు రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ కూడా నిర్మలా సీతారామన్‌ను కలిసి.. రాష్ట్ర బ్జడెట్ ప్రతులను ఆమెకు అందజేశారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి, ఏపీకి ఆర్థికంగా మరిన్ని వెసులుబాట్లు కల్పించే అంశంపై నిర్మలా సీతారామన్‌తో సీఎం, ఆర్థిక మంత్రి చర్చలు జరిపారు. ఇటీవలే ఏపీలో ప్రవేశపెట్టిన బ్జడెట్ వివరాలను ఆమెకు వివరించారు. క్యాపిటల్ ఎక్స్ పెడించర్ నిధుల కోసం ప్రత్యేకంగా వీజీఎఫ్ స్కీం ప్రవేశపెట్టడంపై ప్రత్యేకంగా ప్రస్తావించారు. దేశంలో తొలిసారిగా ఈ తరహా విధానం ఉందన్న చర్చల్లో భాగంగా నిర్మలా సీతారామన్ అభిప్రాయపడ్డారు. వీజీఎఫ్ స్కీంలో భాగంగా కార్పస్ ఫండ్ నిమిత్తం రూ. 2 వేల కోట్లు కేటాయించామని సీఎం చంద్రబాబు, ఆర్థిక మంత్రి పయ్యావుల వివరించారు. వివిధ మార్గాల్లో ఇప్పటి వరకు అందించిన సాయంపై నిర్మలా సీతారామన్‌కు ఏపీ సీఎం చంద్రబాబు కృతజ్ఞతలు తెలిపారు. ఇక పైనా ఇదే తరహా సహకారం ఉండాలని.. వీలైనన్ని కేంద్ర పథకాలను రాష్ట్రంలో అమలు చేసేందుకు సిద్ధంగా ఉన్నామని, తమకు నిధులు కూడా అదే సా- ుయిలో వచ్చేలా చూడాలని కోరారు. తరవాత మ- రోమంత్రి నితిన్ గడ్కరీతోనూ భేటీ అయ్యారు. వివిధ రోడ్లకు సంబంధించి సిఎం చర్చించారు.

## కాంగ్రెస్‌లో కీచురాళ్లు

మొదటిపేజీ తరువాయి..

తమకు తిరుగులేదని భావిస్తున్నారు. నిజానికి కేసీ ఆర్ కుటుంబ పాలన, అహంకారం, బీజేపీ నుంచి బండి సంజయ్‌ను మార్చడంతోపాటు అనేక కార ణాల వల్ల కాంగ్రెస్ అధికారంలోకి రాగలిగింది. అంతేకానీ కాంగ్రెస్‌పై ప్రేమతో ప్రజలు ఓట్లు వేయలేదు. దీనిని విస్మరించిన నేతలు ఇక తమకు తిరుగులేదన్న పద్ధతి లో వ్యాఖ్యలుచేస్తున్నారు. గ్రామస్థాయిలో సమస్యల్ని విస్మరిస్తున్నారు. అందుకే ఇటీవల హద్దుమీరుతున్న ఈ నాయకుల తీరు పట్ల అధిష్ఠానాన్ని తీవ్ర ఆందోళనకు గురిచే స్తోంది. వీరు మారరని వీరి వైఖరి వల్ల కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ ఇంతేనని ప్రజల్లో బలంగా నాటు కున్న అభిప్రాయం కాస్తా మరింత బలపడింది. అందుకే పార్టీ గీత దాటుతున్న వారిని కట్టడి చేయడం లో భాగంగానే రాష్ట్ర పార్టీ ఇంచార్జీగా మీనాక్షి నటరాజన్‌ను నియమిం చినట్టు చెబుతు న్నారు. తన తొలి సమావేశంలోనే పార్టీలో క్రమశి క్షణారాహిత్యాన్ని ఎట్టి పరిస్థితుల్లో సహించేది లేదని విరీనాక్షి నటరాజన్ హెచ్చరించడం ఈ వాదనకు బలం చేకూర్చుతోంది. పార్టీ నేతలను కట్టడి చేయడంలో పూర్వ ఇంచార్జీ దీపాదాసు మున్షీ విఫలం అయిందని అధిష్ఠానం భావించడం వల్లనే కొత్త ఇంచార్జీని నియమించినట్టు పార్టీ వర్గాల సమాచారం. అలా మీనాక్షి కూడా కటౌట్లకు, పొగడ్తలకు, సన్మానాలకు దూరంగా ఉంటున్నారు. ఇకపోతే అధికారంలోకి రావడంతో కొందరు పదవుల కోసం పట్టుబడుతు న్నారు. మంత్రివర్గ విస్తరణ, నామినేటెడ్ పోస్టులు ఆశించే కొందరు సీనియర్లు పార్టీ పెద్దలను బ్లాక్‌మెయిల్ చేయడానికి వెనుకాడటం లేదన్న వాదనా విన్పిస్తోంది. వీటికి తోడుగా తాజాగా ఎమ్మెల్యేల కోటాలో ఎమ్మెల్సీ పదవుల భర్తీ కూడా తోడ్కొందని చెబుతున్నారు. పార్టీలో పదవులను పొందాలనుకునే నాయకులు నయానో భయానో పార్టీ పెద్దలను బెదిరించడానికి కుల రాజకీ యాలకు తెర లేపారని విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. మంత్రివర్గం లో ఎలాగైనా స్థానం సంపాదించే వ్యూహంతో మొదట పార్టీ వైఖరితో సంబంధం లేకుండా సీనియర్ నాయకుడు వివేక్ వెంకటస్వామి పెద్దఎత్తున మాలల సభ నిర్వహిం చారు. నిజానికి ఆయన ఇంటి నుంచి ఇద్దరు ఎమ్మెల్యేలు ఒక ఎంపీ ఉన్నా ఇంకా అసంతృప్తిని ప్రకటిస్తున్నారు. ఎస్సీ వర్గీకరణపై పార్టీ వైఖరిని ప్రశ్నించే విధంగా వివేక్ వెంకటస్వామి తన సామాజిక వర్గాన్ని రెచ్చగొట్టేలా సభలుపెట్టి సవాల్ విసిరారు. మంత్రివర్గ విస్తరణలో స్థానం సంపాదిం చడానికే ఆయన కొంత బ్లాక్‌మెయిల్ రాజకీయాలు చేస్తున్నారన్న ఫిర్యాదులు అధిష్ఠానానికి అందాయి. ఈ నేపథ్యంలో ఆయన ఢిల్లీ కి వెళ్లి పార్టీ పెద్దలకు వివరణ ఇచ్చుకోక తప్పలేదని అంటున్నారు. అలాగే ఇటీవల మాజీ ఎంపీ అంజన్ కుమార్ యాదవ్ కూడా తన సామాజికవర్గం నేతలతో సమావేశం నిర్వహించి పార్టీ ముఖ్యులపై తీవ్ర ఆరోప ణలు చేసారు. సికింద్రాబాద్ బరిలో దానం నాగేందర్‌కు కాకుండా తనకు టికెట్ ఇచ్చి ఉంటే గెలిచేవాడనని అంజన్‌కుమార్ యాదవ్ వ్యాఖ్యా నిం చారు. ఎంపీ టికెట్ నిర్ణయం అనేది అధిష్ఠానం తీసుకున్న నిర్ణయమే తప్ప అది రాష్ట్ర నాయకుల నిర- ్ణయమన్న విషయం కాదన్నది అంజన్‌కుమార్ యాదవ్ వంటి సీనియర్ నాయకుడి కి తెలియదనుకోవడానికి వీలు కాని పరిస్థితి.ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీని దక్కించు కోవడానికే తన సామాజిక వర్గం నాయకులతో సమావేశం ఏర్పాటు చేసి పార్టీ పెద్దలను పరోక్షంగా దారికి తెచ్చుకునే వ్యూహంతోనే అంజన్‌కుమార్ యాదవ్ ఈ సమావేశం ఏర్పాటు చేసి ఉంటారని రాజకీయ పరిశీలకులు కూడా అంచనా వేస్తున్నారు.

### బీజేపీ, బీఆర్ఎస్ గొంతుక.. మల్లన్న

మొదటిపేజీ తరువాయి..

వీహెచ్ తదితరులు విడివిడిగా గాంధీభవన్‌లో సమావేశమయ్యారు. పార్టీలో జరుగుతున్న పరిణామాలపై తమ అభిప్రాయాలను చెప్పాలని పీఏసీ సభ్యులను మీనాక్షి నటరాజన్ కోరారు. ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న వ్యాఖ్యలపై ఏఐసీసీ కార్యదర్శి వంశీ చంద్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మల్లన్న వ్యాఖ్యలను ఖండించారు. తన ఓటమికి సీఎం రేవంత్ రెడ్డి కారణం అంటూ మల్లన్న చేసిన వ్యాఖ్యలు కేవలం తన ఉనికి కోసమే అని చెప్పారు. తాను మహబూబ్‌నగర్ నుంచి ఎంపీగా పోటీ చేయాలన్నది అధిష్ఠానం నిర్ణయమని తెలిపారు. తన గెలుపు కోసం సీఎం రేవంత్ రెడ్డి ఎంతో శ్రమించారని చెప్పారు. బీఆర్ఎస్, బీజేపీ కుమ్మక్కు రాజకీయాల్లో భాగంగానే మహబూబ్ నగర్‌లో బీజేపీ గెలిచిందని అన్నారు. ఎమ్మెల్సీ కవిత జైల్లో ఉ ండటంతో ఆమెను బయటకు తీసుకు రావడం కోసం బీఆర్ఎస్ పార్టీ బీజేపీకి అమ్ముడుపోయిందని ఆరోపించారు. గతంలో కేసీఆర్ లాంటి నేతలు ఎంపీగా పని చేసిన మహబూబ్‌నగర్ సిట్టింగ్ సీట్లో బీఆర్ఎస్ డిపాజిట్ కోల్పోయి బీజేపీకి మద్దతు ఇచ్చిందని అన్నారు. ముఖ్యమంత్రి నుంచి గ్రామ స్థాయి కార్యకర్త వరకు ప్రతి ఒక్కరూ తన గెలుపు కోసం సమష్టిగా కృషి చేశారని వంశీ చంద్ రెడ్డి పేర్కొన్నారు. తీన్మార్ మల్లన్న వ్యాఖ్యలపై జానారెడ్డి స్పందించారు. కులగణన అంశంలో తన పాత్ర లేదని చెప్పారు. మల్లన్న గాలి మాటలు మాట్లాడితే కుదరదని హెచ్చరించారు. తప్పు చేసిన వాడిని క్షమించే గుణం తనదని అన్నారు. తనను ఎవరూ తిట్టిన తాను పట్టించుకోనని చెప్పారు. తీన్మార్ మల్లన్న సమావేశంతో తనకు ఎలాంటి సంబంధం లేదని తేల్చిచెపా- ్రు. ప్రత్యేక్ష రాజకీయాలకు తాను దూరం. సలహాలు అడిగితే ఇస్తానని తెలిపారు. పరిపాలన చేసే వారు సైతం అడిగితేనే సలహాలు, సూచనలు ఇస్తానని అన్నారు. తమ నాయకులు తనను విమర్శిస్తే ఖండిస్తాలేరన్నారు. అలాగని సమర్థించడం లేదని చెపా- ్రు. ఎందుకో వారినే అడిగి తెలుసుకోవాలని జానారెడ్డి అన్నారు. తీన్మార్ మల్లన్న అంశం తనకు సంబంధం లేదని మాజీ ఎంపీ వీ. హనుమంతురావు అన్నారు.

## వాడో వెధవ!

మొదటిపేజీ తరువాయి..

అధ్యక్షుడే పార్టీ రూల్స్ పాటించడం లేదని ఫైర్ అయ్యారు. సొంత పార్టీ ఎమ్మెల్యే మేఘా రెడ్డిపై క్రమ శిక్షణ సంఘంచైర్మన్ చిన్నారెడ్డి బహిరంగం గా ఆరోపణలు చేశాడన్నారు. క్రమశిక్షణ సంఘం అధ్యక్షుడిపై క్రమశిక్షణ చర్యలు ఉండవా? అని ప్రశ్నించారు.బీసీనాయకుల మీటింగ్ కు బీసీ నాయకులను పిలవరా? అని ప్రశ్నించారు. బీసీమీటింగ్‌కు జానారెడ్డి, కేశవరావు ను ఎందుకు పిలిచారన్నారు. ఇటీవల కాంగ్రెస్ ట్విట్టర్ హ్యాండిల్ లో పెట్టిన పోల్ లో ఫామ్ హౌజ్ పాలనే కావాలంటూ మెజార్టీ ఓట్లు వచ్చిన విషయంపై సైతం మరో ఇంటర్వ్యూలో స్పందించారు. మధుయాష్కీ.కాంగ్రెస్ ఐటీ సెల్ హెడ్ ఒక వెధవ అతనికి దిమాక్ లేదంటూ సంచలన కామెంట్స్ చేశారు.

**కాంగ్రెస్ ఇన్ఛార్జి చెప్పినా మారని నేతలు**

కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇన్ఛార్జిగా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన మీనాక్షి నటరాజన్.. పార్టీ అంతర్గత వ్యవహారాలపై బహిరంగంగా మాట్లాడవద్దని పదే పదే చెబుతూ వస్తున్నారు. క్రమశిక్షణ ఉల్లంఘిస్తే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదంటూ అనేక సార్లు స్పష్టం చేశారు. అయినా మధుయాష్కి లాంటి సీనియర్ నేత ఇలాంటి కామెంట్లు చేయ డం తీవ్ర చర్చనీయాంశమైంది. మధుయాష్కిని కంట్రోల్ చేయడానికి పార్టీ ఎలాంటి స్టెప్ తీసుకుంటుందనే అంశంపై చర్చ సాగుతోంది.

## కాంగ్రెస్‌ను ఖతం చేసే పనిలో రేవంత్

మొదటిపేజీ తరువాయి..

ఉండొద్దని సీఎం రేవంత్ రెడ్డి కోరుకుంటున్నారు. ఈడబ్ల్యూఎస్ కోటాకు ఇబ్బంది ఉండకూడదన్న ఉద్దేశంతోనే కుల గణనను తప్పుగా చూపారు. 90 ఏళ్ళ తర్వాత కుల గణన చేస్తే.. చప్పట్లు కొట్టేటోడు కూడా లేదు. కుల గణనపై సీఎం రేవంత్ రెడ్డితో చర్చకు రెడీ. పీసీసీ అధ్యక్షుడిపై ఒత్తిడి చేసి రేవంత్ రెడ్డికి నన్ను సస్పెండ్ చేయించారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇస్తానన్న రాహుల్ గాంధీ హామీతోనే కాంగ్రెస్‌లో చేరాను. తన పక్కన వారు బానిస మాదిరి బతకాలని రేవంత్ కోరుకుంటారు. రేవంత్ చేసిన కులగణన చిత్తు కాగితంతో సమానం. సొంత మంత్రులకే ముఖ్యమంత్రి పేరు గుర్తుకు రావటం లేదు" ఘాటుగా వ్యాఖ్యలు చేశారు. 2011లో రాహుల్ గాంధీ చేసిన పనినే తాను చేసినట్లు తెలిపారు. మన్మోహన్ తీసుకొచ్చిన ఆర్డినెన్స్‌ను రాహుల్ గాంధీ చించలేదా?.. కోమటిరెడ్డి బ్రదర్స్‌కు ఒక న్యాయం.. మల్లన్నకు ఒక న్యాయమా? అని ప్రశ్నించారు. కాంగ్రెస్‌లో అంతర్గత ప్రజాస్వామ్యం అగ్రవర్ణాలకు మాత్రమే అని వెల్లడించారు. ముఖ్యమంత్రి, మంత్రులు.. కులగణనలో నిర్లక్ష్యంగా పాల్గొన్నారని తెలిపారు. అగ్రవర్ణాలను ఎక్కువ చూపి.. బీసీలను తొక్కి పెట్టారని మండిపడ్డారు. రేవంత్ రెడ్డి.. పదే పదే తప్పులు మాట్లాడుతూ దొరికిపో- ుతున్నారని అన్నారు. ప్లాన్ ప్రకారం కాంగ్రెస్‌ను ఖతం చేసే పనిలో సీఎం రేవంత్ ఉన్నారంటూ సంచలన కామెంట్స్ చేశారు.

### టన్నెల్ ప్రమాదం దురదృష్టకరం

మొదటిపేజీ తరువాయి..

ప్రభుత్వ జూనియర్ కళాశాలను ఏర్పాటు చేస్తామని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం కనగల్ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నూతన భవనాన్ని మంత్రి కోమటిరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మహేంద్ర యూనివర్సిటీ సౌజన్యంతో గ్లూకోమా టెస్టింగ్ మిషన్లను నూతనంగా ఏర్పాటు చేసిన కనగల్ పీహెచ్సీలో ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.

### రెచ్చిపోతున్న సైబర్‌నేరగాళ్లు

**ఎమ్మెల్యే వేముల వీరేశంకు న్యూడ్ వీడియో కాల్**

**హైదరాబాద్- నీలగిరివార్త :**
రాష్ట్రంలో సైబర్ నేరగాళ్లు మరోసారి రెచ్చిపోయారు. కాంగ్రెస్ ఎమ్మెల్యే వేముల వీరేశంను టార్గెట్ చేసి న్యూడ్ కాల్స్‌తో బెదిరింపులకు దిగారు. న్యూడ్ వీడియో కాల్‌ను రికార్డు చేసి ఆయన మొబైల్‌కు పంపించడమే కాకుండాడబ్బులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. నకిరే కల్ కాంగ్రెస్ ఎమ్మెల్యే వేముల వీరేశంకు నిన్న రాత్రి సైబర్ నేరగాళ్లు వీడియో కాల్ చేశారు. ఆ కాల్ లిఫ్ట్ చేయగానే అవతలి అమ్మాయి నగ్నంగా కనిపిం చింది. మొబైల్ స్క్రీన్‌పై ఆ సీన్ చూడగానే వేముల వీరేశం ఫోన్ కట్ చేశాడు. కానీ అదంతా స్క్రీన్ రికార్డు చేసిన సైబర్ నేరగాళ్లు.. ఆ వీడి యోను ఆయనకే పంపించారు. తమకు డబ్బులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేదంటే ఆ వీడియోను కుటుంబసభ్యులు, మిత్రులకు పంపించ డమే కాకుండా సోషల్‌మీడియాలో అప్‌లోడ్ చేస్తామని వార్నింగ్ ఇచ్చారు. కానీ ఆయన స్పందించకపోవడంతో ఆ వీడియోను కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలకు పంపించారు. ఆ వీడియో చూసిన వెంటనే సదరు నేతలు, కార్యకర్తలు వేముల వీరేశానికి ఫోన్ చేసి ఆరా తీశారు. దీంతో కంగుతిన్న ఎమ్మెల్యే.. పోలీసులకు ఫిర్యాదు చేశారు. నిందితులను పట్టుకుని కఠినంగా శిక్షించాలని కోరారు. పోలీసుల సలహాలతో సైబర్ నేరగాళ్ల నంబర్‌ను బ్లాక్ చేయాలని ఎమ్మెల్యేకు సూచించారు.

printed, Published and Owned by GUNTOJU VISHNU MURTHY, Printed at V.M. PRINTERS Plot No : 08, Shiva shankar colony, Kuntloor( vil), Abdulpurmet(mdl), Rangareddy(dist). Telangana. Published at V.M.PUB- LICATIONS Plot No : 108, Shiva shankar colony, Kuntloor( vil), Abdulpurmet(mdl),Telangana State. Pin : 501505, Editor : GUNTOJU VISHNU MURTHY, RNI No : APTEL/31957/2009. Cell No : 96765 49223.

NEELAGIRI VARTHA TELUGU DAILY neelagirivartha@gmail.com

నీలగిరి వార్త

తెలుగు దిన పత్రిక మన కోసం మన వార్త

తెలంగాణ ఉమ్మడి జిల్లాలు గురువారం 6-3-2025





# 8న జరుగు జాతీయ మెగా లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలి

- రాజీమార్గం రాజమార్గం
- సమయాన్ని డబ్బులను ఆదాచేసుకోవాలి
- కక్ష కారుణ్యాలతో ఏమీ సాధించలేము
- లోక్ అదాలత్ ద్వారా సత్వర న్యాయం జరుగుతుంది

కామారెడ్డి జిల్లా ప్రతినిధి సుందర్: నీలగిరి వార్త



జిల్లా ఎస్పి శ్రీమతి సింధు శర్మ తేదీ: 08-03-2025 నాడు జాతీయ మెగా లోక్ అదాలత్ ఉన్నందున రాజీ పడదగిన కేసులలో క్రిమినల్ కంపౌండబుల్ కేసులు, సివిల్ తగాదా కేసులు, ఆస్తి విభజన కేసులు, కుటుంబపరమైన నిర్వాహణ కేసులు, రోడ్డు ప్రమాదాల కేసులు, చిన్న చిన్న దొంగతనాల కేసులు, వైవాహిక జీవితానికి సంబంధించిన కేసులు, డ్రంక్ అండ్ డ్రైవ్ మరియు టౌన్ న్యూసెన్స్ కేసులు, బ్యాంకు రికవరీ, టెలిఫోన్ రికవరీ కేసులు, విద్యుత్ చౌర్యం, చెక్ బౌన్స్ కేసులో మరియు ఇతర రాజీ పడ్డ దగిన కేసుల్లో కక్షిదారులు రాజీ పడాలని సూచించారు. రాజీ మార్గం రాజ మార్గమని చిన్న చిన్న కేసులతో కక్షలు పెంచుకుని కోర్టుల చుట్టూ తిరుగుతూ సమయాన్ని, డబ్బులను వృధా చేసుకోవద్దని, న్యాయ శాఖ ఇచ్చిన అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. పోలీస్ అధికారులు కోర్టు విధులు నిర్వహించే కానిస్టేబుల్ లు మరియు పోలీస్ సిబ్బంది రాజీ పడ్డ దగిన కేసులను గుర్తించి ఇరువర్గాల వారిని పిలిపించి కౌన్సిలింగ్ నిర్వహించి రాజీ పడేటట్లు అవగాహన కల్పించాలని సూచించారు. లోక్ అదాలత్ ద్వారా కేసుల సత్వర పరిష్కారం చేసుకోవచ్చని ఎస్పి తెలిపారు.

# పెద్దమ్మ తల్లి ఆలయ అభివృద్ధి పనులు ప్రారంభించిన ఎమ్మెల్యే



కామారెడ్డి జిల్లా ప్రతినిధి సుందర్: నీలగిరి వార్త:

కామారెడ్డి జిల్లా దోమకొండ మండల కేంద్రానికి చెందిన ముదిరాజ్ సధర్ సంఘం వారి ఆహ్వానం మేరకు వనదుర్గ పెద్దమ్మ తల్లి ఆలయ ప్రాంగణంలో ప్రహరీగోడ, సీసీ రోడ్డు పనుల ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న కామారెడ్డి శాసన సభ్యులు కాటిపల్లి వెంకట రమణ రెడ్డి సదర్ సంఘం ఆలయ పలు అభివృద్ధి పనులు ప్రారంభించారు. అనంతరం ముదిరాజ్ సంఘం సభ్యులు పాండిల వారీగా ఎమ్మెల్యే కాటిపల్లి వెంకట రమణారెడ్డిని ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో వనదుర్గ పెద్దమ్మ తల్లి ఆలయ కమిటీ అధ్యక్షుడు పున్న లక్ష్మణ్, ఆలయ కమిటీ సభ్యులు, ముదిరాజ్ సదర్ సంఘం సభ్యులు, బిజెపి మండల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు పకడ్బందీగా , మాల్ ప్రాక్టీస్‌కు తావివ్వకుండా నిర్వహించాలి

జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్





కామారెడ్డి జిల్లా ప్రతినిధి సుందర్: నీలగిరి వార్త:

ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు పకడ్బందీగా , మాల్ ప్రాక్టీస్ కు తావివ్వకుండా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. బుధవారం నుండి ప్రారంభమయిన ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు జిల్లా వ్యాప్తంగా 38 సెంటర్ లలో మొదటి రోజు మొదటి సంవత్సరం పరీక్ష ప్రశాంతంగా జరిగాయి. బుధవారం జరిగిన పరీక్షలో 9230 మంది విద్యార్థులకు గాను 8863 మంది విద్యార్థులు హాజరయ్యారని, 347 మంది విద్యార్థులు గైర్హాజరు అయ్యారని తెలిపారు. ఇందులో జనరల్ గ్రూప్ లో 7786 మందికి గాను 7555 మంది హాజరుంకాగా, 231 మంది గైర్ హాజరు అయ్యారని తెలిపారు. వొకేషనల్ గ్రూప్ లో 1444 మంది విద్యార్థులకు గాను 1308 మంది హాజరు కాగా, 116 మంది గైర్ హాజరయ్యారని తెలిపారు. కామారెడ్డి పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల, శ్రీ ఆర్యభట్ట జూనియర్ కళాశాల కేంద్రాలను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. పరీక్ష కేంద్రాలకు పంపించే సమయంలో ప్రతీ విద్యార్థిని తప్పనిసరిగా పరిశీలించి పంపించాలని తెలిపారు. గడియారాలు, ఎలక్ట్రానిక్ గాడ్జెస్ కూడా అనుమతించ కూడదని తెలిపారు. అనధికార వ్యక్తులను లోనికి పంపించకూడదని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇంటర్మీడియట్ విద్యా శాఖాధికారి షేక్ సలాం, తదితరులు పాల్గొన్నారు.

# కల్లు దుకాణాలపై పోలీసుల ఉక్కు పాదం

- కల్తీ కల్లు చిన్నపిల్లలకు అమ్ముతున్నారని ఫిర్యాదులు..
- కామారెడ్డి జిల్లా కేంద్రం సమీపంలో ఐదు కల్లు దుకాణాలలో విక్రయాలు బంద్..
- ఎక్సైజ్ శాఖ పట్టి పట్టనట్లుగా వ్యవహరిస్తుంది..నిబంధనలు పాటించకుంటే కఠిన చర్యలు..
- కామారెడ్డి అడిషనల్ సూపరిండెంట్ చైతన్య రెడ్డి..

కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:



కల్తీ కల్లు విక్రయాలపై పోలీసులు ఉక్కుపాదం మోపుతున్నారు. కల్తీ కల్లు విక్రయాలు అరికట్టాల్సిన ఎక్సైజ్ అధికారులు తమకు పట్టనట్లుగా వ్యవహరిస్తు ఉండడంతో పోలీసుల వద్దకు వచ్చిన ఫిర్యాదులతో కల్తీ కల్లు విక్రయాలు చేపడుతున్న దుకాణాలపై పోలీసులు దాడులు నిర్వహించారు. స్థానికులు పోలీసులకు కల్తీకల్లు అమ్మకాలు చేపడుతున్న దుకాణాల వివరాలను తెలుపడంతో పోలీసులు ఐదు కల్తీ కల్లు దుకాణాలకు తాళాలు వేసి విక్రయాలు బంద్ చేయించారు. గత నెల 25న కామారెడ్డి పోలీస్ సబ్ డివిజన్ పరిధిలోని కల్లు మూస్తే దారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించిన కామారెడ్డి అడిషనల్ పోలీస్ సూపర్డెంట్ చైతన్య రెడ్డి కచ్చితమైన వార్నింగ్ ఇచ్చారు. కల్లు విక్రయిస్తున్న దుకాణాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని, కల్లులో మత్తుపదార్థాలు కల్పవద్దని హెచ్చరించారు. 18 సంవత్సరాలలోపు బాల బాలికలకు కల్లు విక్రయించరాదని చెప్పిన వారం రోజులు గడవక ముందే దేవునిపల్లిలోని ఐదు కల్లు దుకాణాలలో చిన్నపిల్లలకు కల్లు విక్రయించడంతో దుకాణాలను తాళాలు వేసి నిబంధనలకు విరుద్ధంగా కల్తీ కల్లు విక్రయాలు చేపట్టిన దుకాణాల యజమానులపై కేసులు నమోదు చేసినట్లు అడిషనల్ ఎస్పీ చైతన్య రెడ్డి బుధవారం తెలిపారు. కామారెడ్డి మున్సిపల్ పరిధిలోని దేవునిపల్లి గ్రామ శివారులో కల్తీకల్లును దుకాణాలలో విక్రయిస్తున్న 5 దుకాణాలను మూసివేసి ఎక్సైజ్ శాఖ జారీ చేసిన లైసెన్స్ యజమానులపై ఎన్డిపిఎస్ యాక్ట్ 1985 కింద కేసులు నమోదు చేయడం జరిగిందని కామారెడ్డి ఏఎస్పి చైతన్య రెడ్డి తెలిపారు. కల్లు విక్రయదారులు చట్టంలోని నిబంధనలను తూచా తప్పకుండా పాటించి వ్యాపారాలు నిర్వహించుకోవాలని చట్టం పరిధి దాటి వ్యాపారం చేస్తే కఠినంగా వ్యవహరించడం జరుగుతుందని ఎవరి ఒత్తిడిలకు తల ఒగ్గేదిలేదనిఆమెస్పష్టం చేశారు. 18 సంవత్సరాల లోపు పిల్లలకు కల్లు విక్రయాలు చేయవద్దని చేస్తే చట్ట పరిధిలో కేసులు నమోదు చేసి శిక్షిస్తామని కల్లు ముస్తదారులతో ఇటీవలనే కామారెడ్డి ఎస్పి కార్యాలయంలో సమావేశం నిర్వహించి ప్రభుత్వ నిబంధన మేరకు కల్లు విక్రయాలు జరుపుకోవాలని అవగాహన సదస్సు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. కల్లు దుకాణాల ముందు 18 సంవత్సరాల లోపు పిల్లలకు కల్లు అమ్మబడదు. ఇదే క్రమంలో కల్లు దుకాణాల్లో మద్యం సేవించడం నేరం అని తెలియజేస్తూ బ్యానర్లు ఏర్పాటు చేసుకోవాలని సూచించినప్పటికీ రెండు కల్లు దుకాణాల ముందు మాత్రమే బ్యానర్ ఏర్పాటు చేసుకున్నారని మిగతా ముగ్గురు చేసుకోలేదని ఆమె స్పష్టం చేశారు. కల్లు విక్రయదారులు స్వచ్ఛమైన కల్లును ప్రజలకు ప్రభుత్వ నిబంధనల మేరకు వారికి ప్రభుత్వం కేటాయించిన సమయాలలో కల్లు విక్రయించుకోవచ్చున్నారు. చిన్నపిల్లలు కల్తీ కల్లుకు అలవాటు పడితే వారి భవిష్యత్తు దానికి బానిసై వారి కుటుంబాలు జీవితాలు అనారోగ్యాల పాలై వారి ఆర్థిక స్థితిగతులు దిగజారిపోయే ప్రమాదం ఉందన్నరు.

బడికి వెళ్లాల్సిన వయసులో ఉన్న పిల్లలు ఒకసారి కల్తీకల్లుకు అలవాటు పడితే దానిని మరిచిపోవడం కష్టసాధ్యమని అందువల్లనే 18 సంవత్సరాల లోపు పిల్లలకు కల్లు విక్రయించవద్దని హెచ్చరించడం జరిగిందన్నారు. కల్తీ కల్లు తాగడం అలవాటు పడితే నాడీ వ్యవస్థ కండరాల వ్యవస్థ మతిస్థిమితం వచ్చే ప్రమాదం ఉందని కల్తీకల్లు సేవించని ఎడల మతిస్థిమితం తప్పి పిచ్చిపిచ్చిగా తయారయ్యే ఆందోళనకరమైన పరిస్థితులు ఉన్నందున కఠినంగా వ్యవహరించడం జరుగుతుందని చెప్పారు. రోడ్డు ప్రమాదాల్లో ఎవరు చనిపోకూడదన్న ఉద్దేశంతో సంబంధిత ఆర్ అండ్ బి అధికారులను ప్రమాదాలు ఎక్కువగా జరిగే ప్రదేశాలలో రోడ్డు నాణ్యత ప్రమాణాలను పరిశీలించాలని సూచించడంతో ఇంజనీర్లు రోడ్డు శాస్త్రీయంగా సాంకేతికంగా లోపాలు ఉంటే సరిచేయాలని తెలియజేయడంతో ఇంజనీర్లు రోడ్డు సరిగ్గా లేక ప్రమాదాలు జరిగే ప్రాంతంలో రోడ్లను వాహనాలకు అనుగుణంగా మార్చడంతో సాధ్యమైనంత వరకు రోడ్డు ప్రమాదాలను నివారించడం జరిగిందని ఏఎస్పీ తెలియజేశారు. గంజాయి, అల్ఫాజోమ్ డైజోఫామ్ విక్రయాలు జరిపితే కఠినంగా శిక్షించడం జరుగుతుందన్నారు.

# గిరిజన డిగ్రీ కళాశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన ప్రిన్సిపల్ సెక్రెటరీ

పలు దస్త్రాలు ల్యాబ్ లైబ్రరీ కిచెన్ పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేసిన సెక్రెటరీ

విద్యార్థినిలు ఉన్నత లక్ష్యాలతో విద్యను అభ్యసించాలి

దేవరకొండ నీలగిరి వార్త



గిరిజన ప్రాంతమైన దేవరకొండ లాంటి ప్రాంతంలో ప్రభుత్వం డిగ్రీ కళాశాలను ఏర్పాటు చేసిందని గిరిజన ప్రాంత విద్యార్థినిలు ఉన్నత లక్ష్యాలతో విద్యను అభ్యసించి గిరిజన ప్రాంతానికి మంచి పేరు ప్రఖ్యాతులు తీసుకురావాలని తెలంగాణ గిరిజన గురుకులాల ప్రిన్సిపాల్ సెక్రటరీ తెలంగాణ గిరిజన గురుకుల డాక్టర్ ఏ.శరత్ అన్నారు. దేవరకొండ లోని గిరిజన డిగ్రీ గురుకుల కళాశాలను బుధవారం ఆయన ఆకస్మిక తనిఖీచేశారు. తెలంగాణ రాష్ట్ర గిరిజన సంక్షేమ మహిళా డిగ్రీ కళాశాల యందు ఆకస్మిక సందర్శనలో భాగంగా విచ్చేసిన గిరిజన సంక్షేమ ప్రిన్సిపాల్ సెక్రటరీ డాక్టర్ ఏ శరత్ ఆకస్మిక సందర్శనలో భాగంగా విచ్చేసిన గిరిజన సంక్షేమ ప్రిన్సిపల్ సెక్రటరీ డాక్టర్. ఏ.శరత్ ని గిరిజన మహిళా డిగ్రీ ఎన్ సి సి విద్యార్థినిలు గౌరవ సూచకంతో స్వాగతం పలికారు. నల్గొండ రీజినల్ కోఆర్డినేటర్ ఈ. బలరాం, ప్రిన్సిపాల్ డాక్టర్. ఎం హరిప్రియ, వైస్ ప్రిన్సిపల్ ఎన్. శ్వేత, మరియు అధ్యాపక బృందం రాంసింగ్ పుష్పగుచ్ఛం ఇచ్చి ఆహ్వానించారు. సందర్శనలో భాగంగా డాక్టర్ ఏ శరత్ ఏ ఎస్ పి మౌనిక విద్యార్థినులతో కలిసి భోజనం చేశారు. అనంతరం విద్యార్థినులతో కలిసి సంభాషించి, విద్యార్థినులతో మాట్లాడి వారికి కెరియర్ గైడెన్స్ ఇవ్వటంతో పాటు ఈరోజు మెనూను పరిశీలించారు. తదనంతరం కళాశాలలోని లైబ్రరీ, ల్యాబ్, వెల్నెస్ సెంటర్, కిచెన్, స్టోర్ రూమ్ పరిశీలించారు. డాక్టర్ శరత్ రాకతో విద్యార్థినులు సంతోషం వ్యక్తం చేశారు.

# నల్గొండ వరంగల్ ఖమ్మం ఎమ్మెల్సీ అభ్యర్థి విజయం పట్ల హర్షం



భోజన విరామ సమయంలో స్వీట్లు పంపిణీ చేసిన పిఆర్టియు నాయకులు

శ్రీపాల్ రెడ్డికి శుభాకాంక్షలు తెలియజేసిన దేవరకొండ మండల పి ఆర్ టి యు నాయకులు

ఉపాధ్యాయ అధ్యాపక లోకానికి కృతజ్ఞతలు

ఉపాధ్యాయ అధ్యాపక సమస్యను పరిష్కరించే ఏకైక నాయకుడు శ్రీపాల్ రెడ్డి

దేవరకొండ నీలగిరి వార్త



నల్లగొండ వరంగల్ ఖమ్మం పి ఆర్ టి యు, టి.ఎస్. బలపరిచిన ఎమ్మెల్సీ అభ్యర్థి పింగళి శ్రీపాల్ రెడ్డి ఘన విజయం సాధించడం పట్ల బుధవారం దేవరకొండ జిల్లా పరిషత్ ఉన్నత బాలుర ఉన్నత పాఠశాలలో పిఆర్టియు మండల అధ్యక్షుడు కొర్ర లోక్య నాయక్ ఆధ్వర్యంలో ప్రధాన కార్యదర్శి దారం దామోదర్ నాయకత్వంలో గెలుపు పట్ల ఉపాధ్యాయులకు మిఠాయిలను తినిపించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎంతో నమ్మకంతో ఉపాధ్యాయ అధ్యాపక లోకం గెలిపించిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు చేరిపెల్లి శ్రీనివాస్, ఉపాధ్యాయులు బక్కయ్య ,వినయ్ కుమార్, నాగరాజు ,శ్రీపతిరావు, నారాయణ సింగ్, నాగవాణి, కళ్యాణి, జయ చౌదరి,మంజుల వాణి, విజయలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

# అహిల్య నారి శక్తి అవార్డుకు ఎంపికయినా సానీక్ష ఫౌండేషన్ సభ్యులు




కామారెడ్డి జిల్లా ప్రతినిధి సుందర్: నీలగిరి వార్త:

కామారెడ్డి గవర్నమెంట్ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో చదువుతున్నటువంటి వంగల ప్రత్యూష రెడ్డి ఎంఎస్డబ్ల్యు ద్వితీయ సంవత్సరం సంవత్సరం చదువుతున్నారు వీరి స్వస్థలం రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో ఉన్నటువంటి రాచర్ల గొల్లపల్లి గ్రామం వీరు చదువుతో పాటుగా విద్యార్థుల రక్షణ కొరకై అండగా నిలుస్తూ మరియు మహిళా రక్షణ కొరకై అవగాహన కార్యక్రమాలు ఎన్నో నిర్వహించారు.చదువు సోషల్ వర్క్ లో భాగంగా అనేక ఫౌండేషన్ లతో కోలాబరేట్ అయ్యి సోషల్ వర్క్ సర్వీసులు అందిస్తున్నారు స్టడీ సర్కిల్ అకాడమీ, ఎంపవర్మెంట్ ఆఫ్ ఉమెన్ అండ్ గర్ల్స్ చైల్డ్, సేఫ్టీ ఆఫ్ ఉమెన్, ఉచితంగా చేయించడానికి అలానే అనేక సేవ కార్యక్రమాలు చేస్తున్నందుకు కామారెడ్డి జిల్లా కు చెందిన వంగల ప్రత్యూష రెడ్డి, ఖాజాపూర్ తండా కు చెందిన ధనావత్ స్వరూప మరియు చందాపూర్ గ్రామం చిన్న శంకరంపేట్ మండలానికి కు చెం దిన తలారి స్వాతి ముదిరాజ్, అహిల్య నారి శక్తి అవార్డు కు ఎన్నికయినారు. ఈ అవార్డు ను మహిళలా దినోత్సవం రోజునా హైదరాబాద్ లో జరిగే కార్యక్రమం లో అహిల్య ఉమెన్ ఫౌండేషన్ అధ్యక్షురాలు డా. పూనమ్ నోముల్వార్ మరియు ముఖ్య అతిదుల చేతుల మీదుగా అందుకోబోతున్నారు.

ఈ అవార్డు అందుకోబోతున్న వంగల ప్రత్యూష రెడ్డి మాట్లాడుతూ ఎలాంటి ఇబ్బందులు రాకుండా మా వంతు కృషి చేసే బాధ్యత ఈ అవార్డు తొ ఇంకా రెట్టింపు అయింది అని తెలిజేశారు.అవార్డు అందుకోబోతున్న ప్రత్యూష రెడ్డిబీ స్వరూపబీ స్వాతి లను ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు డా శివ అభినందించారు.

# దిగివచ్చిన నీరు రైతులను రాజు చేయడమే బిజెపి లక్ష్యం

**రాష్ట్ర ప్రభుత్వానికి రైతుల తరుపున కృతజ్ఞతలు తెలిపిన మండల అధ్యక్షుడు**

**రేపు రాష్ట్రంలో బిజెపి గెలుపు తథ్యం**

**భారతీయ జనతా పార్టీ ఎల్కతుర్తి మండల అధ్యక్షుడు మంతుర్తి శ్రీకాంత్ యాదవ్**



ఎల్కతుర్తి నీలగిరి వార్త ప్రతినిధి

మండలంలో ఎండిపోతున్న రైతన్నల పంట పొలాలకు నీరు దిగిరావడం వారి కళ్లలో సంతోషం కనపడినందుకు రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞత తెలియజేస్తూ ఇది తెలంగాణ రాష్ట్రం రైతుల రాష్ట్రం రైతుల హక్కులకై వారి యొక్క ఆపదలు తీర్చడినికి బిజెపి ప్రభుత్వం ప్రధాని నరేంద్ర మోడీ ఆధ్వర్యంలో నిర్విరామంగా కృషిచేస్తుంది మరియు రాబోయేది తెలంగాణలో రామ రాజ్యం అది బిజెపి కి సాధ్యం అని మరొకసారి తెలీజేస్తున్న అని ఈ కార్యక్రమానికి సహకరించిన బిజెపి కార్యకర్తలు సీనియర్ నాయకులు బాధిత రైతులకు పేరు పేరున ధన్యవాదాలు తెలియజేసిన మండల అధ్యక్షుడు శ్రీకాంత్ యాదవ్.

# 28న జరిగే చలో ఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

**ఏఐటీయూసీ భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కడారి రాములు పిలుపు**



నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ లోని గుమ్మి పుల్లయ్య భవన్లో మార్చ్ 28 వ తేదీన జరిగే చలో ఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఏఐటీయూసీ భవన నిర్మాణ కార్మిక సంగం జిల్లా ప్రధాన కార్యదర్శి కడారి.రాములు పిలుపు నిచ్చారు కేద్రంలో బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత 44 కార్మిక చట్టాలను తొలగించి 4 లేబర్ కోడ్ లుగా విభజించే కుట్రలు మానుకోవాలని 4 కోడ్ ల వల్ల కనీస వేతనాల చట్టం ప్రకారం కూలిరేట్ లు పెరిగే అవకాశం ఉండదని కార్మికుల పొట్టలు కొట్టే విధానమని అన్నారు లేబర్ కార్డుకు థంబ్ సిస్టం రద్దు చేయాలని పెండింగ్ ఫైల్స్ క్లియర్ చేసి బెనిఫిట్స్ అందించాలని 55 ఏండ్ల కార్మికులకు 5 వేల పెన్షన్ సహజ మరణం కు 5 లక్షలు ఆక్సిడెంట్ 10 లక్షలు మ్యారేజ్ లక్ష,డెలివరీ 50 వేలు ఇవ్వాలని అన్నారు.ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంగం జిల్లా అధ్యక్షులు గాజుల పోశెట్టి జిల్లా నాయకులు ఎల్ల దేవరాజు కుమ్మరి లక్ష్మణ్ విక్రమ్ కనకన్న లింగం తదితర కార్మిక సంగం నాయకులు పాల్గొన్నారు.

# సైబర్ జాగృత దివాస్




కామారెడ్డి జిల్లా ప్రతినిధి సుందర్: నీలగిరి వార్త:

తేది 05.03.2025 నాడు సైబర్ జాగృత దివాస్ సంధర్భంగా సైబర్ క్రైమ్ అవగాహన కార్యక్రమం కొత్త బస్టాండ్, కామారెడ్డి నందు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో

1. డిజిటల్ అరెస్ట్ ఫ్రాడ్
2. జాబ్ ఫ్రాడ్
3. సైబర్ స్లావేరి
4. .సైబర్ స్టాకింగ్
5. ఏపీకే ఫైళ్లు
6. బ్యాంకుల నుంచి నకిలీ కాల్స్
7. ఇన్వెస్ట్మెంట్స్ (స్టాక్) మోసాలు
8. డైల్ 1930 ప్రాముఖ్యత
9. గోల్డెన్ అవర్ ప్రాముకృత గురించి అవగాహన కల్పించడం జరిగింది. ఇట్టి కార్యక్రమం లో సైబర్ కానిస్టేబుల్ ప్రవీణ్ పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీగా పింగిలి శ్రీపాల్ రెడ్డి గెలుపుపై సంబరాలు



నాంపల్లి నీలగిరి వార్త మార్చి,05:

ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలలో పింగిలి శ్రీపాల్ రెడ్డి అఖండ మెజారిటీతో గెలిచినందున పిఆర్టియు టి ఎస్ నాంపల్లి మండల శాఖ ఆధ్వర్యంలో సంబరాలు జరుపుకున్నారు. శ్రీపాల్ రెడ్డి ని గెలిపించిన ఉపాధ్యాయ, అధ్యాపక మిత్రులకు కృతజ్ఞతలు తెలియజేసి, మిఠాయిలు పంపిణి చేశారు. రాబోయే రోజుల్లో ఉద్యోగ, ఉపాధ్యాయ, అధ్యాపకుల సమస్యలు అన్ని శ్రీపాల్ రెడ్డి పరిష్కరిస్తారని నాంపల్లి మండల రాష్ట్ర, జిల్లా, మండల బాధ్యులు రఘువర్ధన్ రావు, బాలాజి, యుగేందర్,అరుణ్ కుమార్ ,కిరణ్ కుమార్, వెంకటయ్య, శ్రీధర్ రెడ్డి, ఇనాశమ్మ, సైదులు, యాదగిరి తదితరులు తెలియజేశారు.

# గౌతమ్ మోడల్ స్కూల్లో వేడుకగా విద్యార్థుల వీడ్కోలు




నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

వేములవాడ పట్టణంలోని గౌతమ్ మోడల్ స్కూల్ లో విద్యార్థుల వీడ్కోలు మంగళవారం రాత్రి వేడుకోగా జరిగింది తొమ్మిది తరగతి విద్యార్థులు పదోవ తరగతి విద్యార్థులకు వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా విద్యార్థులు తమ పాఠశాల అనుభవాలను తోటి విద్యార్థులతో పంచుకున్నారు విద్యార్థులు చేసిన నృత్యాలు ఆట పాటలు ఆకట్టుకున్నాయి అనంతరం వివిధ అంశాల్లో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు ప్రశంస పత్రాలు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా స్కూల్ కరస్పాండెంట్ బూర ఉమా రమేష్ ప్రిన్సిపాల్ హరికిషన్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి ఉన్నత లక్ష్యాలతో ముందుకు సాగాలని సూచించారు. జీవితంలో ఎంచుకునే ఉన్నత లక్ష్యాలకు పదో తరగతి తొలిమెట్టుగా ఉంటుందని దీనిని సక్సెస్ ఫుల్గా అధిగమించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. చెడు అలవాట్లకు దూరంగా ఉండి మంచి విద్యను అందిపుచ్చుకొని సమాజానికి మంచి పౌరులుగా సేవలో ముందుండాలన్నారు. విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయులతో పాటుగా తల్లిదండ్రుల పాత్ర కూడా కీలకమే అన్నారు. పాఠశాలలో



నాణ్యమైన విద్య అందుతుందని చెప్పారు. పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు అత్యధిక స్థాయిలో మార్కులు సాధించి పలువురికి ఆదర్శంగా నిలవాలని కోరారు. పట్టుదల క్రమశిక్షణతో కూడిన విద్యనభ్యసించి పాఠశాలకు తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. పదిలో 100% ఉత్తీర్ణత లక్ష్యంగా విద్యార్థులు కృషి చేయాలన్నారు. పాఠశాలలో పనిచేస్తున్న టీచర్లను శాలువాలతో సత్కరించి బహుమతులు అందజేశారు కార్యక్రమంలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# రామగుండం స్టార్ మహిళ 2025 పోస్టర్ ఆవిష్కరణ



నిలగిరి వార్త, పెద్దపల్లి జిల్లా ప్రతినిధి : మార్చ్ 5:

పెద్దపల్లి జిల్లా రామగుండం మండలం గోదావరిఖని బిజేపి పార్టీ కార్యాలయంలో రామగుండం స్టార్ మహిళ 2025 పోస్టర్ ని బిజేపి ఇంచార్జ్ కందుల సంధ్యారాణి బుధవారం రోజున ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కందుల సంధ్యారాణి మాట్లాడుతూ నిరతంతరం కుటుంబం కోసం శ్రమించే మహిళలకు కాసేపు ఆటవిడుపు కోసం రామగుండం ప్రాంతంలో, ఈ గ్రాండ్ ఈవెంట్ నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈనెల 8 వ తేదీన బృందావన్ గార్డెన్స్ లో నిర్వహించే ఈ కార్యక్రమంలో మహిళలందరూ పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో సాంస్కృతిక కార్యక్రమాలతో పాటుగా ఆటల పోటీలు నిర్వహించడం జరుగుతుందన్నారు. గెలుపొందిన ఫైనల్ విన్నర్స్కి బహుమతులు అందజేయడం జరుగుతుంది అన్నారు.

ప్రధమ బహుమతి గా 10,000 రూపాయలు ,ద్వితీయ బహుమతి కి 5000 రూపాయలు ,తృతీయ బహుమతి కి 3000రూపాయలు మరియు ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి కన్సల్టేషన్ బహుమతులు అందజేయడం జరుగుతుంది అన్నారు. ఈ కార్యక్రమంలో మహిళలందరూ ఆహ్వానితులేనని తెలిపారు. ముందుగా రిజిస్ట్రేషన్ చేసుకున్న మహిళలకు మాత్రమే పోటీలో పాల్గొనే అవకాశం ఉంటుంది అని,సాంప్రదాయ కట్టు బొట్టుతో మహిళలు కార్యక్రమంలో మహిళలు పాల్గొనాలని కోరారు.

రిజిస్ట్రేషన్ చేసుకోవలసిన నంబర్లు:-

1) 7396009291
2) 9963097871
3) 9502436368 వేదిక: బృందావన్ గార్డెన్, దుర్గానగర్, గోదావరిఖని. తేది: మార్చి 08.03.2025, సమయం : ఉ|| 10.00 గం||ల నుండి కార్యక్రమం ప్రారంభం..

ఈ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో జక్కుల పద్మ, ఊరగొండ అపర్ణ,జక్కన రాజ్యలక్ష్మి, సంపూర్ణ,సునీత ,స్రవంతి, శ్వేత తదితరులు పాల్గొన్నారు...

# ముందస్తుగా మహిళా దినోత్సవం వేడుకలు

నిలగిరి వార్త , పెద్దపల్లి జిల్లా ప్రతినిధి :మార్చ్ 5:

పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండలం మురుమూరు గ్రామంలోని మోడల్ అంగన్వాడి కేంద్రంలో సిడిపిఓ అలేఖ్య పటేల్ ఆదేశానుసారం, పిడి వేణుగోపాల్ రావు అధ్యక్షతన టీచర్ పెండ్యాల విమల ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని ముందస్తుగా మహిళా దినోత్సవం జరుపుకోవడం జరిగిందని ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అంతర్గాం తాసిల్దార్ తూమ్ రవీందర్ పటేల్ హాజరు కావడం జరిగిందని టీచర్ పెండ్యాల విమల తెలిపారు. ఈ సందర్భంగా టీచర్ పెండ్యాల విమల మాట్లాడుతూ ప్రతి ఏటా సాంప్రదాయ అనుసారంగా మహిళా దినోత్సవాన్ని మా అంగన్వాడి కేంద్రంలో నిర్వహిం చుకోవడం జరుగుతుంది. దీనిలో భాగంగానే గర్భిణీ, బాలింతలకు పోటీలను నిర్వహించి పోటీలలో గెలుపొందిన వారికి బహుమతులు ముఖ్య అతిథిగా వచ్చినటువంటి పిడి వేణుగోపాలరావు, అంతర్గం తాసిల్దార్ తూము రవీందర్ పటేల్, సిడిపిఓ అలేఖ్య పటేల్ చేతుల మీదుగా బహుమతులు ప్రధానం చేయడం జరిగింది. అనంతరం గర్భిణీ బాలింతలకు శ్రీమంతాలు, శాలువలతో సన్మానం, ఆరు నెలలు నిండిన పిల్లలకు అన్న ప్రసన్న కార్యక్రమం నిర్వ



హించడం నిర్వహించడం జరిగిందని టీచర్ పెండ్యాల విమల తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా పిడి వేణుగోపాలరావు, సిడిపిఓ అలేఖ్య పటేల్, అంతర్గం తాసిల్దార్, తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం జిల్లా అధ్యక్షులు తుమూ రవీందర్ పటేల్, అనిల్, పంచాయతీ కార్యదర్శి కమల, ఉపాధి హామీ టెక్నికల్ అసిస్టెంట్ లీల, ఐసిడిఎస్ సిబ్బంది, అంగన్వాడి టీచర్లు, ఏఎన్ఎం లు అన్నపూర్ణ, శిరీష,ఆశ వర్కర్లు, కమిటీ సభ్యులు, ప్రీ స్కూల్ పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం

**వైద్యం విద్య అందరికీ అందాలనే సంకల్పమే లయన్స్ క్లబ్ ముఖ్య ఉద్దేశం**

**ఉచితంగా నియోజకవర్గ వ్యాప్తంగా కంటి శాస్త్ర చికిత్సలు**

**సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్ళు లయన్స్ క్లబ్ సంకల్పం**

**24/7 సామాజిక సేవా కార్యక్రమాలు**

**లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ వస్కుల సత్యనారాయణ**

డిండి దేవరకొండ నీలగిరి వార్త

లయన్స్ క్లబ్ ఉన్నంతవరకు కంటి సమస్యలతో ఏ ఒక్కరూ ఇబ్బందులు ఎదుర్కోకూడదనే ఉద్దేశంతోనే నియోజకవర్గ వ్యాప్తంగా ఉచిత కంటి వైద్య శిబిరాలను నిర్వహిస్తున్నామని లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ వస్కుల సత్యనారాయణ అన్నారు.




డిండి మండలంలోని దాసరి నెమలిపురి గ్రామంలో బుధవారం ఉచిత వైద్య శిబిరాన్ని జాతర పురస్కరించుకొని ఏర్పాటు చేశారు. 200 మందికి ఉచితంగా పరీక్షలు నిర్వహించి మందులను అందజేశారు. ఈ సందర్భంగా ప్రెసిడెంట్ వస్కుల సత్యనారాయణ మాట్లాడుతూ లయన్స్ క్లబ్ లాంటి స్వచ్ఛంద సంస్థల ద్వారా విద్య వైద్యాన్ని ప్రజల ముంగిటికి తీసుకురావడంతోపాటు అవసరమున్న ప్రతివారికి సంజీవినిల లయన్స్ క్లబ్ పనిచేస్తుందని తెలిపారు. జాతర లాంటి ఉత్సవాలలో సైతం ఉచితంగా వైద్య శిబిరాలు నిర్వహిస్తూ వారికి సేవ చేసేటువంటి భాగ్యాన్ని కల్పించిన ప్రజలకే కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రెసిడెంట్ వస్కుల సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి సముద్రాల ప్రభాకర్, చార్టెడ్ ప్రెసిడెంట్ దాచేపల్లి రాధాకృష్ణ, ఆప్తమాలిస్ట్ హరి లు పాల్గొన్నారు.

# నూతన షాపు ప్రారంభోత్సవంలో పాల్గొన్న మాజీ మున్సిపల్ చైర్మన్ కుడుమల సత్యనారాయణ



నీలగిరి వార్త ఎల్లారెడ్డి:-

కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి మండలంలోని తిమ్మాపూర్ గ్రామానికి చెందిన గంగారం నూతన షాపు లక్ష్మీ హార్వెస్టర్ - జెసిబి స్పేర్ పార్ట్స్ ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలో బుధవారం రోజున ప్రారంభించారు. ఈ నూతన షాపు ప్రారంభోత్సవ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ కుడుముల సత్యనారాయణ హాజరై లక్ష్మీ హార్వెస్టర్ - జెసిబి స్పేర్ పార్ట్స్ నిర్వాహకులు గంగారంను సన్మానించి, శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తిమ్మాపూర్ గ్రామ మాజీ సర్పంచ్ మామిడి రవీందర్, సాయిబాబు, మాజీ జెడ్పిటిసి ఉష గౌడ్, చిరంజీవులు, వినోద్, కృష్ణ సేట్, లక్ష్మీనారాయణ తదితరులున్నారు.

# వాసాల శ్రీనివాస్ను పరామర్శించిన బిఆర్ఎస్ నేత పొలాస నరేందర్



నీలగిరి వార్త ఎల్లారెడ్డి:-

బిఆర్ఎస్ నాయకులు వాసాల శ్రీనివాస్ కు గత 15 రోజుల క్రితం జరిగిన రోడ్డు ప్రమాదంలో కాలుకు గాయం కావడంతో శ్రీనివాస్ స్వగృహంలో బి అర్ ఎస్ నేత పొలాస నరేందర్ రోడ్డు ప్రమాదం జరిగిన వివరాలను తెలుసుకొని శ్రీనివాస్ ను పరామర్శించారు బిఅర్ఎస్ నేత పొలాస నరేందర్ వెంట నాయకులు కనపర్తి సుధాకర్ మొగిలోజు సత్యం వాసాల మధుసూదన్ పాల్గొన్నారు.

# రేణుక ఎల్లమ్మ కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న ప్రభుత్వ విప్





నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

వేములవాడ అర్బన్ మండలం కోడుముంజ గ్రామంలో రేణుక ఎల్లమ్మ జమదగ్నిలా కళ్యాణ మహోత్సవంలో రాష్ట్ర ప్రభుత్వ విప్ వేములవాడ శాసనసభ్యులు శ్రీనివాస్ పాల్గొన్నారు అమ్మవారిని దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు అమ్మవారి ఆశీస్సులతో ప్రజలంతా ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ఉండాలని వేడుకున్నారు కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రోండి రాజు మాజీ సర్పంచ్ కదిర రాజు కొడిముంజ ప్రజలు పాల్గొన్నారు.

# భూంపల్లి జిల్లా పరిషత్ హై స్కూల్ పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్స్ పంపిణీ



కామారెడ్డి జిల్లా ప్రతినిధి సుందర్: నీలగిరి వార్త:

కామారెడ్డి జిల్లా సదాశివ నగర్ మండల్ భూంపల్లి జిల్లా పరిషత్ హై స్కూల్ లో పదవ తరగతి చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్స్ మరియు పెన్నులు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా హనుమంతోల బాల్ కిషన్ టిచర్ మాట్లాడుతూ పదవ తరగతి విద్యార్థులు విద్యార్థులు బాగా చదివి ఎగ్జామ్స్ మంచిగా రాసి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో భూంపల్లి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయ బృందం మరియు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొనడం జరిగింది.

# నమస్తే శేరిలింగంపల్లి ఆధ్వర్యంలో లింగంపల్లి అండర్ బ్రిడ్జి వద్ద ట్రాఫిక్ క్లియర్



శేరిలింగంపల్లి నీలగిరి వార్త

కార్యక్రమంలో భాగంగా 11వ రోజు జనసేన శేరిలింగంపల్లి టీం, డా. మాధవ రెడ్డి నేతృత్వంలో లింగంపల్లి రైల్వే స్టేషన్ ప్రాంతాన్ని సందర్శించింది. పర్యటనలో భాగంగా, లింగంపల్లి రైల్వే అండర్ బ్రిడ్జి వద్ద ట్రాఫిక్ తీవ్రంగా నిలిచిపోయిన పరిస్థితిని గమనించిన జనసేన శేరిలింగంపల్లి టీం, వెంటనే చర్యలు తీసుకుని ట్రాఫిక్‌ను క్లియర్ చేయడంలో సహాయపడింది. ఇంటర్ పరీక్షలు రాసేందుకు విద్యార్థులు, తల్లిదండ్రులు ఒక వైపు పరుగులు పెడుతుంటే, మరోవైపు ఉద్యోగులు కార్యాలయాలకు చేరుకోవడానికి ఆత్రంగా ఉంటున్నారు. కానీ జి హెచ్ ఎం సి అధికారుల నిర్లక్ష్యపు పనితనమే ఈ పరిస్థితికి కారణమైంది. నెలల తరబడి పట్టించుకోకపోవడంతో రహదారులు మరింత దుర్భరంగా మారాయి. జనసేన ఈ సమస్యను అధికారుల దృష్టికి తీసుకెళ్లి వెంటనే పరిష్కారం చేయాలని డిమాండ్ చేస్తోంది.

అలాగే లింగంపల్లి రైల్వే స్టేషన్ సమీపంలో చెత్త కుప్పలు పేరుకుపోవడం వల్ల స్థానికులు దుర్వాసనతో ఇబ్బంది పడుతున్నారు. దీంతో పాటు దోమలు పెరిగి అనేక ఆరోగ్య సమస్యలు తలెత్తుతున్నాయి. ఈ పరిస్థితిని జి హెచ్ ఎం సి అధికారులు వెంటనే సీరియస్‌గా తీసుకుని ప్రాంతాన్ని శుభ్రం చేయాలని జనసేన డిమాండ్ చేస్తోంది. ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి జనసేన నాయకులు ఉలిసి శ్రీనివాసరావు రాహుల్ రామాంజనేయులు సాయి వెంకట్రావు అడ్డాల భూలోకరావు సురేష్ మరియు జన సైనికులు పాల్గొనడం జరిగింది.

# చల్లా లక్ష్మికాంత్ శ్రతి దంపతుల పెళ్లిరోజు సందర్భంగా గో సేవ

### రామ్ గోపాల్ గోశాల నందు వాసవి వనితా క్లబ్ ఆధ్వర్యంలో ఆవులకు ఆహారం పంపిణీ



నీలగిరి వార్త, సూర్యాపేట:-

సూర్యాపేట జిల్లా ఆర్యవైశ్య సంఘం కోశాధికారి, వాసవి క్లబ్ ఐపిసి కో ఆర్డినేటర్ చల్లా లక్ష్మికాంత్ శ్రతి దంపతుల వివాహ వార్షికోత్సవం సందర్భంగా వాసవి వనితా క్లబ్ ప్రెసిడెంట్ మిట్టపల్లి శ్రీదేవి, గోసేవ డిస్ట్రిక్ట్ ఇంఛార్జ్ మిట్టపల్లి రమేష్ ఆధ్వర్యంలో కాదరాబాద్ సమీపంలోని శ్రీ రామ్ గోపాల్ గోశాల నందు గోవులకు కూరగాయలు, అరటిపండ్లు, ఆకుకూరలు , అటుకులు అందజేశారు. ఈ కార్యక్రమంలో మిట్టపల్లి రమేష్ శ్రీదేవి దంపతులు మాట్లాడుతూ సూర్యాపేట జిల్లా ఆర్యవైశ్య సంఘం కోశాధికారి , వ్యాపారవేత్త చల్లా లక్ష్మికాంత్ శ్రతి దంపతుల వివాహ వార్షికోత్సవం సందర్భంగా గోశాల నందు ఆవులకు ఆహారం అందజేయడం సంతోషంగా వుందని వారు అన్నారు. చల్లా లక్ష్మికాంత్ శ్రతి దంపతులకు వాసవి కన్యకా పరమేశ్వరి మాత ఆశీస్సులు లభించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గుడుగుంట్ల లక్ష్మి, పాలవరపు భవాని, బజ్జూరి శ్రీనివాస్, జూలకంటి నాగరాజు పాల్గొన్నారు.

# ఎంపీడీవో కార్యాలయం ముందు ధర్నాను జయప్రదం చెయ్యాలి



నీలగిరి వార్త గరిడేపల్లి:

గ్రామ పంచాయతీ వర్కర్స్ సమస్య ల పరిష్కారం కొరకు మార్చి7 వ తేదీన తెలంగాణ రాష్ట వ్యాప్తంగా యమ్. పి. డి. ఓ కార్యాలయాల ముందు గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో ఏర్పాటు తల పెట్టిన ధర్నా ను గ్రామ పంచాయితీ కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని విజయ వంతం చెయ్యాలని సీఐటీయూ జిల్లా నాయకులు యస్ కె యాకుబ్ కోరారు బుధవారం మండల కేంద్రం లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశం లో ఆయన పాల్గొని మాట్లడుతూ రాష్ట్రంలో గ్రామపంచాయతీ ఉద్యోగ కార్మికులకు వేతనాలు చెల్లింపులో తీవ్ర జాప్యం జరుగుతున్నదని రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ ఉద్యోగుల వలె ప్రతినెల వేతనాలు చెల్లింపులు చేస్తామని ప్రకటించినప్పటికీ అది అమలు కాలేదు ఇప్పటివరకు ఎన్ని నెలల బకాయి వేతనాలు ఉన్నాయో ప్రతి పంచాయతీల వారీగా వివరాలు సేకరించి ఈనెల ఏడవ తేదీన రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి ఎంపీడీవో కార్యాలయం ముందు ధర్నాల నిర్వహించి ఎంపీడీవో కు వినతి పత్రం సమర్పించాలని వెంటనే చెల్లింపులు చేయాలని హామీ తీసుకునే విధంగా ధర్నా నిర్వహించాలని కావున గ్రామ పంచాయితీ కార్మిక ఉద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చెయ్యాలని కోరారు

# 32 మంది అనాథలను తన పిల్లలుగా పోషిస్తున్న గొప్ప మానవతా మూర్తి డా. పద్మ లతారెడ్డి


శేరిలింగంపల్లి నీలగిరి వార్త

ఈనాటి ఈ కలియుగంలో తన సొంత పిల్లలని చూసుకోవడానికి పోషించడానికి నానా కష్టాలు పడుతున్నటువంటి ఈ రోజుల్లో కరోనా టైం లో అనాథలు అయినటువంటి 32 మంది పిల్లలని తన సొంత పిల్లల కంటే ఎక్కువగా తన అక్కున చేర్చుకుని మంచి ప్రైవేటు స్కూల్లో విద్యాభ్యాసాలు చదువుకునే విధంగా వారిని స్కూలు పంపుతూ వారి పూర్తి సంరక్షణ తానే తలై వారిని పోషిస్తున్నటువంటి గొప్ప మానవతావాది జీడిమెట్ల కు చెందిన సరస్వతి పౌండేషన్ చైర్మన్ డా. కె పద్మ లతా రెడ్డి అలాగే ఈ సంస్థకి ఇంతవరకు ఎలాంటి డోనర్స్ సహాయ సహకారాలు లేకుండా తాను సొంతంగా కష్టపడుతున్నటువంటి జీవితంలోనే 32 మంది పిల్లల్ని పోషిస్తూ వారికి చక్కటి పౌష్టికాహారములను అందిస్తూ వసతిని అందిస్తూ చక్కటి ప్రవేట్ స్కూల్ విద్యాభ్యాసం అందిస్తూ తన సొంత పిల్లల కంటే ఎక్కువగా చూసుకుంటూ ఆ పిల్లలే తనకు ప్రాణమై వారి కోసం నిరంతరం కష్టపడుతున్నటువంటి మానవతావాది ఈ గొప్ప మనిషి కాబట్టి ఇలాంటి వ్యక్తులను మరవకుండా వీరిని అందరూ ఆదర్శంగా తీసుకొని ఉమెన్స్ డే రోజు గౌరవించాలి అని మరో సంఘ సేవా కార్యకర్త డా. చక్రవర్తి అన్నారు.

ఎందుకంటే ఇలాంటి వ్యక్తులు ఈ కలియుగంలో ఆరుదు కాబట్టి ఉమెన్స్ డే వంటి ప్రాముఖ్యత కలిగినటువంటి రోజున సభ్య సమాజంలో అందరి సమక్షంలో వీరిని వీరిని సత్కరించుకుంటే ఇంకా 32 మంది పిల్లలు కాదు ఇంకా వెయ్యి మంది పిల్లల్ని అక్కున చేర్చుకునే సంరక్షించుకునే మానవతావాదులు పుట్టుకొస్తారు మన భారతదేశంలో ఎందుకంటే నేను ఎందుకు ఇంత నిక్కచ్చిగా చెబుతున్నానంటే నేను అతి సమీపాన పద్ధతి చూశాను ఒక ఆహార విషయంలో అయితేనేమి ఒక క్రమశిక్షణ విషయంలో అయితేనేమి ఒక చదువు సంధుల విషయంలో నైతేనేమి ఒక డ్రెస్ కోడ్ విషయములో అయితే నేమి ఏ విషయంలో ఎంచుకున్న ఈ సంస్థలో ఉన్నటువంటి 32 మంది పిల్లలు తన సొంత పిల్లల కంటే ఎక్కువగా చూసుకుని అటువంటి ఏకైక వ్యక్తి ఏకైక సంస్థ నాకు తెలిసి విరే , కాబట్టి ఇలాంటివారిని ఉమెన్స్ డే రోజు గౌరవించుకోవడం మనమందరికి గర్వించదగ్గ విషయం ఈ యొక్క నా యొక్క విన్నపమును ప్రతి ఒక్కరూ చూసి విని మరి వారిని మీరు చేస్తునటువంటి ఉమెన్స్ డే ప్రోగ్రాంకి ఆహ్వానించి వారిని అందరూ ఆదర్శంగా తీసుకుంటారని మనస్ఫూర్తిగా మీకు విన్నవిస్తున్నాను అన ప్రొద్దటూరు కి చెందిన మరో సామాజిక వెత్త కోరుతున్నారు. మీరే ఆలోచించండి అని అన్నారు. ఇలాంటివారిని సత్కరించుకోవడం ప్రోత్సహించుకోవడం వలన సమాజంలో మరింత మంది మానవతా వదలని బయటికి తీయొచ్చు అలా తీయడం వల్ల ఇంకో వెయ్యి మంది అనాథ పిల్లలకి చక్కటి తల్లిని ఇవ్వగలుగుతాం అని డా. చక్రవర్తి అన్నారు. అలాంటి తల్లులు ఎంతోమంది ఉన్నారు అంతెందుకు మన ఈ సమాజంలో చాలా మందిఉన్నారు. ఎంతోమంది గొప్ప సమాజ సేవ గుణం కలిగినటువంటి అమృత స్త్రీమూర్తులు ఉన్నారు మీరందరూ అందరికి ఆదర్శంగా నిలుస్తున్నందుకు ధన్యవాదాలు అని తెలిపారు. నా తాపత్రయం నా ఆశయం ఒక్కటే అందరం బాగుండాలి అందులో మనం ఉండాలి అలా జరగాలంటే ముఖ్యంగా పిల్లల్ని తీసుకోవాలి ఆ తర్వాత వృద్ధులని కాబట్టి ఈనాటి మనోవేదన పిల్లలని సంరక్షించడం మన అందరి బాధ్యత తల్లిదండ్రులను కోల్పోయినటువంటి వారిని ఆదుకోవాలని నాకోరిక అని డా. చక్రవర్తి అన్నారు. ఎవరైనా ఇంకా వివరాల కోసం 91 95020 66026 ఈ నెంబర్ ను సంప్రదించ వచ్చు. అని తెలిపారు.



# ఎన్నేపల్లి నందు తోట్ల ఎల్లమ్మ తల్లి సహిత పరశురామ నాగప్రతిష్ట మహోత్సవం






నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి

వికారాబాద్ పట్టణంలోని ఎన్నేపల్లిలో తోట్ల ఎల్లమ్మ తల్లి సహిత పరశురామ నాగ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమం ఈనెల 7వ తేదీ నుండి 9వ తేదీ ఆదివారం వరకు నిర్వహించడం జరుగుతుందని ఆలయ పున: నిర్మాణ కర్త, కాంగ్రెస్ కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు జే. రత్నారెడ్డి బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. 7వ తేదిన ఉదయం 8 గంటలకు గోపూజ, ధ్వజారోహణం, 9 గంటలకు మంటప ప్రవేశం, అఖండ దీపారాధన తో పాటు మధ్యాహ్నం తీర్థ ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది. సాయంత్రం ఏడు గంటలకు గీతా వాహిని బృందం వికారాబాద్ వారిచే గీతా పారాయణం, లలితా సహస్రనామ పారాయణం ఉంటుంది. 8వ తేదీన 8:30 గంటలకు ఆవాహిక పూజ నవగ్రహ ఆవాహనం, హెూమం, వాస్తు ప్రతిష్ట, హెూమాలు, సామూహిక హెూమాలు జరుగుతాయి. మధ్యాహ్నం రెండు గంటలకు హారతి, తీర్థ ప్రసాద వితరణ. చివరి రోజు 9వ తేదీ ఆదివారం ఉదయం ఆవాహిత పూజ, పిండి కాన్యాసం, విగ్రహాల మందిర ప్రదక్షణ ఉంటుంది. ఉదయం 1053 నిమిషాలకు యంత్ర ప్రతిష్టా విగ్రహ ప్రతిష్ట ప్రాణ ప్రతిష్ట బలిపూర్ణాహుతి నైవేద్యం హారతి తీర్థ ప్రసాద వితరణ జరుగును. ప్రతినిత్యం సాయంకాలం 6:30 గంటల నుండి ఏడు గంటల వరకు సాయంకాల పూజ హారతి మంత్రపుష్పం జరుగును. అంతేగాక ప్రతిరోజు భజన కార్యక్రమం, ఆధ్యాత్మిక ప్రవచనాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్, చేవెళ్ల ఎంపీ విశ్వేశ్వర్ రెడ్డి, ఎమ్మెల్సీ మహేందర్ రెడ్డి,రంగారెడ్డి జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ కాసాని జ్ఞానేశ్వర్, జిల్లాలోని ప్రజా ప్రతినిధులు, పలు వురు ప్రముఖులు పాల్గొం టారు. కావున ఈ మహెూత్తర కార్యక్రమంలో ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని దిగ్విజయం చేయాలని కోరారు.

# పేద ప్రజలకు ప్రాథమిక చికిత్స చేసే అనుమతి కల్పించండి

### టి ఆర్ పి ఎస్ రాష్ట్ర అధక్షులు డా. వెంకట్‌రెడ్డి

శేరిలింగంపల్లి నీలగిరి వార్త

డి ఎం హెచ్ ఓ కాన్ఫరెన్స్ హాల్లో డిఎంహెచ్వో , డిప్యూటీ డిఎమ్ అండ్ హెచ్ వాళ్ళ సమావేశంలో టి ఆర్.పి.ఎస్. రాష్ట్ర అధ్యక్షులు డా వెంకట్ రెడ్డి మాట్లాడుతూ పేదలకు, వృద్ధులకు, ప్రజలకు, రోగస్తులకు,ప్రాథమిక చికిత్స మీరు చెయ్యరు- మమ్ములను చెయ్యనీయలేరా..? వాడ వాడ బస్తి బస్తీలో, ఇంటింటికి తిరిగి, తక్కువ ధరలకు మీరిచ్చిన శిక్షణ అనుభవముతోటే, ప్రాథమిక చికిత్స చేస్తున్న మాలాంటి పేదలపైన మీరు కక్ష సాధింపు చర్యలు మానుకోవాలని,

కార్పొరేట్ వైద్యం పైన కార్పొరేట్ హాస్పిటల్లో పైన, నాన్ని తెలియని వైద్యం ప్రజలకు ఇచ్చుకుంటూ, ఇష్టానుసారంగా బిల్లులు వసూలు చేస్తున్న కార్పొరేట్ హాస్పిటల్స్‌ల పైన చర్యలు తీసుకోండి!

రంగారెడ్డి జిల్లాలోనే కాకుండా రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఆర్ఎంపి పిఎంపి సోదర సోదరీమణులందరూ వైద్యశాఖ ఇచ్చిన జీవో ప్రకారము వద్దు మీరి వైద్యం చేయకుండా, పరిమితి మించి వైద్యం చేయకుండా, మీమీ పరిధిలోనే వైద్యం చేయాలని డి ఎం హెచ్ ఓ అన్నారు!

రంగారెడ్డి జిల్లాలో సుమారుగా 4000 మంది ఆర్ఎంపి పిఎంపీలు ఉన్నారు కదా... అందులో పరిమితి మించి, అద్దు మీరు వైద్యం చేస్తే ఎవరైనా నాయకులు వారి పేర్లు,



వివరాలు మా వైద్య సిబ్బందికి తెలియజేస్తే కచ్చితంగా కఠిన చర్య తీసుకుంటామని డిఎంహెచ్వో అన్నారు. దయచేసి సంఘం నియమ నిబంధనలను పాటించుకుంటూ, క్రమ శిక్షణతో, పరిమితి లోబడే పనిచేయాలని డాక్టర్ ఎస్విఆర్ అన్నారు. సమావేశంలో సుదీర్ఘంగా వైద్య సేవలు ఏ విధంగా చేయాలను తెలియజేసిన డా. వెంకటేశ్వర్లు కి సంఘం తరపున శాలువాతో సన్మానం చేయడం జరిగింది. ఈ సమావేశానికి సుమారుగా టి ఆర్ పి ఎస్. సంఘం గ్రామీణ వైద్యులు వందకు పైగా హాజరైనారు.. ప్రభావతి, రాధిక, సునీత, నందిని మరియు.. డాక్టర్ జాఫర్, మౌలాలి, బాబురావు, డాక్టర్ ఖాన్, డా. శివశంకర్, డా. సదానందం, హరిబాబు హాజరైనారు.

# విద్యాభివృద్ధి కోసం సువెన్ ఫార్మా సేవలు అభినందనీయం







### సూర్యాపేట జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ ఐపిఎస్

నీలగిరి వార్త, సూర్యాపేట:-

విద్యాభివృద్ధి కోసం సువెన్ ఫార్మాస్యూటికల్స్ చేసే సామాజిక సేవ కార్యక్రమాలు అభినందనీయమని సూర్యాపేట జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ ఐపిఎస్ అన్నారు. బుధవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని జిల్లా పోలీస్ కార్యాలయంలో సువెన్ ఫార్మా కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ (సి ఎస్ ఆర్ )లో భాగంగా అక్షర ఫౌండేషన్ ద్వారా సువెన్ ఫార్మా పరిసర ప్రాంత విద్యార్థులకు చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఎస్పీ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. సువెన్ ఫార్మా కంపెనీ ఎన్నో మెడికల్ క్యాంపులు, మంచినీటి సౌకర్యాలను కల్పించిందని వివరించారు. విద్యను అభ్యసిస్తున్న పేద విద్యార్థులపై ఆర్థిక భారం పడవద్దు అనే ఉద్దేశంతో, పేద విద్యార్థులు ఎక్కువగా చదువుకోవాలని సదాశయంతో సామాజిక సేవ కార్యక్రమాల్లో భాగంగా చెక్కుల పంపిణీ చేపట్టడం హర్షనీయమని అన్నారు. సూర్యాపేట లో షీ టీం, భరోసా సెంటర్‌ను సువెన్ ఫార్మా ఏర్పాటు చేసిందని ఎస్పీ గుర్తు చేశారు. సామాజిక సేవా కార్యక్రమాలు చేపడుతున్న సువెన్ ఫార్మా మరిన్ని ప్రజాహిత కార్యక్రమాలు కూడా చేపట్టడానికి తమ వంతు సహకారం అందిస్తామన్నారు. సువెన్ ఫార్మా అసోసియేట్ వైస్ ప్రెసిడెంట్ రమేష్ బాబు మాట్లాడుతూ సూర్యాపేట పురపాలక సంఘ పరిధిలోని ఉన్నత పాఠశాలలో జాన్యా ఫౌండేషన్ ల్యాబ్ ఇన్ బాక్స్ ద్వారా మ్యాథమెటిక్స్, కెమిస్ట్రీ, ఫిజిక్స్ తదితర విభాగాలలో ప్రయోగాల ద్వారా శాస్త్రీయ విద్యా విధానాన్ని సువెన్ ఫార్మా ఆధ్వర్యంలో అందిస్తున్నామని వివరించారు. అగస్త్య ఫౌండేషన్ ద్వారా మొబైల్ సైన్స్ ల్యాబ్ తో పాఠాలను ప్రయోగాత్మకంగా ఉన్నత పాఠశాలలో సైన్స్ పట్ల విద్యార్థుల ఆసక్తిని పెంపొందించే విధంగా ప్రయోగాల ద్వారా వివరిస్తూ భవిష్యత్తులో సైన్స్ పై విద్యార్థులు పట్టు సాధించేలా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని వెల్లడించారు. మూఢనమ్మకాల పట్ల విద్యార్థులలో చైతన్యం కలిగిస్తున్నామని, శాస్త్రీయ భావనలు పెంపొందించడానికి పలు రకాల కార్యక్రమాలు చేపడుతున్నామని చెప్పారు. సువెన్ ఫార్మా పరిసర ప్రాంతాలలో పేద గిరిజన విద్యార్థులలో డ్రాపౌట్స్ ను తగ్గించి ఉన్నత విద్యను అందించాలని ఉద్దేశంతో పాఠశాల విద్యార్థులకు నగదు పారితోషికంతో పాటు బూట్లు, టైలు, బెల్టులు, బ్యాగులు, నోటు పుస్తకాలు అందజేస్తున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో సూర్యాపేట జిల్లా అదనపు ఎస్పి మేక నాగేశ్వరరావు, అక్షర ఫౌండేషన్ వ్యవస్థాపకులు యాస రామ కుమార్ రెడ్డి, సువెన్ సీనియర్ మేనేజర్ వెంకట రమణ, డిప్యూటీ మేనేజర్ సైదులు, ఫెసిలిటీ మేనేజర్ జీవన్ నాయక్, మహేష్, వివిధ ప్రైవేట్ పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# మౌనిక న్యూ మాంటిస్సోరి పాఠశాలలో ఘనంగా స్వపరిపాలన దినోత్సవం



నీలగిరి వార్త పాలకీడు

పాలకీడు మండల కేంద్రంలో ఉన్నటువంటి మౌనిక న్యూ మాంటిస్సోరి పాఠశాలలో బుధవారం రోజున స్వపరిపాలన దినోత్సవ సందర్భంగా విద్యార్థి, విద్యార్థులు ఒకరోజు పాటు ప్రధానోపాధ్యాయులు గా ప్రణయ్ తేజ్ , ఎంఈఓగా శ్రీశాంత్, డీఈవో గా వర్షిని, కలెక్టర్ గా ఐశ్వర్య, జాయింట్ కలెక్టర్‌గా గౌతం, డిప్యూటీ డీఈవోగా స్రవంతి, ఎడ్యుకేషన్ మినిస్టర్ గా చరణ్, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులుగా పాత్ర నిర్వహించి విద్యార్థులు తన అనుభవాలను పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఆదిమల్ల గోపి, ఉపాధ్యాయులు శైలజ ప్రతాప్, నారాయణమ్మ, శ్రీలత, వనిత, శిరీష, సౌజన్య, మమత, మరియు విద్యార్థిని విద్యార్థులు, నాన్ టీచింగ్ పాల్గొన్నారు.

# ఘనంగా జిల్లా ఫాస్టర్స్ అసోసియేషన్ అధ్యక్షులు దుర్గం ప్రభాకర్ జన్మదిన వేడుకలు



నీలగిరి వార్త, సూర్యాపేట:-

సూర్యాపేట జిల్లా ఫాస్టర్స్ పిలోషిప్ అధ్యక్షులు బిషప్ దుర్గం ప్రభాకర్ జన్మదిన వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా వ్యాప్తంగా వివిధ చర్చిలకు చెందిన ఫాస్టర్లు, క్రైస్తవ భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని దుర్గం ప్రభాకర్ తో కేక్ కట్ చేయించి శాలువా, పూలమాలలతో సన్మానించి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా బిషప్ దుర్గం ప్రభాకర్ తన పుట్టిన రోజును పురస్కరించుకొని మతస్థులపై జరుగుతున్న దాడులను నివారించేందుకు భారతీయ క్రైస్తవ సమితిని ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించారు. దేశంలో ఇటీవల కాలంలో మణిపూర్, కర్ణాటక రాష్ట్రాల్లో అధికంగా క్రైస్తవ మతస్తులపై దాడులు జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఏ మతస్థులపై కూడా దాడులు చేయవద్దని ఇటీవల రంగరాజన్ పై జరిగిన దాడిని కూడా తాము ఖండించామన్నారు. మతస్థులు ఎవరైనా పరాయి మతాలను గౌరవించాలి తప్ప దాడులు చేసుకోవద్దని ఏ మతస్థులపైన దాడులు చేసిన ఊరుకునేది లేదన్నారు. దేశంలోని 29 రాష్ట్రాలకు చెందిన ప్రతినిధులతో కలసి త్వరలో భారత క్రైస్తవ సమితి కార్యాచరణ రూపొందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో చార్లెట్ హెూమ్ నిర్వాహకులు జాటోతు డేవిడ్ రాజు, గుగులోతు బాలాజీనాయక్, ధరావత్ శ్యాంసన్, లింగానాయక్, శ్యాంసన్ నాయక్, బానోతు సుధాకర్, ప్రేమ్ సాగర్ తదితరులు ఉన్నారు.

# జాతీయ సదస్సులో ప్రసంగించనున్న పంబాల పర్వతాలు



దేవరకొండ నీలగిరి వార్త

భారత సాంస్కృతిక మంత్రిత్వశాఖ వారు ఈ నెల 12, 13, 14, తేదీలలో ఆంధ్రపదేశ్ రాష్ట్రం కుప్పం ద్రవిడియన్ విశ్వవిద్యా లయంలో "దక్షిణ భారతదేశంలోని జానపద మరియు గిరిజన సంఘాల సాంప్రదాయ వ్రాతప్రతులు" అనే అంశంపై నిర్వహిం చబోయే జాతీయ సదస్సులో హైద్రాబాద్ విశ్వవిద్యాలయం నుంచి పంబాల పర్వతాలు ఈ సదస్సులో పాల్గొని "గిరిజన తాళపత్ర గ్రంథాలను సంరక్షించడం - సాంస్కృతిక, చారిత్రక మనుగడ, ఆవశ్యకత" అనే అంశంపై ఆయన ప్రసంగిస్తారు. దక్షిణ భారతంలో జాతీయ భాషను తప్పని సరి అమలు చేయాలని కేంద్ర ప్రభుత్వం చూస్తున్న ప్రస్తుత తరుణంలో జరుగుతున్న ఈ సదస్సులో పర్వతాలు ప్రసంగించబోయే ఈ అంశం దక్షిణ భారత జానపద తెగల నుండి నేటి తరానికి అందుతున్న చరిత్ర సంస్కృతి ప్రాముఖ్య వాటిని కాపాడుకోవాల్సిన ఆవశ్యకత గురించి చర్చించడం విశిష్టతను సంతరించుకోబోతుంది. ఈ సందర్భంగా హైద్రాబాద్ విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ఆచార్య బి.జే.రావు, తెలుగుశాఖ అధ్యక్షులు ఆచార్య. పిల్లలమర్రి రాములు, పరిశోధన పర్యవేక్షకులు ఆచార్య దార్ల వెంకటేశ్వరరావు పర్వతాలు ను అభినందించారు.

## షీ టీమ్స్, సైబర్ నేరాలపై అవగాహన



నీలగిరి వార్త గరిడేపల్లి..

గరిడేపల్లి పి యస్ పరిధిలో బుధవారం రోజున ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ ఐపిఎస్ ఆదేశాల మేరకు గరిడేపల్లి యస్ .ఐ . యస్.నరేష్. మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ పాఠశాల లో షీ టీమ్స్, సైబర్ నేరాలపైన, గంజాయి, డ్రగ్స్ మత్తుమందులపై, రోడ్డు ప్రమాదాలపై పోలీసు కళాభృందంతో విద్యార్థినిలకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగినది. మహిళా హెడ్ కానిస్టేబుల్ సైదమ్మ మాట్లాడుతు జిల్లా ఎస్పి. సన్ ప్రీత్ సింగ్ ఐపిఎస్ గారి అధ్వర్యంలో షీ టీమ్స్, సైబర్ నేరాలపై, గంజాయి డ్రగ్స్ మత్తు మందులు,గుట్కాపై పటిష్టంగా పనిచేస్తున్నామని తెలిపారు. సైబర్ మోసగాళ్ళ వల్ల మోసాలకు గురి కావద్దు, బ్యాంక్ ఖాతా,ఎం టి యమ్ కార్డ్ వివరాలు ఓ టీ పి వివరాలు ఇతరులకు తెలపవద్దు, ఇతరులు ఆశ చూపితే వాటికి ఆకర్షితులు కావొద్దు. మెసేజ్ లలో వచ్చే బ్లూ లింక్ అనుసరించి వ్యక్తిగత వివరాలు నమోదు చేయవద్దు అని కోరినారు. సైబర్ మోసాలపై 1930 టోల్ ఫ్రీ నంబర్ కు పిర్యాదు చేయాలని అన్నారు. అలాగే రోడ్డు నియమ నిబంధనలు తెలుసుకోవాలని అతివేగం ప్రయాణించవద్దు అనివేధింపులపై 100కు సమాచారం ఇవ్వాలని తె లిపినారు. వ్యక్తిగత సమాచారం, బ్యాంకు వివరాలు, ఏటీఎం పిన్ నెంబర్లు, సోషల్ మీడియాలో బహిర్గతం చేయొద్దన్నారు. వ్యక్తిగత ఫోటోలను డీపీ లుగా పెట్టుకోవద్దని చెప్పారు.మొబైల్ యాప్ లలో వచ్చేటువంటి అనవసరమైన బ్లూ లింకులను క్లిక్ చెయ్యొద్దు అని తెలిపారు. యువత చెడు వ్యసనాల బారిన పడొద్దు అన్నారు. అనంతరం పోలీసు కళబృందం వారు చక్కటి సాంస్కృతిక, పాటలతో విద్యార్థినిలకు, అవగాహన కల్పించారు ఈ కార్యక్రమం నందు కె జి బి వి.యస్ ఒ . శైలజ ,మహిళా కానిస్టేబుల్ రఫీయ బేగం, పోలీస్ సిబ్బంది నాగేష్, ప్రశాంత్ , గోపీ,రాము,అవినాష్, కళాబృందం ఇంచార్జ్ యల్లయ్య, గోపయ్య, క్రిష్ణ, నాగార్జున, చారి, మరియు ఉపాధ్యాయునిలు పాల్గొన్నారు.

## మూగ చెవిటి పాఠశాలలో చిరంజీవి వైష్ణవి పుట్టినరోజు వేడుకలు

**లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మూగ చెవిటి విద్యార్థులకు అల్పాహారం**

**పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు పెన్నులు పెన్సిళ్లు అందజేత**



దేవరకొండ నీలగిరి వార్త

లక్ష్యాలను చేరుకోవడం కోసం అంగవైకల్యం అడ్డు కాకూడదని వైకల్యాలను అధిగమించి అందరితో సమానంగా పోటీ పడాలని లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ వస్కుల సత్యనారాయణ అన్నారు. పట్టణానికి చెందిన మాజీ లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ చీదేళ్ళ వెంకటేశ్వర్లు శ్రీదేవిలా ప్రధమ కుమార్తె చిరంజీవి వైష్ణవి పుట్టినరోజు పురస్కరించుకొని కొండమల్లేపల్లి మండలంలోని మూగ చెవిటి పాఠశాల విద్యార్థులకు బుధవారం సాయంకాలం అల్పాహారాన్ని అందించారు. ఈ సందర్భంగా ప్రెసిడెంట్ వస్కుల సత్యనారాయణ మాట్లాడుతూ చిరంజీవి వైష్ణవి కి శుభాకాంక్షలు తెలియజేసి తల్లిదండ్రులను సైతం అభినందించారు. ప్రస్తుతం పుట్టినరోజు నాలుగు గోడల మధ్య ఖర్చులతో కేకులతో డీజే లతో జరుపుకోవాలని మంచి ఉద్దేశంతో విద్యార్థుల మధ్య జరుపుకోవడం నిజంగా సంతోషం దాయకమని తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాలలో పదవ తరగతి విద్య అభ్యసిస్తున్న ఐదుగురికి పరీక్ష ప్యాడ్లు పెన్నులు పెన్సిళ్లు చాకుమర్లు లబ్బర్లు అందించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి సముద్రాల ప్రభాకర్ జయ ,కోశాధికారి చిలుకూరి నిరంజన్ ఫాస్ట్ ప్రెసిడెంట్ వనం శ్రీనివాస్ చీదేళ్ల వెంకటేశ్వర్లు శ్రీదేవి సముద్రాల రేణుక కర్నాటి రాజ్యలక్ష్మి సంతోష్ పాఠశాల ఉపాధ్యాయులు సురేష్, తదితరులు పాల్గొన్నారు.

## "ఎమ్మార్పీఎస్ నడిగూడెం మాజీ మండల అధ్యక్షులు దున్న రాజును పరామర్శించిన ఎమ్మార్పీఎస్%డ% ఎం.ఎస్.పి. జిల్లానాయకులు




మునగాల ప్రతినిధి (పాత కోట్ల నాగరాజు) నీలగిరివార్త:

మునగాల: నడిగూడెం మండల కేంద్రానికి చెందిన ఎమ్మార్పీఎస్ మాజీ మండల అధ్యక్షులు దున్నరాజు మాదిగను, పరామర్శించిన ఎమ్మార్పీఎస్ %డ% ఎం.ఎస్.పి.జిల్లాప్రధాన కార్యదర్శులు కొత్తపల్లి అంజయ్య మాదిగ, పాతకోట్ల నాగరాజు మాదిగ,ఎం.ఎస్.పి. మునగాల మండల అధ్యక్షులు లంజపల్లి శ్రీను మాదిగ, నడిగూడెం మండలం విహెచ్పిఎస్ నడిగూడెం మండల అధ్యక్షులు నూకపంగు గురవయ్య మాదిగ,లు దున్న రాజు మాదిగ, కు ఇటీవల కాలంలో బైక్ స్కిడ్ ఆక్సిడెంట్ అయింది, ప్రస్తుతం ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న సంగతి తెలుసుకొని వారిని నివాసానికి వెళ్లి పరామర్శించడం జరిగింది.

## ముదిగొండ - వల్లబి రోడ్డుకు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క శంకుస్థాపన

ముదిగొండ నీలగిరి వార్త మార్చి 5.



ముదిగొండ: రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు గురువారం ముదిగొండ మండల కేంద్రాన్ని సందర్శించనున్నారు. ఈ సందర్భంగా రూ.18 కోట్ల వ్యయంతో నిర్మించనున్న ముదిగొండ - వల్లబి రోడ్డుకు శంకుస్థాపన చేయనున్నారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని, పర్యటనను విజయవంతం చేయాలని మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొమ్మినేని రమేష్ బాబు కోరారు. అలాగే, పర్యటన సజావుగా కొనసాగేందుకు అన్ని విభాగాల కాంగ్రెస్ నాయకులు సమన్వయం చేసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# రైతు మిత్ర ఆగ్రోస్ ఫెర్టిలైజర్ మందుల షాపును సీజ్ చేసిన జిల్లా కలెక్టర్

**-రైతులకు అధిక ధరలకు విక్రయిస్తే చర్యలు తప్పవు జిల్లా కలెక్టర్.**

**-ప్రభుత్వ అధికారులు సమయపాలన పాటించాలి పాఠశాలను ఆదర్శ పాఠశాలగా చేయాలి.**

**-ఉపాధి హామీ కూలీలకు మౌలిక వసతులు కల్పించాలని ఉపాధి హామీ అధికారులకు సూచించారు.**

మద్దిరాల నీలగిరి వార్త మార్చి 6



సూర్యాపేట జిల్లా తుంగతుర్తి నియోజకవర్గం మద్దిరాల మండలంలో జిల్లా కలెక్టర్ పర్యటించడం జరిగినది మండల కేంద్రంలో బుధవారం జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్ విస్తృతంగా పర్యటించారు ముందుగా మద్దిరాల గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి ప్రీ ఫైనల్ పరీక్షలు రాస్తుండగా విద్యార్థుల పరీక్ష పత్రాలను పరిశీలించారు ప్రధానోపాధ్యాయులు మేడిపల్లి శ్రీనివాసును పాఠశాలలో ఉపాధ్యాయులు అందరూ హాజరయ్యారా? అని తెలుసుకొని రికార్డులను పరిశీలించారు అనంతరం ఎంఈఓ కాట్ల రవికుమార్ తో మాట్లాడుతూ సరియైన తరగతి గదులు వసతులు ఉన్నాయా? అని అడిగి తెలుసుకున్నారు మండల కేంద్రంలో ఉపాధి హామీ పనులు జరుగుతుండగా ఉపాధి కూలీలతో మాట్లాడి ఉపాధి హామీ పనుల గురించి తెలుసుకొని ఉపాధి కూలీలకు మౌలిక వసతులు కల్పించాలని ఉపాధి హామీ అధికారులకు సూచించారు అనంతరం మండల కేంద్రంలో రైతు మిత్ర ఆగ్రోస్ ఫర్టిలైజర్ షాపులో యూరియా బస్తాలు అధిక ధరలకు విక్రయిస్తున్నారని తెలుసుకొని తనిఖీ చేశారు యూరియా బస్తా ఎంతకు అమ్ముతున్నారని రైతు వెంకన్నను అడగగా 300 రూపాయలకు అని చెప్పగా యూరియా బస్తా అమ్మ తుండగా బిల్లు పట్టి తో సహా చూసి స్టాకును పరిశీలించి స్టాకులో తేడా ఉండడంతో రైతు మిత్ర ఆగ్రోస్ ఎరువుల మందుల షాపును సీజ్ చేస్తున్నట్లు మండల వ్యవసాయ అధికారి అనిషా రూహికి ఆదేశించారు అదేవిధంగా మండల కేంద్రంలో నిర్మిస్తున్న మోడల్ హౌస్ ను మోడల్ త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు తర్వాత మండల పరిధిలోని కుకడంలో పౌల్ట్రీ ఫార్మ్ పశువుల పాక నిర్మాణాలను పరిశీలించారు ముకుందాపురంలో హార్టికల్చర్ ద్వారా ఎనిమిది ఎకరాల మామిడి తోటను పరిశీలించి ఆర్టికల్చర్ ను రైతులు ప్రోత్సహించే విధంగా రైతులను సబ్సిడీతో వస్తున్న డ్రిప్పును అందించాలని అధికారులకు సూచించారు ఈ సందర్భంగా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్ మాట్లాడుతూ ఎవరైనా రైతులు పశువుల పాకలు మామిడి తోటలు నిమ్మ తోటలు పామాయిల్ తోటలు వేసుకునే వారు ఉంటే వెంటనే మంజూరు చేయాలని ఆర్టికల్చర్ ను ప్రోత్సహించాలని తోటలలో అంతర్ పంటలు కూడా వేసుకోవచ్చు అని తెలిపారు ఈ కార్యక్రమంలో మండల స్పెషల్ ఆఫీసర్ బి నాగయ్య ఎంపీడీవో సత్యనారాయణరెడ్డి తహసిల్దార్ అమీన్ సింగ్ ఎంఈఓ కాట్ల రవికుమార్ ఎం పి ఓ వెంకన్న చారి అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## ఆడిట్ రిపోర్టులు పరిశీలించాకే ఫీజులు ఖరారు చేయాలి

**ఎస్.ఎఫ్.ఐ తెలంగాణ టెక్నికల్ రాష్ట్ర కో కన్వీనర్ రామావత్ లక్ష్మణ్ నాయక్**

నీలగిరివార్త, కొండమల్లేపల్లి:



తెలంగాణ రాష్ట్రంలో ప్రైవేటు ఇంజనీరింగ్ కళాశాలలో ఫీజులను పెంచకుండా చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ కోరుతుంది. ఇప్పటికే ప్రతిసంవత్సరం అక్రమంగా బి కేటగిరీ సీట్లను 15 లక్షల నుండి 25 లక్షలకు అమ్ముకుం టున్న ప్రైవేటు ఇంజనీరింగ్ కళాశాలలు, మరో కొత్త ఎత్తుతో మరింత దోపిడీ చేయాలని కుట్రలు చేస్తుందని తెలి పారు. సూమారు 2000కోట్లు ఫీజులు వసూళ్ల కోసం ప్రణాళికలు, రాష్ట్ర ప్రభుత్వం ఫీజు నిర్ణయ కమిటీ వసతులు, లెక్చరర్స్, నిబంధనలు ప్రకారం ఫీజులు నిర్ణయిం చాలి కోరారు. బి కేటగిరీ సీట్లను ఆన్ లైన్ ద్వారా నింపాలి, అక్రమ ఫీజులను నియంత్రణ చేయాలని కోరారు. ప్రైవేటు ఇంజినీరింగ్, బీఎస్సీ అగ్రికల్చర్, ఫార్మసీ తదితర కాలేజీల్లో ఆడిట్ రిపోర్టులు పరిశీలించాకే ఫీజుల పెంపుపై తెలంగాణ ఫీ రెగ్యులేటరీ కమిటీ (టీ ఎఫ్ ఆర్సీ) నిర్ణయం తీసుకోవాలని ఎస్.ఎఫ్.ఐ తెలంగాణ టెక్నికల్ రాష్ట్ర కో కన్వీనర్ రామావత్ లక్ష్మణ్ నాయక్ కోరారు. ఇంజినీరింగ్ కాలేజీల యాజమాన్యాలు గతంలో లక్షల రూపాయలు ఫీజులు పెం చుకొని, కాలేజీల్లో కనీస సదుపాయాలు కూడా కల్పిం చలేదని బుధవారం కొండమల్లేపల్లి మండల కేంద్రంలో ఎస్.ఎఫ్.ఐ పట్టణ కమిటీ సమావేశంలో ఎస్.ఎఫ్.ఐ తెలంగాణ టెక్నికల్ రాష్ట్ర కో కన్వీనర్ రామావత్ లక్ష్మణ్ నాయక్ మాట్లాడుతూ నకిలీ ఆడిట్ రిపోర్ట్స్ సమర్పించి, కొత్త కోర్సులు, జీతాల పెంపు, మౌలిక వసతుల కల్పన తప్పుడు ఆడిట్ లు సమర్పిస్తున్నారన్నారు. ఆయా ఖర్చుల వివరాలు పరిశీలించాకే ఫీజులు పెంచేందుకు అవకాశం ఇవ్వాలని కోరారు. గతంలో కూడా హడావుడిగా విచారణ చేసి, భారీగా ఫీజులు పెంచి, మళ్లీ తగ్గించడంతో కొన్ని కాలేజీల్లో విద్యార్థులను యాజమాన్యాలు వేధించాయన్నారు. బీ కేటగిరీ ప్రవేశాలు కూడా ఆన్లైన్ ద్వారా భర్తీ చేసి, అక్రమ పద్ధతుల్లో డోనేషన్లు తీసుకోకుండా చర్యలు తీసుకోవాలని, ఫీజులను ఏకపక్షంగా పెంచితే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఎస్.ఎఫ్.ఐ పట్టణ కమిటీ నాయకులు ఆడెపు పెద్ద సైదులు, అసం సతీష్ రెడ్డి, చరణ్, రాము తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వంలో రైతులకు రైతుబంధు , రుణమాఫీ, పంటకు నీళ్లు రాలే బికానీ కరువు మాత్రం వచ్చింది

**సాగునీటి మంత్రి ఉత్తమ్ దంపతుల మాటలు బినీటి మీద రాతలేనా**

**తక్షణమే ఎస్ఆర్ఎస్పి నీళ్లు విడుదల చేసి రైతుల పంటలు కాపాడాలి .మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్**

మునగాల ప్రతినిధి (పాతకోట్ల నాగరాజు) నీలగిరివార్త:



మునగాల:ఎస్సారెస్పీ కాల్వకు నీరు విడుదల చేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను నట్టేట ముంచిందని మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ అన్నారు. బుధవారం మండల పరిధిలోని నేలమర్రి గ్రామంలో ఎండిపోయిన పంటలను స్థానిక పార్టీ నాయకులతో కలిసి వారు పరి శీలించారు,ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎన్నికల ముందు మోసపూరిత హామీలతో గద్దెఎక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రైతులను నిలువునా ముంచిందన్నారు. ఒకపక్క మూడు పర్యాయా లుగా రైతుబంధు రాక రైతులు ఇబ్బందులు పడుతుంటే ఎస్సారెస్పీ కాలువలో నీరు ఉన్న వాటిని విడుదల చేయడంలో నిర్లక్ష్యం వహించడంతో వేసిన పంటలు ఎం డిపోతున్నాయన్నారు. వేల రూపాయలు వెచ్చించి వేసిన పంటలు పొట్ట దశకు వచ్చేసరికి నీరు లేక ఎండిపో తున్నాయి అన్నారు. ఎకరాకు 30000 ఖర్చు చేసి వేసిన పంటలకు నీరు లేక ఎండిపోవడంతో రైతులు లబోదిబోమం టున్నారు అని. సాగునీటి మంత్రి ఉత్తమ కుమార్ రెడ్డి దంపతులు మాత్రం ఏమీ పట్టనట్లు వ్యవహరిస్తూ గాలి మోటార్ పై చక్కర్లు కొడుతున్నారని, కోదాడ నియో జకవర్గరైతుల సమస్యలు స్థానిక ఎమ్మెల్యే పద్మావతి కంటికి కనిపించకపోవడం బాధాకరమని వారు ఆవేదన వ్యక్తం చేశారు, తక్షణమే ప్రభుత్వం స్పందించి ఎస్సారెస్పీ కాలువకు నీటిని విడుదల చేసి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు, లేనిపక్షంలో రైతులతో కలిసి రహదారులు దిగ్బం ధం చేస్తామన్నారు. ఈకార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీమండల అధ్యక్షుడు తోగరు రమేష్ మునగాల పిఎసిఎస్ చైర్మన్ కందిబండ సత్యనారాయణ, రైతుసమన్వయ సమితి మాజీ మండల కన్వీనర్ సుంకర అజయ్ కుమార్, మండల కార్యదర్శి ఎలక వెంకటరెడ్డి, టిఆర్ఎస్ పార్టీ నాయకులు పాశం లక్ష్మారెడ్డి, సోమిరెడ్డి, దొంగరి శ్రీనివాస్, నాగిరెడ్డి ,ఉ దుం కృష్ణ ,ఎల్ పి రామయ్య, గడ్డం లింగయ్య, సైదా, గడ్డంలక్ష్మినారాయణ,తదితరులు పాల్గొన్నారు.

## మాదిగ జర్నలిస్టు ఫోరం రాష్ట్ర నాయకులు పడిశాల రఘు జ్ఞాపకార్థ కూడిక



**పడిశాల రఘు చిత్రపటానికి నివాళులర్పించిన ఎమ్మార్పీఎస్ %డ% ఎం.ఎస్.పి. రాష్ట్ర,జిల్లా,మండల నాయకులు"**

మునగాల ప్రతినిధి (పాతకోట్ల నాగరాజు) నీలగిరివార్త:

మునగాల:అంబేద్కర్ కాలనీ లోని వారి స్వగ్రామం నందు పాల్గొని ఘనంగా నివాళులు నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో, ఏపూరి రాజు మాదిగఎమ్మార్పీఎస్ నియోజకవర్గ ఇన్చార్జిఎం. ఎస్.పి.జిల్లా అధికార ప్రతినిధి, ఎం.ఎస్.పి.రాష్ట్రనాయకులు వడ్డేపల్లి కోటేష్ మాదిగ, ఎం.ఎస్.పి.జిల్లాప్రధానకార్యదర్శి కొత్తపల్లి అంజయ్య మాదిగ, ఎం.జె.ఎఫ్. రాష్ట్ర నాయకులు మొలుగూరి గోపి మాదిగ, విహెచ్పిఎస్ రాష్ట్రమహిళ నాయకురాలు రావి స్నేహలత చౌదరి,ఎమ్మార్పీఎస్ జిల్లాప్రధాన కార్యదర్శి పాతకోట్ల నాగరాజు మాదిగ, ఎం.జె.ఎఫ్. కోదాడ నియోజకవర్గ అధ్యక్షులు చెరుకుపల్లి శ్రీకాంత్ ఎం.జె.ఎఫ్.నియోజకవర్గకార్యదర్శి ఏపూరి సునీల్ రత్నాకర్, మాదిగ, ఎం.ఎస్.పి. నడిగూడెం మండల అధ్యక్షులు మిట్టగనుపుల మోషయ్య మాదిగ,ఎమ్మార్పీఎస్ మునగాల మండల అధ్యక్షులు గుడిపాటి కనకయ్య మాదిగ, ఎమ్మార్పీఎస్ చిలుకూరు మండల అధ్యక్షులు మల్లెపంగు సూరి మాదిగ, ఎమ్మార్పీఎస్ నడిగూడెం మండల అధ్యక్షులు మొలుగూరి సైదులు మాదిగ, ఎం.ఎస్.పి. మునగాల మండల అధ్య క్షులు లంజపల్లి శ్రీను మాదిగ, ఎమ్మార్పీఎస్ తెల్లబెల్లి గ్రామ శాఖ అధ్యక్షులు చేకూరి కృష్ణ మాది,ఎమ్మార్పీఎస్ ఆకు పాముల గ్రామశాఖ నాయకులు తాళ్లపాక వీరబాబు, అర్జున్, దావీదు, సైదులు, ఉదయ్, గోపి, నాగేంద్రబాబు, జిల్లేపల్లి నరేష్, దుద్దేల లింగారావు, తదితరులుపాల్గొని చిత్రపటానికి నివాళులర్పించారు.

## బస్సులో పోగొట్టుకున్న ప్రయాణికుడి పర్సును తిరిగి అందించిన డ్రైవర్ కండక్టర్



దేవరకొండ నీలగిరి వార్త

దేవరకొండ ఆర్టీసీ డిపో కండక్టర్, డ్రైవర్లు బస్సులో దొరికిన పర్సును అధికారులకు అప్పగించి తమ నిజాయితీని చాటుకు న్నారు. హైదరాబాద్ నుంచి కొండమల్లేపల్లికి ప్రయాణిస్తున్న ఓ ప్రయాణికుడు తన పర్సును బస్సులో పోగొట్టుకున్నాడు. గమ నించిన కండక్టర్ బుచ్చిరెడ్డి, డ్రైవర్ భోజ్యా జాగ్రత్తగా భద్రపరిచి ఆర్టీసీ అధికారులకు అప్పగించారు. స్టేషన్ మేనేజర్ దీప్ లాల్ విచారణ జరిపి బాధితునికి అప్పగించారు. పర్సులో రూ.14,500 నగదు ఉన్నట్లు బాధితుడు తెలిపాడు. ఆర్టీసీ సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు. డిపో అధికారులు నిజాయితీ చాటుకున్న సిబ్బందికి అభినందనలు తెలిపారు.

## అర్హులైన వారికి ఇందిరమ్మ ఇల్లులు మంజూరుచేయాలి

**వినతిపత్రం అందజేస్తున్న బీసీ సంఘంమండలప్రధానకార్యదర్శి కోల ఆంజనేయులు**



మునగాల ప్రతినిధి (పాతకోట్ల నాగరాజు) నీలగిరివార్త: మార్చి 05

మునగాల:తెలంగాణరాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇల్లుల పంపిణీలో భాగంగా మునగాల మండలంలోని తాడ్వాయి గ్రామాన్ని పైలట్ గ్రామంగా ఎన్నుకోవడంతో అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లులు మంజూరు చేయాలని బీసీ సంఘం మండలప్రధానకార్యదర్శి కోలా ఆంజనేయులు తాడువాయి గ్రామ కార్యదర్శి రామునాయక్,కు వినతి పత్రాన్ని అందజేశారు. గ్రామంలో అర్హులైన ప్రతి ఒక్కరిని గుర్తించి ఎల్2, ఎల్3 నుండి ఎల్1 లోకి మార్చి ఇల్లులు మంజూరు చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో లొడంగి వెంకయ్య, భీమ్లా, పాల్గొన్నారు.

## ఇందిరమ్మ మోడల్ ఇల్లును పరిశీలించిన కోదాడ ఆర్డీవో సూర్యనారాయణ"

మునగాల ప్రతినిధి (పాతకోట్ల నాగరాజు) మార్చి 5





మునగాల:మండలకేంద్రం లోని స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో నిర్మిస్తున్న ఇందిరమ్మ మోడల్ ఇంటి నిర్మాణాన్ని కోదాడ ఆర్డిఓ ఎల్ సూర్యనారాయణ పరిశీలించారు.అనంతరం మునగాల రెవిన్యూ పరిధి లోని బా రాఖాత్ గూడెం, నుండి కృష్ణ నగర్ వెళ్లే దారిలో ఆర్ 9 లిఫ్ట్ ఇరిగేషన్ కొరకు ప్రాథమిక సర్వే నిర్వహిస్తుండగా అట్టి ప్రదేశాన్ని పరిశీలించారు. ఈకార్యక్రమంలో మున గాల తహసిల్దార్ వలిగొండ ఆంజనేయులు, రెవిన్యూ ఇన్స్పెక్టర్ నాపరాజు రామారావు, మండల సర్వేయర్ కే.సరిత, కాజా, భాస్కర్ సిబ్బంది మరియు స్థానిక పట్టాదారులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# పలువురు కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్సీ తాతా మధుసూదన్, మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య





ముదిగొండ నీలగిరి వార్త మార్చి 5.

ముదిగొండ: ఎమ్మెల్సీ ఖమ్మం జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తాతా మధుసూదన్, మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య ముదిగొండ మండలంలో పర్యటించి, పలువురు కుటుంబాలను పరామర్శించారు. ఎడవల్లి గ్రామంలో ఇటీవల మృతి చెందిన సీనియర్ పార్టీ నాయకుడు శెట్టి వీరయ్య కుటుంబాన్ని పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలిపారు. అలాగే, సామినేని నాగమణి కుటుంబాన్ని కూడా పరామర్శించి, వారిని ఓదార్చారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం రూరల్ మండల పార్టీ అధ్యక్షులు బెల్లం వేణుగోపాల్, ముదిగొండ మండల పార్టీ అధ్యక్షులు వాచేపల్లి లక్ష్మారెడ్డి, ఇతర బీఆర్ఎస్ నాయకులు బంక మల్లయ్య, మీగడ శ్రీనివాస్ యాదవ్, ముత్యాల వెంకటప్పారవు, చెరుకుపల్లి బిక్షం, మల్లేపల్లి శంకర్, వీరనారాయణ, నాయిని వెంకటేశ్వర్లు, పోటు ప్రసాదు, సంజీవరెడ్డి, జగన్నాథం తదితరులు పాల్గొన్నారు.

# మార్చి నెలాఖరులోపు పీఎం శ్రీ , అమ్మ ఆదర్శ పాఠశాల కమీటి ప్రతిపాదించిన పనులు పూర్తి చేయాలి: అదనపు కలెక్టర్ డా. శ్రీజ

## పీఎం శ్రీ, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ పనులపై సమీక్ష నిర్వహించిన అదనపు కలెక్టర్






ఖమ్మం, నీలగిరి వార్త బ్యూరో మార్చి -05:

మార్చి నెలాఖరు లోపు పిఎం శ్రీ, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలు ప్రతిపాదించిన పాఠశాల అభివృద్ధి పనులను పూర్తి చేయాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ అన్నారు. బుధవారం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో పీఎం శ్రీ, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ పనులపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మాట్లాడుతూ పీఎం శ్రీ పథకం క్రింద ఖమ్మం జిల్లాలో ఎంపిక కాబడిన పాఠశాలల్లో అభివృద్ధి పనులు చేసేందుకు కోటి నాలుగు లక్షల 65 వేల 783 రూపాయలను విడుదల చేయడం జరిగిందని తెలిపారు. ఈ పాఠశాలల్లో ప్రతిపాదించిన మేరకు మార్చి నెలాఖరు లోపు అభివృద్ధి పనులను పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ సూచించారు.
జిల్లాకు వచ్చిన నిధులను సమర్థవంతంగా వినియోగించాలని అదనపు కలెక్టర్ అధికారులకు ఆదేశించారు. పీఎం శ్రీ క్రింద వచ్చిన నిధులు వినియోగిస్తూ పిల్లలకు సదుపాయాలు కల్పించాలని అన్నారు. ప్రతి పాఠశాలలో వినియోగించిన నిధులకు సంబంధించి నివేదికలు అందజేయాలని పేర్కొన్నారు. మనకు అందిన నిధులను సమర్థవంతంగా వినియోగిస్తేనే ఆర్థిక సంవత్సరం ముగిసే నాటికి అదనపు నిధులు వచ్చే అవకాశం ఉంటుందని అదనపు కలెక్టర్ తెలిపారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల క్రింద ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ప్రతిపాదించిన పనులు పూర్తిచేయాలని అన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాల క్రింద చేసిన ప్రతి పనికి ఎంబి రికార్డులను తయారుచేసి బిల్లుల చెల్లింపు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ సమావేశంలో డిఇఓ సోమశేఖర శర్మ, ప్లానింగ్ కో ఆర్డినేటర్ రామకృష్ణ, అకాడమిక్ మానిటరింగ్ అధికారి కె. రవి కుమార్, జి.సి.డి.ఓ. తులసి, ఎం.ఈ.ఓలు, ఈ.ఈలు, పి.ఎం. శ్రీ పాఠశాలల హెచ్.ఎం.లు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# డోర్ వద్ద పెట్రోల్ పోసి నిప్పంటించి పరారైన దుండగుడు



భద్రాచలం టౌన్ నీలగిరి వార్త

భద్రాచలం ప్రభుత్వ హాస్పిటల్ సూపరింటెండెంట్ ఛాంబర్ డోర్ వద అర్ధరాత్రి నిప్పంటించిన గుర్తు తెలియని వ్యక్తి.%రాత్రి 11 గంటల సమయంలో సంఘటన చోటుచేసుకున్నట్లు వెల్లడించిన హాస్పిటల్ వర్గాలు. హాస్పిటల్ సిబ్బంది పిర్యాదు తో కేసు నమోదు చేసి ధర్యాప్తు చేపట్టిన పోలీసులు .

# ఎల్ ఆర్ ఎస్ దరఖాస్తుల పరిశీలనలో పురోగతి అవసరం

## బల్దియా కమిషనర్ డా. అశ్విని తానాజీ వాకడే



వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

ఎల్ ఆర్ ఎస్ దరఖాస్తుల పరిశీలనలో పురోగతి అవసరం అని బల్దియా కమిషనర్ డా. అశ్విని తానాజీ వాకడే అన్నారు. క్షేత్ర స్థాయి లో ఎల్ ఆర్ ఎస్ దరఖాస్తుల పరిశీలన పురోగతి పై బుధవారం ప్రధాన కార్యాలయంలో టౌన్ ప్లానింగ్ అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో కమిషనర్ పాల్గొని సమీక్షించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ఇప్పటివరకు పూర్తి చేసిన ఎల్ ఆర్ ఎస్ దరఖాస్తుల పరిశీలన పురోగతిని సమీక్షించి ఎల్ ఆర్ ఎస్ దరఖాస్తుల పరిశీలన లో వేగం పెంచాల్సిన అవసరం ఉందని ప్రజలకు అవగాహన కల్పించడం కోసం బల్దియా ప్రధాన కార్యాలయంతో పాటు కాశీబుగ్గ ఖాజీపేట సర్కిల్ కార్యాలయాల్లో హెల్ప్ డెస్క్ లను ఏర్పాటు చేయాలని సి పి ని ఆదేశించారు. వార్డు ఆఫీసర్‌లు ప్రతి రోజు 50 దరఖాస్తులను పరిశీలించేలా చర్యలు తీసుకోవాలని ఎల్ ఆర్ ఎస్ పై అవగాహన కోసం సర్వేయర్‌ల సేవలు వినియోగించుకోవాలని కమిషనర్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి సిటీ ప్లానర్ రవీందర్ రాడేకర్ ఏసీపీలు రజిత నస్రీన్ ఖలీల్ శ్రీనివాస్ రెడ్డి యేర్షద్ తదితరులు పాల్గొన్నారు.

# బ్యాంకులు కల్పిస్తున్న అవకాశాలు సద్వినియోగం చేసుకోవాలి

## మహిళలు మరింత అభివృద్ధి చెందాలి

## వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య






వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

వరంగల్ చాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ కార్యాలయంలో యూనియన్ బ్యాంక్ ఇండియా వారి మెగా %మీవీజు% ఔట్‌రీచ్ క్యాంపెయిన్ ను వరంగల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ కడియం కావ్య ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపి మాట్లాడుతూ మహిళలు ఆర్థిక ప్రగతి సాధించినప్పుడే అభివృద్ధి సాధ్యమని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య అన్నారు. ప్రపంచంలో తాము సాధించలేనిదంటూ ఏదీ లేదని మహిళలు రుజువు చేస్తున్నారని, అన్నీ రంగాల్లో రాణిస్తున్నారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళల ఆర్థికాభివృద్ధికి ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేస్తోందని, వాటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మహిళలు తమ కాళ్లపై తాము నిలబడేందుకు ప్రయత్నం చేయాలన్నారు. మహిళలు అర్థికంగా రాణించినప్పుడే ఆ కుటుంబాలు మరింత అభివృద్ధి చెందుతాయని తెలిపారు. యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మెగా %మీవీజు% ఔట్రీచ్ ప్రచారం ద్వారా ప్రభుత్వ పథకాలను ప్రోత్సహించడం సూక్ష్మ, చిన్న మధ్య తరహా పరిశ్రమలకు మద్దతు అందించడం లక్ష్యంగా పెట్టుకుందని ఈ సందర్భంగా యూనియన్ బ్యాంకు సంస్థను ఎంపీ అభినందించారు. ఇలా బ్యాంకులు కల్పిస్తున్న అవకాశాలు సద్వినియోగం చేసుకుని మహిళలు మరింత అభివృద్ధి చెందాలన్నారు. బ్యాంకుల ద్వారా తీసుకున్న రుణాలతో చిన్న చిన్న వ్యాపారాలకే పరిమితం కాకుండా పెద్ద వ్యాపారాలు చేసేందుకు ముందుకు రావాలన్నారు. ఈ కార్యక్రమంలో వరంగల్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు రవీందర్ రెడ్డి, సెంట్రల్ యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా జనరల్ మేనేజర్ గుణనంద్ గామీ, జనరల్ మేనేజర్ రమేష్, రీజనల్ హెడ్ సత్యం తదితరులు పాల్గొన్నారు.

# నకిలీ పురుగు మందులు విక్రయిస్తున్న ముఠా అరెస్టు




వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో అన్నదాతలను మోసం చేస్తూ పెద్ద మొత్తంలో నకిలీ పురుగు మందులను విక్రయిస్తున్న ఐదుగురు సభ్యుల ముఠాను టాస్కోఫర్స్ మరియు మట్టెవాడ పోలీసులు సంయుక్తంగా కలిసి అరెస్టు చేసారు. వీరి నుండి సుమారు సుమారు 34 లక్షల రూపాయల విలువగల వివిధ కంపెనీల పేర్ల కలిగి వున్న నకిలీ పురుగు మందులతో పాటు, రెండు కార్లు, ఐదు సెల్ఫోన్లు, నకిలీ పురుగు మందు లేబుల్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. పోలీసులు అరెస్టు చేసిన వారి వివరాలు: 1. పిల్ల నాగవెంకట రంగారావు (41),కుషాయిగూడ, హైదరాబాద్, 2. ముద్దంగుల ఆదిత్య (32), లక్షీకాపూల్, హైదరాబాద్, 3. కాట్రగౌడ భాస్కర్ రెడ్డి (34), కురుగోడు, బళ్లారి జిల్లా, కర్ణాటక రాష్ట్రం. పిట్ల నవీన్ (30), హైదారాబాద్, దూదిమెట్ల శ్రీధర్ (30), ఇందిరమ్మ కాలనీ, మిర్యాలగూడ చెందినవారిగా పోలీసులు గుర్తించారు.
ఈ అరెస్టు సంబంధించి వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూ వివరాలను వెల్లడిస్తూ రెండు రోజుల క్రితం టాస్క్ ఫోర్స్ మరియు మట్టెవాడ పోలీసులు సంయుక్తంగా వరంగల్ గోపాలస్వామి గుడి ప్రాంతంలో వాహన తనీఖీలు నిర్వహిస్తుండగా పోలీసులు అనుమానస్పదంగా ఒక కారు తనీఖీ చేయగా అకారులో పురుగు మందల డబ్బాలను గుర్తించి పోలీసులు కారులో వున్న నిందితుల్లో ఒకడైన కాట్రగౌడ భాస్కర్ రెడ్డి అదుపులోకి తీసుకొని విచారించగా నిందితుడు నకిలీ పురుగు మందులను విక్రయిస్తున్నట్లుగా పోలీసుల ఎదుట అంగీకరించడంతో మట్టెవాడ పోలీసులు కేసు నమోదు చేసుకొని తదుపరి విచారణ నిమిత్తంగా నిన్నటి రోజున నిందితుడు కాట్రగౌడ భాస్కర్ రెడ్డి ఇచ్చిన సమాచారం మేరకు టాస్కోఫర్స్ మట్టెవాడ పోలీసులు సంయుక్తంగా హైదరాబాద్లోని చర్లపల్లి ప్రాంతంలోని నిందితుల గోడౌన్ దాడి చేసి మిగితా నలుగురు నిందితులతో పాటు బెయర్, టాటా, కోర్టెవాతో మరో నాలుగు కంపెనీల పేర్లతో నకిలీ పురుగు మందులు, గడ్డి మందులను స్వాధీనం చేసుకోని నిందితులను విచారించగా పురుగు మందులకు అవసరమైన ముడి సరుకులను కోనుగోలు చేసిన వాటి ద్వారా డిమాండ్ వున్న కంపెనీ పేర్లతో నకిలీ పురుగు ఇగడ్డి మందులను తయారీ చేసి రైతులను మోసం చేసున్నట్లుగా నిందితులను అంగీకరించడంతో పోలీసులు అరెస్టు చేసి నకిలీ పురుగు,గడ్డి మందులు, లెబుల్లును స్వాధీనం చేసుకున్నారు.
ఈ నిందితులను పట్టుకొవడం ప్రతిభ కనబరిచిన సెంట్రల్ జోన్ డిసిపి షేక్ సలీమా, టాస్కోఫర్స్, వరంగల్ ఏసిపిలు మధుసూధన్, నందిరాంనాయక్, టాస్కోఫర్స్, మట్టెవాడ ఇన్స్పెక్టర్లు సార్ల రాజు, గోపి, ఎస్.ఐలు భానుప్రకాశ్, లచ్చయ్య, సాంబయ్య, ఏఏఓ సల్మాన్ పాషా, కానిస్టేబుళ్ళు సురేష్, సాంబరాజు, సురేందర్, రమేష్ లను ను పోలీస్ కమిషనర్ అభినందించారు.

# మధ్యవర్తిత్వంపై హైకోర్టు ఫోకస్!




## జిల్లా జస్టిస్ విబీ నిర్మల గీతాంబా

హనుమకొండ నీలగిరి వార్త.

హన్మకొండ,మార్చి 5:-కుటుంబ,ఆస్తి తగాదాలు కోర్టు మెట్లు ఎక్కకుండా ఉండేందుకు మధ్యవర్తిత్వం ద్వారానే సమస్యలకు పరిష్కారానికి మార్గం ఏర్పడుతుందని జిల్లా లీగల్ సెల్ అథారిటీ చైర్మన్,వరంగల్ జిల్లా జడ్జీ శ్రీమతి విబి నిర్మల గీతాంబా అభిప్రాయపడ్డారు. మధ్య వర్తిత్వం వ్యవస్థను పెద్ద ఎత్తున అమలు పర్చడానికి తెలంగాణ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి సుజన్ పాల్ శ్రీకారం చుట్టారని గీతాంబా తెలిపారు. ఇప్పటికే సమాజంలోని అనేక సామాజిక రుగ్మతలు,క్షణికావేశం వల్ల జరిగే అనర్థాలను స్థానికంగా పెద్ద మనుషుల సమక్షంలో పరిష్కరించబడుతున్నా ఇంకా చట్టాలపై అవగాహన పెంచి కోర్టు మెట్లు ఎక్కకుండా మధ్యమర్తిత్వ వ్యవస్థను పటిష్టం చేయడానికి న్యాయస్థానాలు కంకణం కట్టుకున్నాయని గీతాంబా పేర్కొన్నారు.
మధ్యవర్తిత్వం ద్వారా కక్షిదారుల మధ్య పగలు,పట్టింపులు, ప్రతీకారాలు,కక్షపూరిత చర్యలకు తావు ఉండదని గీతాంబా స్పష్టం చేశారు. ఏలాంటి ప్రయోజనం చూసుకోకుండా సామాజిక సేవా ధృక్పథం కలిగిన వివిధ సామాజిక వర్గాల నుండి హన్మకొండ,వరంగల్ జిల్లాల లీగల్ సెల్ అథారిటీ న్యాయ సలహాదారులను ఎంపిక చేయడం జరిగింది ఆమె తెలిపారు. వీరి సహకారంతో మరికొన్ని చిన్నచిన్న తగాదాలు కోర్టు మెట్లు ఎక్కకుండా ఉంటే అంతే చాలు అని ఆమె అన్నారు. ఏండ్ల తరబడి కోర్టుల చుట్టూ తిరుగుతున్న కక్షిదారులకు లోక అదాలత్ ద్వారా రాజీ కుదిర్చి కేసులను పరిష్కరిస్తున్నామని, ఈ ప్రక్రియ ద్వారా అసలు ప్రజలు పోలీస్ స్టేషన్లు,కోర్టుల చుట్టూ తిరగకూడదనే లక్ష్యంతో మధ్యవర్తిత్వం మార్గాన్ని ఎంచుకున్నామని గీతాంబా తెలిపారు. హన్మకొండ వరంగల్ జిల్లాల నుండి ఎంపిక చేసిన న్యాయ సలహాదారులకు హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి సుజయ్ పాల్ ఆదేశాల మేరకు చట్టాలపై అవగాహన సదస్సులు కూడా నిర్వహించనున్నట్లు ఆమె తెలిపారు. ఈ నెల 8 వ తేదీ ఉదయం కాళోజీ కళాక్షేత్రంలో ఏర్పాటు చేసిన మధ్యవర్తుల సదస్సుకు తెలంగాణ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి సుజయ్ పాల్ హాజరవుతారని గీతాంబా తెలిపారు.
సమాజంలో నిత్యం సామాజిక సేవా కార్యక్రమాల్లో పాలుపంచుకుంటున్న న్యాయ సలహాదారులు ఈ సదస్సులో పాల్గొనాల్సిందిగా ఆమె కోరారు. ఇంకా ఈ కార్యక్రమంలో వరంగల్, హన్మకొండ బార్ అసోసియేషన్ అధ్యక్షులు తీగల జీవన్ గౌడ్,మాతంగి రమేష్ బాబు,ప్రధాన కార్యదర్శి మహ్మద్ ముదాషీర్,ది వీవర్స్ వెల్ఫేర్ ట్రస్ట్ బోర్డ్ గౌరవ సలహాదారులు వేముల సదానందం నేత,తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం రాష్ట్ర నాయకులు వద్నాల నరేందర్,
ఎమ్మార్పీయస్ రాష్ట్ర నాయకులు మంద కుమార్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్మీడియట్ పరీక్ష కేంద్రాలను పరిశీలించిన అదనపు కలెక్టర్



హనుమకొండ నీలగిరి వార్త.

హనుమకొండ ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షల నిర్వహణలో ఎలాంటి పొరపాట్లు జరగకుండా పకడ్బందీగా నిర్వహించాలని హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ ఎ.వెంకట్ రెడ్డి అన్నారు. బుధవారం ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు ప్రారంభం కాగా హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ వడ్డేపల్లి లోని ఎస్సార్ జూనియర్ కళాశాల, నారాయణ జూనియర్ కళాశాలల్లోని పరీక్షా కేంద్రాలను తనిఖీ చేశారు. ఈ రెండు కేంద్రాలలో పరీక్ష జరుగుతున్న తీరును అదనపు కలెక్టర్ పరిశీలించారు. పరీక్షా కేంద్రాలలో ఏర్పాట్ల వివరాలను అదనపు కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పరీక్షల నిర్వహణ కు సంబంధించిన అంశాలపై అదనపు కలెక్టర్ పలు సూచనలు, సలహాలు ఇచ్చారు.

# ఇంటర్ పరీక్షా కేంద్రాలను సందర్శించిన సీపీ



వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో నేటి నుండి ప్రారంభమైన ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షల సందర్భంగా వరంగల్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూ ఇంటర్మీడియట్ పరీక్షలు నిర్వహిస్తున్న పరీక్షా కేంద్రాలను బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా పరీక్షా కేంద్రాల్లో పోలీస్ బందోబస్తుతో పాటు పరీక్షలు సజావుగా నిర్వహించేందుకు అధికారులు తీసుకున్న చర్యలపై పోలీసు కమిషనర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా పరీక్షలు జరిగే సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై పోలీస్ కమిషనర్ స్థానిక ఇన్స్ స్పెక్టర్లకు పలు సూచనలు చేశారు.

# వీనస్ హైస్కూల్లో సైన్స్ ఫెయిర్‌ను ప్రారంభించిన వరంగల్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ రాజనాల శ్రీహరి




వరంగల్ సిటీ నీలగిరి వార్త.

బుధవారం వరంగల్ చింతల్ లో వీనస్ స్కూల్లోసైన్స్ ఫెయిర్ ను ప్రారంభించిన. వరంగల్ గ్రేటర్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ రాజనాల శ్రీహరి.

# మావోయిస్టులకు వ్యతిరేకంగా వెలిసిన వాల్ పోస్టర్లు

## మావోయిస్టులు వద్దు అభివృద్ధి ముద్దు




భద్రాచలం టౌన్ నీలగిరి వార్త

అశ్వాపురం: మండలంలోని మొండికుంట, అశ్వాపురం, గొందిగూడెం, మిట్టగూడెం ప్రాంతాలలో మావోయిస్టులకు వ్యతిరేకంగా వెలసిన వాల్ పోస్టర్లు స్థానికంగా కలకలం రేపుతున్నాయి.. ఎక్కువగా మావోయిస్టులు మాత్రమే పోస్టర్లను అంటించి వారి ఉద్దేశాలను తెలుపుతుంటారు. అయితే తాజాగా వెలసిన పోస్టర్లు మావోయిస్టులకు వ్యతిరేకంగా ట్రైబల్ యూత్ అసోసియేషన్ పేరుతో ఉండటం గమనార్హం. శాంతియుత జీవనం మన హక్కు అనుమానితుల సమాచారం ఇద్దాం. పోలీసులకు సహకరిద్దాం. మావోయిస్టులు వద్దు అభివృద్ధి ముద్దు అని మండలంలో అక్కడక్కడ తెలంగాణ ట్రైబల్ యూత్ అసోసియేషన్ పేరుతో వాల్ పోస్టర్లను మంగళవారం రాత్రి అతికించారు.

# శ్రీ సీతారామచంద్రస్వామి వారి కళ్యాణం మరియు పట్టాభిషేకం వేడుకల ఏర్పాట్లపై జిల్లా అధికారుల స్థాయి సమీక్షా సమావేశం




భద్రాచలం టౌన్ నీలగిరి వార్త

వచ్చే నెల 06 మరియు 07 తేదీలలో జరిగే శ్రీ సీతారామచంద్రస్వామి వారి కళ్యాణం మరియు పట్టాభిషేకం వేడుకలకు సంబంధించిన ఏర్పాట్లపై ఈనెల 06 తేదీ ఉదయం 11 గంటలకు సబ్ కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో జిల్లా అధికారుల స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించడం జరుగుతుందని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ బుధవారం నాడు ఒక ప్రకటనలో తెలిపారు. శ్రీ సీతారామచంద్ర స్వామి కళ్యాణం మరియు పట్టాభిషేకంనకు వివిధ రాష్ట్రాల నుండి భక్తులు కళ్యాణం తిలకించడానికి వస్తారని, వారికి అన్ని రకాల వసతి సౌకర్యాలు కల్పించడానికి సమగ్ర సమాచారము తో సంబంధిత జిల్లా అధికారులు ఈ యొక్క సమావేశానికి తప్పనిసరిగా రావాలని ఆయన కోరారు.

# ఆదివాసీల సంస్కృతి, సాంప్రదాయాల వారసత్వం కోల్పోయే ప్రమాదం ఉంది

**ఆదివాసి యువత మేలుకో.**

**కారం సీతారామన్న దొర ఢిల్లీ బాబు అధ్యక్షులు.**



వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

జాతీయ ఆదివాసి సంరక్షణ సమితి ఆదివాసి జాగృతి ఆదివాసీ సంస్కృతీ, సాంప్రదాయాలు తెగల అస్థిత్వానికి చిహ్నాలని,ఈ సంస్కృతీ, సాంప్రదాయాలు శతాబ్దాలుగా అభివృద్ధి చెందుతూ ప్రత్యేకమైన నమ్మకాలు, ఆచారాలు కట్టుబాట్లను కలిగి ఉన్నాయని, తరతరాలుగా గిరిజన తెగల పెద్దలు కాపాడుకుంటూ వచ్చారని, గిరిజనయువత మేల్కొని ఆచారాలుసంస్కృతీ సాంప్రదాయాలు కాపాడుకోవాల్సిన బాధ్యత ఎంతైనా ఉందని, లేనిపక్షంలో గుర్తింపు కోల్పోయే ప్రమాదం ఉందని జాతీయ ఆదివాసి సంరక్షణ సమితి ఆదివాసి జాగృతి అధ్యక్షులు కారం సీతారామన్న దొర (ఢిల్లీ బాబు) పేర్కొన్నారు.భారతదేశంలోనే గాక ప్రపంచ వ్యాప్తంగా, గిరిజన సంస్కృతీ, సాంప్రదాయాలు వైవిధ్యమైనవి, సంపన్నమైనవి మరియు పురాతన మైనవని, ప్రతి తెగకు ప్రత్యేకమైన జీవన విధానా లు,నమ్మకాలు, ఆచారాలు కలిగి ఉన్నాయన్నారు ఆదివాసీ తెగల జీవన విధానం పర్యావరణంతో మమేకమై స్నేహపూ ర్వక మనుగడను సాగిస్తూ ఉంటుం దన్నారు ఆదివాసీలు తమ సంస్కృతిని తరచుగా కథ, పాట నృత్యం వంటి మౌఖిక సంప్ర దాయాల ద్వారా వారి చరిత్ర నమ్మకాలను గుర్తుచేసుకుంటారన్నారు,ప్రకృతి పట్ల ప్రగాఢమైన గౌరవాన్ని కలిగి పర్యావరణం – అడవులతో సామరస్యంగా జీవించాలని నమ్ముతారని సీతా రామన్న దొర అన్నారు. ఎన్ని బేధాభిప్రాయాలు ఉన్న నిర్ణయాలు మాత్రం వ్యక్తుల కంటే తెగల సమూహం,పెద్దల ద్వారా తీసుకోబడతాయని, జీవ వైవిధ్యాన్ని ప్రోత్సహించడానికి, సాంప్రదాయ జ్ఞానం మరియు సాంస్కృతిక వారసత్వాన్ని పరిరక్షించడానికి, ప్రస్తుత కాలంలో గిరిజన సంస్కృతీ–సాంప్రదాయాలు అనేక సవాళ్లను ఎదుర్కొంటున్నాయని, వీటిలో ముఖ్యమైనవి వలసలు, స్థానభ్రంశం, మత మార్పిడిలతో ఆదివాసీల సంస్కృతి సంప్రదాయాలు అణచివేతకుగురవుతున్నాయ ని,ఆదివాసీల సంస్కృతి,సాంప్రదాయ దోపిడీలను అడ్డుకుం టామని, ఆదివాసీల సంస్కృతి పరిరక్షణలో భాగంగాఆది వాసి జాగృతి పనిచేస్తుందని,ఆదివాసీల ఇలావేల్పులు, గ్రామదేవతల పండుగలు, గ్రామ సాంప్రదాయ పండుగల సమ్మేళనం కార్యక్రమం త్వరలో ప్రారంభిస్తామని ఈ సంద ర్భంగా కారం సీతారామన్న దొర (ఢిల్లీ బాబు) తెలిపారు.

# భద్రాద్రి ఫ్లెక్స్ ప్రింటర్స్ అసోషియేషన్ ఎన్నిక

**అధ్యక్ష కార్యదర్శులుగా.... విజ్జిగిరి రాజా కిరణ్, కొలిపాక నరసింహ స్వామి**

**భద్రాచలంలో ఈ నెల 8, 9 తేదీలలో ఫ్లెక్స్ ప్రింటింగ్ బంద్**



భద్రాచలం టౌన్ నీలగిరి వార్త

భద్రాచలం డివిజన్ ఫ్లెక్స్ ప్రింటర్స్ అసోసియేషన్ ఎన్నిక పట్టణంలోని భూపతిరావు కాలనీలో జరిగిన సమావేశంలో రాష్ట్ర కమిటీ అనుబంధ అసోసియేషన్ను బుధవారం ఏకీగ్రీవంగా జరిగింది. అసోసియేష అధ్యక్షుడిగా విజ్జిగిరి రాజా కిరణ్ (కిరణ్ ఫ్లెక్స్), కార్యదర్శిగా కొలిపాక నరసింహ స్వామి (సన్ ఫ్లెక్స్) తో పాటు కార్య వర్గ సభ్యులను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన అధ్యక్ష, క్యార్యదర్శు లు మాట్లాడుతూ... ఇటీవలే కేంద్రం ప్రవేశపెట్టిన బడ్జెట్లో ఫ్లెక్స్ ప్రింటింగుకి సంబందించిన ముడిసరుకుల ధరలతో పాటు రవాణా ఖర్చులు విపరీతంగా పెరిగాయన్నారు. దీంతో రాష్ట్ర అసోసియేషన్ పిలుపు మేరకు ధరలను స్వల్పంగా పెంచడంతో పాటు ఈ విషయం ప్రజకు తెలవడం కొరకు ఈ నెల 8, 9 తేదీలలో భద్రాద్రిలో ఫ్లెక్స్ షాపులను బంద్ చేస్తున్నట్లు ప్రకటించారు. కావున ప్రతి ఒక్కరు సహకరించాలని వారు కోరారు. ఈ సమావేశంలో సభ్యులు రాధాకృష్ణ, సతీష్, నజీర్, విజయ్, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

# క్రచ్ సెంటర్ ను పిల్లలకు ఆకర్షణీయంగా తీర్చిదిద్దాలి: జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

**వేసవి దృష్ట్యా క్రచ్ సెంటర్ లో ఏసి ఏర్పాటు**

**పిల్లలు ఆహ్లాదంగా గడిపేందుకు అవసరమైన ఏర్పాట్లు**

**కలెక్టరేట్ లోని క్రచ్ సెంటర్ ను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్**





ఖమ్మంనీలగిరి, వార్త బ్యూరో మార్చి -05:

క్రచ్ సెంటర్ ను పిల్లలకు ఆకర్షణీయంగా ఆకట్టుకునే విధంగా తీర్చిదిద్దాలని జిల్లా కలెక్టర్ అన్నారు. బుధవారం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, కలెక్టరేట్ లోని క్రచ్ సెంటర్ ను అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజతో కలిసి తనిఖీ చేసారు. క్రచ్ సిబ్బంది రాణిని రోజువారి ఎంత మంది పిల్లలు ఉంటున్నది, అందిస్తున్న సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ రాబోయే వేసవి కాలం దృష్టిలో ఉంచుకొని క్రచ్ సెంటర్లో ఏసి ఏర్పాటు చేయాలని, డోర్ మూసినప్పుడు చీకటి రాకుండా సెమీ ట్రాన్స్పరెంట్ డోర్ వ్యవస్థ ఏర్పాటు చేయాలని కలెక్టర్ సూచించారు. మంచి 5 స్టార్ రేటింగ్ ఉన్న ఏసీ కొనుగోలు చేయాలని అన్నారు. క్రచ్ సెంటర్ కు పిల్లలు బయటకు వెళ్ళకుండా చిన్న గేట్ ఏర్పాటు చేయాలని అన్నారు.పిల్లలు క్రచ్ సెంటర్లో ఆహ్లాదకరంగా గడిపేందుకు వీలుగా అవసరమైన ఆట వస్తువుల ఏర్పాటుకు వెంటనే చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. మహిళా ఉద్యోగుల కొరకు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన క్రచ్ కేంద్రంలో చిన్న పిల్లల సంరక్షణకు అన్ని చర్యలు చేపట్టినట్లు తెలిపారు. మహిళా ఉద్యోగులు విధుల నిర్వహణకు ఇబ్బంది కలగకుండా వారి చిన్న పిల్లలను కార్యాలయానికి రాగానే సంరక్షణ కేంద్రం క్రచ్ లో సంరక్షకులకు అప్పగించి నిశ్చింతగా తమ విధులను సమర్థవంతంగా ముగించుకొని, ఇంటికి వెళ్లేప్పుడు తిరిగి తీసుకొని వెళ్లవచ్చని అన్నారు.

ఈ తనిఖీలో జిల్లా కలెక్టర్ వెంట జిల్లా ఎస్సీ అభివృద్ధి అధికారి కె. సత్యనారాయణ, క్రచ్ ఇంచార్జి రాణీ, అధికారులు, తదితరులు ఉన్నారు.

# కలెక్టరేట్‌లో ఉచిత మధ్యాహ్న భోజనాన్ని దివ్యాంగులు ఉపయోగించుకోవాలి

**కలెక్టరేట్‌లో దివ్యాంగ అర్జీదారులకు ఉచిత మధ్యాహ్న భోజనం**

**సమీకృత జిల్లా కలెక్టరేట్ లో దివ్యాంగ అర్జీదారులకు ఉచిత మధ్యాహ్న భోజన కార్యక్రమాన్ని ప్రారంభించిన జిల్లా కలెక్టర్**



ఖమ్మం నీలగిరి వార్త బ్యూరోమార్చి -05:

కలెక్టరేట్‌కు వివిధ పనుల నిమిత్తం వచ్చే దివ్యాంగులకు కల్పించిన ఉచిత మధ్యాహ్న భోజన సౌకర్యాన్ని ఉపయోగించుకోవాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు.బుధవారం జిల్లా కలెక్టర్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ తో కలిసి కలెక్టరేట్ లో దివ్యాంగ అర్జీదారులకు కోసం ఏర్పాటు చేసిన ఉచిత మధ్యాహ్న భోజనం కార్యక్రమాన్ని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ 40 రోజుల క్రితం ప్రజావాణి లో వచ్చిన అభ్యర్థన మేరకు జిల్లా అధికారులతో చర్చించి దివ్యాంగ అర్జీదారులకు ఉచిత మధ్యాహ్న భోజనం కల్పించాలని నిర్ణయానికి వచ్చామని అన్నారు. జిల్లా కలెక్టరేట్ కు వచ్చే దివ్యాంగులకు ఇది వారి కలెక్టరేట్ అనే భావన కల్పించేందుకు చర్యలు చేపట్టామని అన్నారు. ప్రజలందరికి సేవ చేసేందుకే అధికారులు ఉన్నారని, ముఖ్యంగా సమాజంలో వెనుక బడిన వారికి, దివ్యాంగులకి, బలహీన వర్గాల వారికి సహాయం చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. ప్రజావాణి కార్యక్రమం, వివిధ పనులపై ఎప్పుడు కలెక్టరేట్ కు దివ్యాంగులు వచ్చిన క్యాంటీన్ లో ఏర్పాటు చేసిన ఉచిత మధ్యాహ్న భోజనాన్ని ఉపయోగించుకోవాలని కలెక్టర్ తెలిపారు.

రాబోయే 3 నెలల కాలంలో ప్రతి దివ్యాంగుడికి తప్పనిసరిగా యూ.డి.ఐ.డి. కార్డు అందేలా చర్యలు తీసుకుంటామని అన్నారు. జిల్లా కలెక్టరేట్ లోని క్యాంటీన్ లో సదరం సర్టిఫికెట్, యూ.డి.ఐ.డి. కార్డుతో టోకెన్ పొందిన వారికి ఉచితంగా మధ్యాహ్న భోజనం కల్పిస్తామని అన్నారు. జిల్లా కలెక్టరేట్ ఖమ్మం నగరానికి కొంత దూరంలో ఉన్న నేపథ్యంలో దివ్యాంగులకు ఇబ్బందులు కలగవద్దని ఈ ఏర్పాటు చేశామని, నాణ్యమైన భోజనాన్ని క్యాంటీన్ ద్వారా అందిస్తున్నామని, ఒక భోజనంపై 80 రూపాయలు ఖర్చు చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు.

దివ్యాంగులను అతిథులుగా భావించి ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామని, విజయవంతంగా నిర్వహించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. కలెక్టరేట్ కు వచ్చిన దివ్యాంగులందరికి ఉచిత భోజనం అందుతుందని, ఎవరిని తిరస్కరించడం ఉండదని అన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్డీవో సన్యాసయ్య, జిల్లా సంక్షేమ అధికారి కె. రాంగోపాల్ రెడ్డి, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

భద్రాచలం టౌన్ నీలగిరి వార్త

నూగురు చర్ల మార్కెట్ కమిటీ పాలకవర్గ కూర్పుకు సంబంధించి భద్రాచలం మాజీ శాసనసభ్యులు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తెలంగాణ రాష్ట్ర అటవీ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ పొదెం వీరయ్య గారి సూచన మేరకు పాలకవర్గాన్ని ఏర్పాటు చేస్తూ ప్రత్యేక జీవో జారీ చేసిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం.

# 16న స్టేషన్ ఘనపూర్‌లో సీఎం రేవంత్ రెడ్డి పర్యటన

**వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయనున్న సీఎం.**

**భారీ బహిరంగ సభను జయప్రదం చేయాలి.**



స్టేషన్ ఘనపూర్ నీలగిరి వార్త.

స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ కేంద్రంలోని ఎమ్మెల్యే కార్యాలయంలో నియోజకవర్గ ముఖ్య నాయకులతో ఎమ్మెల్యే కడియం శ్రీహరి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయకులకు సీఎం రేవంత్ రెడ్డి పర్యటన నేపథ్యంలో నాయకులకు పలు అంశాలపై దిశా నిర్దేశం చేశారు. నియోజకవర్గ పరిధిలోని 7మండలాల మండల కమిటీలకు, మండల సమన్వయ కమిటీలకు పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. మార్చి 16న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గానికి మంజూరు అయిన 800కోట్ల విలువైన అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన అనంతరం భారీ బహిరంగ సభలో పాల్గొంటారని అన్నారు. కావున ఆయా మండలాల ముఖ్య నాయకులు మార్చి 7,8,9,10,11తేదీలలో మండల ముఖ్య నాయకులు మండలంలోని అన్ని గ్రామాలలో పర్యటించాలని తెలిపారు. ప్రతీ గ్రామంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశం నిర్వహించి గ్రామ సమస్యలపైన, అభివృద్ధి, సంక్షేమానికి సంబంధించిన విషయాలపైన చర్చించాలని సూచించారు. అలాగే నియోజకవర్గంలో మరియు మండలంలో మంజూరు అయిన అభివృద్ధి పనులను కార్యకర్తలకు వివరంగా చెప్పాలని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలను వివరించాలని అన్నారు. గ్రామంలో పాత, కొత్త అనే బేధం లేకుండా అందరిని సమన్వయం చేయాలని తెలిపారు. ప్రతీ గ్రామంలో 15మందికి తగ్గకుండా యువజన, మహిళా కాంగ్రెస్ కమిటీలను అలాగే 5మందికి తగ్గకుండా సోషల్ మీడియా కమిటీలను ఏర్పాటు చేయాలని ఈ కమిటీల ఏర్పాటులో అందరికీ అవకాశం కల్పించే విధంగా చూడాలని సూచించారు. సీఎం గారి పర్యటన నేపథ్యంలో ఏర్పాటు చేయనున్న భారీ బహిరంగ సభకు 50వేల మందికి తగ్గకుండా జన సమీకరణ చేయాలని పిలుపునిచ్చారు. గ్రామంలో ఒక్కో బూత్ నుండి 150కి తగ్గకుండా జన సమీకరణ చేయాలని తెలిపారు. ఒక్కో బూత్ కు ఇద్దరు లేదా ముగ్గురు ఇంచార్జ్ లను నియమించాలని, జన సమీకరణ, వాహనాల ఏర్పాటు బాధ్యత ఇంచార్జ్ లదే అని స్పష్టం చేశారు. మళ్ళీ మార్చి 12,13తేదీలలో మండలాల వారీగా ఆయా మండల కేంద్రాలలో సమీక్షా సమావేశాలు ఉంటాయని పేర్కొన్నారు. మండల పార్టీ అధ్యక్షులు గ్రామాల పర్యటన వివరాలను రేపు సాయంత్రం లోగ అందించాలని, ఆ షెడ్యూల్ ప్రకారమే ఆయా గ్రామాలకు ముందుగా సమాచారం అందించాలని సూచించారు. స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ బలం ఏంటో చూపించాలని పిలుపునిచ్చారు. గ్రామాల నుండి కేవలం కాంగ్రెస్ పార్టీ సానుభూతి పరులను, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలనే తీసుకురావాలని వెల్లడించారు. గ్రామం నుండి వచ్చే వారితో సమన్వయం చేసుకుంటూ సభలో ఇబ్బంది ఉండకుండా చూసుకోవాలని సూచించారు. అందరం కలిసి పార్టీ కోసం కష్టపడదామని, పెద్ద ఎత్తున జన సమీకరణ చేసి సీఎం రేవంత్ రెడ్డి కి బ్రహ్మరథం పట్టి ముఖ్యమంత్రి ని సంతోష పెట్టాలని కోరారు. స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గానికి మంజూరు అయిన 100పడకల అస్పత్రి, డివిజనల్ ఆఫీస్ కాంప్లెక్స్, ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్, డిగ్రీ కాలేజ్, ఘనపూర్ నుండి నవాబ్ పేట కెనాల్ సిసి లైనింగ్, పంచాయతీ రాజ్ రోడ్లు, 3సబ్ స్టేషన్లు, డీఈ ఆఫీస్, బంజారా భవన్ తో పాటు జనవరి 26న 4నాలుగు సంక్షేమ పథకాలను మండలానికి ఒక గ్రామంలో ప్రారంభించిన గ్రామాలకు మంజూరు అయిన ఇందిరమ్మ ఇళ్లకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు శంకుస్థాపన చేయనున్నట్లు వివరించారు. ఈ సందర్భంగా సీఎంని నియోజకవర్గ అభివృద్ధికి ఎక్కువ నిధులు కోరడం జరుగుతుందని తెలిపారు. స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలో అభివృద్ధి పనుల కోసం ఇప్పటి వరకు ఏ ముఖ్యమంత్రి పర్యటించలేదని అన్నారు. మొట్ట మొదటి సారిగా నియోజకవర్గానికి వస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి బహిరంగ సభ ద్వారా ఘన స్వాగతం పలకాలని పిలుపునిచ్చారు.

ప్రతిపక్ష నాయకులు చౌకబారు విమర్శలు చేస్తున్నారని ఆరోపించారు. రాజకీయ లబ్ది కోసం ప్రజలను తప్పుదోవ పట్టించాలని చూస్తున్నారని అన్నారు. పని లేని వారితో పెట్టుకొని నా సమయాన్ని వృధా చేసుకోనని, నా ఎజెండా కేవలం నియోజకవర్గ అభివృద్ధి మాత్రమేనని స్పష్టం చేశారు. దేవాదుల ప్రాజెక్టుతో సాధ్యమైనంత వరకు సాగు నీరు అందిస్తున్నానని తెలిపారు. జీడికల్ వరకు గోదావరి జలాలు తీసుకురాగలిగానని పసలేని మాటలు మాట్లాడే వారు ఒకసారి జీడికల్ వెళ్లి చూడాలని హితవుపలికారు. ప్రతీ ఒక్కరూ సహకరించి ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ప్రజా ప్రతినిధులు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సకాలంలో విద్యార్థి ని పరీక్షా కేంద్రానికి చేర్చిన మడికొండ పోలీసులు



వరంగల్ సిటీ నీలగిరి వార్త.

ఇంటర్మీడియట్ పరీక్ష రాసేందుకు ఓ విద్యార్థిని కాజీపేట లోని క్షేత్ర కళాశాలలో సెంటర్లో రాయాల్సిన ఓ విద్యార్థి తప్పుగా మడికొండ మండల కేంద్రంలోని సోషల్ వెల్ఫేర్ కళాశాలకు రావడంతో కంగారు పడుతున్న విద్యార్థి గమనించిన మడికొండ ఇన్స్ స్పెక్టర్ కిషన్ వెంటనే స్పందించి ద్విచక్ర వాహనంలో విద్యార్థిని సకాలంలోసరైన సెంటర్ చేర్చాడు.

# డేటా ఎంట్రీ ఆపరేటర్లకు 60వ జీవో అమలు చేయాలని కామారెడ్డి డీఎంహెచ్వో కి వినతి పత్రం



కామారెడ్డి జిల్లా ప్రతినిధి సుందర్: నీలగిరి వార్త:

ఎన్ హెచ్ ఎం కాంటాక్ట్ మరియు అవుట్ సోర్సింగ్ ఎంప్లాయిస్ వర్కర్స్ యూనియన్. ఏఐటీయూసీ అనుబంధ సంఘం. ఆధ్వర్యంలో నేషనల్ హెల్త్ మిషన్ పనిచేస్తున్న డేట ఎంట్రీ ఆపరేటర్లకు 60వ జీవో అమలు చేయాలని కామారెడ్డి ప్రభుత్వ వైద్య డీఎంహెచ్వో చంద్రశేఖర్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. అదేవిధంగా నేషనల్ హెల్త్ మిషన్లో పనిచేస్తున్న డాటా ఎంట్రీ కార్మికులకు కనీస వేతనాలు లేక అనేక ఇబ్బందులు గురవుతున్నామని ప్రభుత్వాలు మారిన వైద్య హెల్త్ సెంటర్లో పనిచేస్తున్న కార్మికులకు కనీస వేతనం సుప్రీంకోర్టు జీవో ప్రకారం ఇవ్వాలని రోజు రోజుకు నిత్యవసర ధరలు ఇతర ధరలు ఆకాశానందుతున్న ఎన్ హెచ్ ఎం పనిచేస్తున్న ఉద్యోగులకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కనీస వేతనాలు ఇవ్వలేని పరిస్థితిలో రాష్ట్రాలు ఉన్నాయని కనీస వేతనాల కోసం రాష్ట్రవ్యాప్తంగా 06-03-2025 రోజున హైదరాబాద్ కోఠి. లో ఉన్న డైరెక్టర్ కార్యాలయం ముందు భారీ ధర్నా నిర్వహించి అనంతరం డైరెక్టర్ కి మా సమస్యల పైన సమస్యలు పరిష్కరించాలని ధర్నా వెళ్ళుటకు కామారెడ్డి డిహెచ్ఓ తెలియడం జరిగింది. ఎన్ హెచ్ ఎం కాంట్రాక్ట్ అండ్ అవుట్ సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్. ఏఐటీయూసీ కామారెడ్డి జిల్లా అనుబంధ సంఘం. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి పి బాలరాజ్ మెడికల్ ఎంప్లాయిస్ వర్కర్స్ యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షులు ఎల్.దశరథ్ అఖిల్ బాలు సాగర్ ఉదయ్ సిద్ధు గీత స్వాతి దివ్య ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ప్రజల్లో ధైర్యం నింపడానికి కవాతు నిర్వహించిన రాపిడ్ యాక్షన్ ఫోర్స్ సీఐ, ఎస్సై



నీలగిరి వార్త ఎల్లారెడ్డి:

కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి పట్టణంలో 40 మంది ర్యాపిడ్ యాక్షన్ ఫోర్స్ ఎల్లారెడ్డి పోలీస్ స్టేషన్ నుండి అంబేద్కర్ కూడలి వరకు కవాతు నిర్వహించడం జరిగింది . ఈ సందర్భంగా ఎల్లారెడ్డి సిఐ రవీంద్ర నాయక్ మాట్లాడుతూ జిల్లా ఎస్పీ సింధు శర్మ ఆదేశానుసారం ప్రజల్లో ధైర్యం నింపడానికి భరోసా నింపడానికి చేస్తున్న ప్రయత్నమని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎల్లారెడ్డి సీఐ రవీంద్ర నాయక్ ,ఎల్లారెడ్డి ఎస్సై బొజ్జ మహేష్ కుమార్ రాపిడ్ యాక్షన్ ఫోర్స్ పాల్గొనడం జరిగింది.